ఆంధ్రదేశవార్తలు

ఏలూరు

శ్రీప్రార్థనాసమాజము బ్రహ్మసమాజము కలిపివేయబడుట

(ప్రత్యేకవిలేఖరి)

ఏలూరు, ఫిబ్రవరి 11:—

ఏలూరు శ్రీప్రార్థనాసమాజమునూ, ఏలూరలో నిర్వహింపబడుచున్న బ్రహ్మసమాజ శాఖనుకలిపివేసి, ఒకశేషసమాజముగా చేయుటకు రెండుసమాజముల సభ్యులనూ, 6 వ తేదీసాయంకాలము శ్రీప్రార్థనాసమాజభవనమున సమావేశపైరి. సమావేశమందు రెండుసమాజములుకలిపి ప్రార్థనాసమాజమను పేరుతో ఒకశేషసమాజము నేర్పాటుచేయుటకు నిశ్చయింపబడి ఆసమాజమున కధ్యక్షురాలుగా శ్రీమతి పత్తిరాజుశ్యామలాంబగారు, ఉపాధ్యక్షులుగా శ్రీకలిగొట్ల నారాయణరావు, సంయుక్తకార్యదర్శులుగా శ్రీమతి మూల్పూరు చుక్కమ్మ, శ్రీయుతేమేకల రంగయ్యగార్లునూ, కోశాధికారిణిగ శ్రీమతి ఈచర సుబ్బమ్మదేవిగారునూ మరి 13 గురు కార్యనిర్వాహకవర్గసభ్యులుగనూ ఎన్నుకొనబడిరి.

సమాజమువారి కీసంవత్సరంజరుగబోవు ఆంధ్ర రాష్ట్ర ఆస్తికమహాసభనీపురమందు జరుపుటకు నిశ్చయించిరి

శ్రీ కుసుమహరనాథ ఏకాహోత్సవము

ఏలూరు శ్రీ కుసుమహరనాథసేవాసంఘము వారి యాజమాన్యమున ఈనెల 5 వ తేదీని ఇచ్చటి కనతిదూరమునున్న వంగూరుగ్రామమందు, శ్రీమతి బొడ్డపాటి అచ్చమ్మగారిగృహమందు శ్రీ కుసుమహరనాథ్ బాబాగారి ఏకాహోత్సవము జయప్రదముగా జరుపబడెను. ఉత్సవమునకు ఏలూరునుండి చాలమంది వకీలుగుమాస్తాలు, ఇంపీరియల్ బ్యాంకు గుమాస్తాలు మొదలైనవారు వెళ్లి ఉత్సవము బాగుగా జరిపించిరి.

బద్వేలు

లిటరరి అసోసియేషన్

(స్వకీయవిలేఖరి)

బద్వేలు, ఫిబ్రవరి 11:—

నిన్నటిదినము సాయంత్రము, నాలుగుగంటలకు, మాధ్యమిక పాఠశాల బాలుర లిటరరి అసోసియేషనుబోర్డు మిడిలుస్కూలు ఆవరణమందు జరిగినది సభకు అధ్యక్షులుగ, శ్రీ జనాబు మహబూబు మియ్యాసాహెబు బహద్దరు బి. ఏ. లా సీలుదారు, ఆహ్వానింపబడియుండిరి. ఇస్లాము మతమును గురించి, బాలుర కుపన్యసించిరి.

బాలురు మాతృభాషయందాదరముకలవారుగా నుండవలయుననియు, హిందూమహమ్మదీయ సఖ్యము పాటింపబడినగాని దేశము అభివృద్ధి గాంచదనియు, మొదలయిన ముఖ్యవిషయములను, మహమ్మదుగారి దివ్యచరిత్రము, బాలురు బాగుగా గ్రహించునట్లు ఆంధ్రమునం దుపన్యసించిరి

శ్రీ యం. దేవరాజుగారు మొహరమును గురించి కొంచము తెలుపవలసినదని తెలుపగా, దాని పూర్వచరిత్ర గూడ తెలిపిరి.

త్రిప్పు సొసైటి

ఇదివరలో ఇచ్చట ప్రారంభింపదలచియుండిన త్రిప్పు కోఆపరేటివు సొసైటి రిజిస్టరునకుగాను విమర్శింపబడుచుండెను. నిబంధనావళిలో కొన్నిమార్పులు మొదలయినవి సరిజూడబడి రిజిస్ట్రేషనుకుగాను శ్రీ స్వామినాథను శ్రీ గంగాధరప్పెన్నెట్టుల్లు పంపిరి. పదిదినములలో త్రిప్పు సొసైటి స్థాపింపబడును

రేపల్లె

మహర్షి సర్. వెంకటరత్నంనాయుడు గారి ఆరోగ్యమునకు ప్రార్థనాసభ

(స్వకీయవిలేఖరి)

రేపల్లె, ఫిబ్రవరి 11:—

మహర్షి సర్ వెంకటరత్నంనాయుడుగారి ఆరోగ్యమునకు ఆంధ్రదేశ కళావంతులసంఘ సంస్కరణ కార్యదర్శి శ్రీ గుంటూరు నాగభూషణంగారు స్థానికంగానున్న ప్రముఖులకు ఆహ్వానములపంపి కోర్టువద్దనున్న బహిరంగ స్థలములో ది 10-2-39 వ సాయంత్రము బహిరంగసభను జరిపిరి. యీ సభకు రేపల్లెకోర్టు డిప్టీరిస్ట్ మునసబు శ్రీ యం. వి. నారాయణరావుగారు అధ్యక్షతవహించిరి. బాలికలు దైవప్రార్థన గావించినమీదట ఆర్యవైశ్యపత్రికా సంపాదకులు శ్రీ అన్నవరపు సుబ్బారావుగారున్నూ డిప్యూటీ ఇన్‌స్పెక్టరు శ్రీ దర్భా వెంకట్రామయ్యగారు, మహర్షిగారి జీవితమును గురించిన్నీ వారు గావించిన సంఘ సంస్కారణను గురించిన్నీ హరిజనసేవను గురించిన్నీ మరియు విద్యార్థులకు వారు గావించిన మహోపకారములనుగూర్చిన్నీ విపులమైన ఉపన్యాసములు గావించినమీదట యీ దిగువ తీర్మానమును సభవారు అందరునులేచి భక్తిశ్రద్ధలతో ఆమోదించిరి.

భారత దేశమందుగల విజ్ఞానమూర్తులలో నొక్కరును, సంస్కరణోద్యమస్థాపనాచార్యులును పూజ్యులును, బ్రహ్మర్షి సర్. వెంకటరత్నం నాయుడుగారికి కలిగిన అనారోగ్యము త్వరలో నివారణజరుగునట్లు యీశ్వరుని యీ సభవారు ప్రార్థించుచున్నారు

అవనిగడ్డ

పంచాయతీబోర్డు ప్రెసిడెంటు ఎన్నిక

(స్వకీయవిలేఖరి)

అవనిగడ్డ, ఫిబ్రవరి 11:—

లోకలుబోర్డు ఇనస్పెక్టరుగారివలన 41 వ సెక్షన్ ప్రకారం నియమింపబడిన శ్రీ పంచాయితీ ఆఫీసరుగారు అవనిగడ్డ 11 వ తేదీనవచ్చి, పంచాయితీబోర్డు ఆఫీసులో ప్రెసిడెంటు ఎన్నికలు జరిపినారు. దివి తాలూకా కాంగ్రెసుసంఘ కార్యదర్శులైన శ్రీ పరుచూరి బైరాగిగారున్నూ నీలారభ ఏలూరున్నూ పోటీచేసిరి. 9 వోట్లు బైరాగిగారికిన్నీ 5 వోట్లు రభఏలూగారికిన్నీ వచ్చినవి. పరుచూరి బైరాగిగారు ప్రెసిడెంటుగా గెలుపొందినారు. పుష్పమాలాలంకృతులయి గ్రామమంతా బ్యాండు మేళాంతో ఊరేగింపబడిరి.

వినుకొండ

శ్రీశైలం వెళ్లుటకు మంచి సదుపాయమైనమార్గం

(స్వకీయవిలేఖరి)

వినుకొండ, ఫిబ్రవరి 9:—

ఇచ్చట నుంచి శ్రీశైలం వెళ్లుటకు చాలా అనుకూలముగా మోటారుబస్సులున్నూ బండ్లమీద వెళ్లు వారికి సదుపాయములున్నూ బాగుగలుతక్కువగా నున్నూ మంచి అనుకూలమైన సత్రములున్నూ వుండివున్నవి. యిదిగాక యీ గ్రామంనుంచి బయలుదేరువారు యీ గ్రామంలో చూడవలసినవిషయం పూర్వము శ్రీరాములవారిభార్య సీతను రావణుడు యెత్తుకపోయినజాడ ఈకొండమీద వార్తవిన్నందున విన్నకొండ అనుపేరుతో వుండటమున్నూ కొండమీద నిదర్శనములు అనేకము లున్నవి. ఇది పెద్దక్షేత్రముగా ప్రతిసంవత్సరము ఆషాఢము 11 లు రోజున గొప్ప తిరునాళ్ళ వేలకువేలు ప్రజలతో చాలా వేడుక జరుగును. యిక్కడనుంచి శ్రీశైలం వెళ్లుటకు దారిలో శ్రీ త్రిపురాంతకేశ్వరుని గొప్ప దేవాలయము, అన్నసత్రములు, శివరాత్రికి గొప్పవేడుకలు వగైరాలు జరుగుతూ గొప్పక్షేత్రముగా పేరుపొందివున్నది. తరువాత యెనువపాలెం అనే వక క్షేత్రమున్నూ యీ క్షేత్రముల సేవించుకుంటూ చింతలదాపువరకూ మోటార్లున్నూ బండ్లమీద వెళ్లదలచినవారు మొర్రిచెరువు లేక చుక్కలపర్వతం వరకు సులభముగా చేరవచ్చును. అక్కడనుంచి మాత్రమే కాలినడకన వెళ్లవలెను. కాలినడకతో షుమారు 12 మైళ్లు నడచినచో శ్రీశైల మల్లికార్జునస్వామి సన్నిధికి చేరవచ్చును. మిరతాగ్రామాదులలో దిగి వెళ్లువారికి కాలినడక షుమారు 20 మైళ్లవరకు నడువవలెను చాలాకష్టముగా వుండును. వకసారి ఈ గ్రామంమీదుగా వెళ్లితే అన్ని సదుపాయములు తెలియగలవు. యిక్కడనుంచి రైల్వేవారికి తెలుపనందున యీ గ్రామం కురిటరకొటికెక్కట్లు యీ సంవత్సరము యేర్పాటు చేయలేదు. వచ్చే సంవత్సరంనుంచి యిక్కడకుకూడా కురిటరకొటికెక్కట్లు యేర్పాటు కాగలదు. మార్కాపురంనుంచి మోటారు బస్సుల ద్వారా వెళ్లేదానికంటె యిక్కడినుంచి మోటారు బస్సులలో వెళ్లుట చాలా అనుకూలమైన మార్గమున్ను క్షేత్రములు దర్శించుకొనుటయున్నూ ప్రాప్తించును.

రైతుమహాసభ

పడమటి పీరాయపాలెంలో 4-2-39 తేదిన శ్రీయుత కాశినేని గానెయ్యగారి యాజమాన్యక్రింద రైతులు షుమారు 800 మంది సమావేశమైనారు. రావోవు యెస్టేటు ల్యాండుఆక్టు విచారణకమిటివారి చట్టమును గురించి పలువురుపన్యశించిరి.

14-1-39 తేది మద్రాసు ప్రధానమంత్రిగారి వద్దకు రాయబారము వెళ్లినసంగతులను రావిపాటి మహానందిగారు వివరించిరి. తరువాత యీ క్రింది తీర్మానములను ఆమోదించిరి.

(1) సంస్థానములలో జరుపు నిర్బంధ అమానుష విధానాన్ని ఖండించుచూ త్వరలో ప్రజలకోర్కెలను నీడేర్పవలెనని యీ సభవారు కోరుచున్నారు.

(2) ఈ సంవత్సరము గ్రామ రైతుసంఘమునకు శ్రీ కాశినేని నాగేశ్వరరావుగారు అధ్యక్షులుగను, పూట్ల సుబ్బరామయ్యగారు ఉపాధ్యక్షులుగను, రావిపాటి మహానందిగారు కార్యదర్శిగను యున్నుకొనబడిరి.

బెజవాడ

బరోడా మహారాజు మరణమునకై సంతాపము

(స్వకీయవిలేఖరి)

బెజవాడ, ఫిబ్రవరి 11:—

నిన్న బెజవాడ నగర గ్రంథాలయ సంఘ సమావేశము మల్లెల శ్రీరామమూర్తిగారి యాజమాన్యమున జరిగినది. బరోడా స్టేటులో గ్రంథాలయోద్యమ వ్యాప్తికి విశేషముగ తమ ప్రభుత్వ ద్వారా తోడ్పడి ప్రజల విద్యాభివృద్ధికై ధనము వెచ్చించిన బరోడా మహారాజుగారి మరణమునకు చింతించుచు వారి యాత్మకు శాంతి నొసంగుగాక యని భగవంతుని ప్రార్థించుచూ, వారి కుటుంబమునకు సానుభూతి తెలుపుచు తీర్మానము చేయబడినది.

విజయనగరం

నూతనభవన ప్రారంభోత్సవము

(స్వకీయవిలేఖరి)

విజయనగరం, ఫిబ్రవరి 11:—

నిన్నటిసాయంత్రం 5 గంటలకు శ్రీ రాజా పంతుల వెంకన్న (సుప్రసిద్ధ ఖద్దరువ్యాపారులు తని) గారి నూతనభవన ప్రారంభోత్సవము గావింపబడెను. శ్రీ వేదభట్ల రమణయ్య భాగవతారుగారు వందేమాతరగీతము గ్రావ్యముగా పాడిరి. సమస్థాన పురోహితులు ద్వారకాభమిటిపాటి రామదీక్షితులుగారి ధర్మపత్ని లక్ష్మమ్మగారు పతాకోత్సవము జరిపిరి. పిదప అల్పాహారవిందు గావింపబడెను. మద్రాసుఅసెంబ్లీసభ్యులు శ్రీ అల్లు జోగినాయుడు, జిల్లా కాంగ్రెసుసంఘ కార్యదర్శి దువ్వూరి రామకృష్ణ పరమహంస, ద్వారం వెంకటస్వామి నాయుడు, సూరంపల్లి, రెడ్డిగారి విజయరామయ్య గార్లు యితర అనేక పురప్రముఖులు విచ్చేసిరి.

కార్మికసభ

శ్రీ పెమ్మరాజు వెంకటరావుగారి అధ్యక్షతను పెల్లిమర్లలో 8వ తేదీ సాయంకాలం 5 గం॥ కార్మికసభ సమావేశమైనది. శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్య గారు కార్మికోద్యమము గూర్చి సావధానముగా ఉపన్యసించి, కార్మికులహక్కులను సక్రమపడుటకు ఐకమత్యముతో నుండగోరిరి.

"అమృతాంజనం" ప్రకటన

నాలుగు దినములుగా అమృతాంజనం యొక్క ప్రకటన విరివిగా సాగుచున్నది. ఇతర కంపెనీవారలవలెగాక జాతీయతసూచించు వేలకొలది మైళ్లదూరము సైతము ప్రచారముకొరకు ప్రయాణించుటకు సిద్ధపడిన "కోచీ-ఎద్దు" విశేషమే గాక ప్రశంసనీయము.

గౌ॥ మంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు

నిన్న పురపాలకసంఘము అత్యవసర సమావేశము శ్రీ పసుమర్తి భద్రస్వామిగారి అధ్యక్షతను 4-50 గంటలకు అయినది.

12 వ తేదీ సాయంకాలము 5 గం॥కు పౌరసన్మాన పత్రము సమర్పించుటకు తీర్మానింపబడెను.

16 వ విశాఖపట్నం రాజకీయ మహాసభ

పైమహాసభ ఆహ్వానసంఘమువారు చురుకుగ పనిచేయుచు ప్రతినిధులకు ప్రేక్షకులకు తగిన సదుపాయములు గావించుచున్నారని తెలియుచున్నది.

పాలకొండ

పాలకొండ తాలూకా కాంగ్రెసు సంఘ మహాసభ

(స్వకీయవిలేఖరి)

పాలకొండ, ఫిబ్రవరి 10:—

నిన్నటి దినము పాలకొండ తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఉరిటి అప్పారావు మహాశయులు పాలకొండకు రావేగమే, తాలూకా గ్రామాదుల యందలి సుమారు 20, రైతు ప్రముఖులరుదెంచి నేటివరకు ల్యాండు మార్టుగేజి బాంకు రాలేదని అందువలన రైతులకు కలుగు యిబ్బందులను తెలియ పరచిరి. అందుపైని ఆయా అధికారులు చేసిన ఆలస్యమును తాలూకా ప్రజలపై మోపిన నేరములను వివరించుచు లాండు మార్టుగేజి బాంకును గూర్చి ఆలోచించుటకును ఎస్టేటు లాండు ఆక్టు గురించిన్నీ ఫెసలు పనుల వగైరాలు ప్రతిఘటించుటకును మున్నగు విషయములు చర్చించుటకు యీ నెల 16 వ తేదిని పాలకొండ తాలూకా కాంగ్రెసు సంఘ మహాసభ జరుపబడుననియు అందుకై తగు యేర్పాటులు చేసియుంటి మనియు అధ్యక్షులు తెలియజరచిరి.

విశాఖపట్నముజిల్లా రైతు సంఘ కా॥ ని॥ వర్గ సభ

ఆంధ్రరాష్ట్ర రైతు సంఘ కా॥ ని॥ సభ్యులు శ్రీ గొతు లచ్చన్న గేదెల చంద్రయ్య నాయుడు మున్నగువారు రాష్ట్ర సంఘమువారి వల్ల సంఘ వ్యవహారమును పరిశీలించుట కరుదెంచిరి. వి॥ జి॥ రై॥ సంఘ కార్యదర్శిగారు హాజరు కాలేనందు వలన యీ నెల 16 వ తేదీ సాయంకాలము పా॥ తా॥ కాంగ్రెసు భవనమందు, జరుపుదురని వి॥ జి॥ రైతు సంఘాధ్యక్షులు తెలియపరచుచున్నారు.

మార్కాపురం

క్రొత్తరకపు రాగిపైరు

(స్వకీయవిలేఖరి)

మార్కాపురం, ఫిబ్రవరి 10:—

ఈ సంవత్సరము ఇ. సి. 59వ అను క్రొత్త రకపు రాగి సర్కారువ్యవసాయ శాఖవారి చే యీ తాలూకాలోని కొన్ని గ్రామములలో ప్రవేశపెట్టబడినది. అది సరిగా నాలుగు మాసములకు పండునట. మామూలుగా రైతులువేయు రాగి పంటకంటె యీ సర్కారు రాగిపంట యకరము 1 కి సుమారు 10 తూములు జాస్తిపండిస్తుందట యు చున్నది. సదరు రాగిని జూన్ మొదలు డిశంబరువరకును రెండుపూటనాటినవనూ మంచిపంట నిచ్చుననియు, యీ సర్కారు రాగిని ముందు సంవత్సరంనుంచి రెండువందల రైతులు వారి భూములలో వేయుటకు కుతూహలముతో యున్నారనియు తెలియుచున్నది. పైసర్కారు రాగిని వృద్ధిచేయుటకు యీ తాలూకాకు యేర్పరుపబడిన ఎగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటర్ గారు చాల కృషి చేయుచున్నారు.

శ్రీ శైలయాత్రికులకు అన్నదానము

యీపురమునుమీదుగా శ్రీశైలమునకు పోవు బ్రాహ్మణ యాత్రికులకు శ్రీ జటపోలు సుబ్బరామయ్యగారి అన్నసత్రమందు, సదరు సుబ్బరామయ్యగారున్ను, శ్రీలక్ష్మీచెన్నకేశ్వరస్వామి వారి ఆలయములో కొంటి, గుడ్డి బీద, సాధువులకును శ్రీ హనుమలశెట్టి సుబ్బయ్యగారున్ను విరివిగా ప్రతిరోజున అన్నదానము గావించుచున్నారు.

మాఘపురాణకాలక్షేపము

ఈపురమునగల శ్రీకన్యకాపరమేశ్వరీ సత్రంలో ప్రతిరోజున శ్రీయుత అంబటి పూడి నాగభూషణశాస్త్రిగారు మాఘపురాణము స్నాన, దానఫలము (మాఘమాసంలో) ఏకాదశి మహిమ, తులసిపూజ మహిమ, పారిజాత పుష్ప మహిమ, స్నాన మెవ్విధమున చేయవలసినది, శివరాత్రి ఉపవాసమహిమము ఇత్యాదియనేక విషయములు గూర్చి పురాణకాలక్షేపము గావించుచున్నారు.

పౌరసభ

నిన్నటిరాత్రి 7 గంటలకు శ్రీలక్ష్మీచెన్నకేశ్వరస్వామివారి యాలయములో శ్రీ యన్. యన్. శాస్త్రి (అసిస్టెంట్ స్యూపరింటెండెంట్ ఆఫ్. పీనస్ యిన్సూరెన్స్ కంపెనీ) గారి యధ్యక్షత క్రింద పెక్కుమంది పౌరులు (బ్రాహ్మణ, వైశ్య, శూద్రులు) సమావేశమైరి. దేవాలయములో హరిజన ప్రవేశమునకు అర్హత యున్నదా, లేదా అను విషయముపై శ్రీ జి. వి. రామచంద్రరావు, ఆకొండి వ్యాసమూర్తి సిద్ధాంతి, అన్నంరాజు సీతారామయ్య, సి. నరసింహం, అంబటిపూడి నాగభూషణశాస్త్రి, లంకాబాలకృష్ణయ్య, పాలుట్ల సుబ్బారావు, బి. వి. కృష్ణయ్యగార్లు ఉపన్యసించిరి. పిమ్మట యీక్రింది తీర్మానము సభవారందరిచే యేకగ్రీవముగా ఆమోదింపబడెను.

తీర్మానము

యీపురమందలి హిందూ దేవాలయములలో హరిజన ప్రవేశమునకు శాస్త్ర, ఆచారకీర్త్యాదులకు విరుద్ధమని తీర్మానించుచూ యీవిషయమై నిర్బంధశాసనము ప్రయోగించుకుండునటుల మద్రాసు ప్రభుత్వమువారిని యీ సభవారు కోరుచున్నారు.

తదనంతరము సభ 8 గంటలకు ముగిసెను.

శ్రీ విఠాల వీరభద్రరావుగారు

ఆంధ్రకాంగ్రెస్ ప్రముఖులకు హెచ్చరిక

తాడేపల్లి గూడెం, ఫిబ్రవరి 12:—

ఆంధ్రదేశములో శ్రీ విఠాల వీరభద్రరావుగార్ని వారు కాంగ్రెస్‌నకు చేసిన సేవను, త్యాగమును నిష్కళంక స్వార్థరహిత దేశభక్తిని అందరెరిగినదే. వీరు గడచిన 5, 6 మాసముల నుండియు గుండెజబ్బులోను అజీర్ణవ్యాధితోను చాల బాధపడే యీ మధ్య చాల ప్రమాదావస్థలోనికి దింపి మమ్ములను చాల ఆందోళన పరచినది. కాని దైవానుగ్రహమున అట్టి అపాయకరమగు స్థితి అప్పటికి దాటినను నేటివరకు వ్యాధిచే బాధనొందుచున్నారు. యిట్టి యుత్తమసేవకులు ఆర్థికముగ బాధనొందుటకూడ సహజమేకదా! యీ ఉత్తమసేవకుని ఆంధ్రదేశము గోల్పోవజాలదు. కాన ఆంధ్రమహాశయులును కాంగ్రెస్ శాసన సభ్యులును ఆంధ్రకాంగ్రెస్ అధికారులును వీరి విషయమై వెంటనే తనుశ్రద్ధ తీసికొనవలెనని సవినయముగా మనవిచేసికొనుచున్నాను.

ఇట్లు,

తేతలి సత్యనారాయణమూర్తి.

గౌ॥ న్యా॥ బి. సోమయ్య గారికి సన్మానము

మదరాసు, ఫిబ్రవరి 12 —

హైకోర్టు న్యాయమూర్తి పదవికి నియమింపబడిన గౌ॥ బి. సోమయ్యగారి సభినందించి సన్మానించుటకుగాను, మదరాసు న్యాయవాదులును, జిల్లాలలోని న్యాయవాదులును కలసి మొన్నటి దినమున, ఎడ్వర్డు ఎల్లియట్సురోడ్డులో "గిరిజా" భవనమున గొప్ప విందు గావించిరి. హైకోర్టు న్యాయమూర్తులు గౌ. పాండురంగారావు, పి. వేంకటరమణరావు, కె. పి. లక్ష్మణరావు, కె.ఎస్. కృష్ణసామయ్యగార్లును న్యాయవాది ప్రముఖులును సర్ కె. వి. రెడ్డి, ది. బ, బి. వి శ్రీహరిరావు నాయుడు, మంత్రి ప్రగడ నరసింహంపంతులు, గార్లు మొదలగు పురప్రముఖులును 100 మంది జిల్లాలనుండి వచ్చిన న్యాయవాదులును షుమారు 700 మంది విందునందు పాల్గొనిరి.

భోజనానంతరము కె. రాజాఅయ్యరు మదరాసు (తమిళన్యాయవాదులతరపున) కస్తూరి శేషగిరిరావు (మదరాసు ఆంధ్ర న్యాయవాదుల తరపున) కె. కుట్టి కృష్ణమీనన్ (మదరాసు కేరళ న్యాయవాదులతరపున) గౌ పి పద్మోత్తమరావు (మదరాసు కన్నడ న్యాయవాదుల తరపున) ఆర్. ఎల్. సోమయాజి (సర్కారుల న్యాయవాదుల తరపున) జి. రామేశ్వరరావు (రాయలసీమ న్యాయవాదుల తరపున) కె. కచ్చాపకేశయ్యరు (దక్షిణదేశ న్యాయవాదుల తరపున) గౌ. సోమయ్యగారిని పుష్పమాలాలంకృతుల నొనర్చి అభినందించిరి

శ్రీ గుంటూరు అన్నదానసమాజము

కడచిన జనవరినెలలో మామూలుతిథివారము సమారాధనలు నాలుగింటికి తెండుపండిల అరువది అయిదుగురు బీదలకు భోజన మొసంగబడెను.

మరియు ది 16-1-39 శ్రీ డాక్టరు సోమసుందరరావుగారు కీ॥ శే॥ వారి తండ్రిగారి ఆబ్దిక సందర్భమున హోజైన అరువది అయిదుగురు బీదలకున్నూ, 10 శేషిన మహారాజశ్రీ, విష్ణుభొట్ల సుబ్రహ్మణ్యం పంతులుగారు చి॥ సౌ॥ కుమారి వివాహమహోత్సవ సందర్భమున హోజైన తొంబది అయిదుగురు బీదలకు తృప్తికరముగ ఈ సమాజమువారిద్వారా భోజన మొసంగించిరి.

కార్యదర్శి.

కండ్లుమూసికొనిపరిశీలించినను క్రొత్తరకము
లిస్టరీన్ టూత్ పేస్టు
నాణ్యము స్పష్టమగుచున్నది



లిస్టరీన్ టూత్ పేస్టు, ఇతర రకములు నాలుగుపైసలకు లేపుండా పరీక్షకొరకు యివ్వబడినవి. దీనినే అందరు ప్రశంసించిరి.

తెల్లని మెరుగు ఆ దుష్ట కాంతి, ప్రకాశములు నాశనము.

ఆశ్చర్యకరమగు తెల్లనిమెరుగు, నోటిలోని ద్రవముతో చేరినవెంటనే ఇతరరకములు పోబాబని మామూలలకు పోయి శుభ్రపరచును.

క్రొత్తరకము లిస్టరీన్ టూత్ పేస్టును వాడినవారు దానిని కొనియాడుచున్నారు. తెల్లని మెరుగు నోటిలో అద్భుతసమాను నిల్చును. నోటిలోని ద్రవముతో చేరిన వెంటనే 70% నుండి 90% వరకు క్రిములు ఉత్పన్నమగు మామూలలకు పోయి శుభ్రపరచును. కొంచెము వాడిన చాలును. భద్రపరచుట తప్పక్కరము. 334

జనరల్ యెలెక్ట్రిక్ కంపెనీ లిమిటెడ్, (ఇంగ్లండు) వారిచే చేయబడ్డ పరికరములు.

G.E.C.

ది జనరల్ యెలెక్ట్రిక్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.

Representing :

ది జనరల్ యెలెక్ట్రిక్ కంపెనీ లిమిటెడ్ ఆఫ్ యింగ్లండు.

జి. యి. సి. వ్యాపారము పెద్ద పవర్‌ప్లాంటు మొదలు, చిన్న యెలెక్ట్రికల్ పనిముట్లవరకు యెలెక్ట్రిసిటికి సంబంధమైన ప్రతివిషయమునకు విస్తరించియున్నది. వీరు ప్రపంచములో యేభాగమునందైనను, ఎంతపెద్ద కంట్రాక్టులైనను తీసికొని, యింగ్లండులో వారిచే తయారైన యంత్రములతో గాని వారికి సంబంధించిన తోడి కంపెనీల యంత్రములతో గాని అన్నిప్లాంటులు ఏర్పాటు చేయగలరు.

సీలింగు మరియు టేబుల్ ఫ్యాన్సు

జి. ఇ. సి. సీలింగు ఫ్యాన్లు ఆకారములోను, పాటుకలోను జగత్ప్రసిద్ధి గాంచినవి. సులభముగా తిరుగును. ఎక్కువ గాలివచ్చును. మితవ్యయముతో ఎక్కువకాలము పనిచేయును.

పైనవారిగా లభించును. (ఎ. సి. లేక డి. సి. వోల్టులు).

జి. ఇ. సి. సీలింగు ఫ్యాన్సు ఇండియా స్టోర్సు డిపార్టుమెంటు రు సప్లయి చేయబడినవి.



టేబుల్ ఫ్యాన్సు 10 అం॥ మొదలు 16 అం॥ వరకు పైజూరి స్టైళ్లుల ఫ్యాన్లు దొరకును. ఎ. సి. లేక డి. సి. సప్లయి.

ఉష్టజేశములకొరకు "కాలకండ్" ప్రత్యేకముగా తయారుచేయబడినవి.

ది జనరల్ యెలెక్ట్రిక్ కంపెనీ (ఇండియా), లిమిటెడ్.

మాగ్నెట్ హౌస్, వాల్టాన్ రోడ్, మద్రాసు

బ్రాంచీలు—బెంగుళూరు, కోయంబత్తూరు, హైదరాబాదు, కరాచీ, కలకత్తా

పంజాబురాష్ట్ర అధ్యక్షుని ఎన్నికవిచారణ

డా॥ సత్యపాలుగారు సాక్ష్యము దెలుప నిరాకరించుట

లాహోరు, ఫిబ్రవరి 11:—

అ భా. కాంగ్రెసుసంఘ కార్యదర్శి ఆచార్య కృపాలానీగారు పంపినమేర నరసింహులుగారు, యిచట పంజాబురాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులుగ డా॥ కిచ్లుగారు ఎన్నుకొనబడుట గూర్చిన తగవు విచారింపవచ్చిరి. సమానము 21 మంది కాంగ్రెసుపెద్దలు విచారణ తెగలకు చెందిన వారి విచారణ యుగించిరి. కడు సుధ్యాహ్నము అ ల హా బా దు న కు పోయి, తమ నివేదికను కాంగ్రెసుఅధికారులకు అందజేయుదురు.

డా॥ సత్యపాలుగారు ఆనాటిఎన్నికసభకు అధ్యక్షత వహించియుండిరి. వారు కలకత్తాలో బోసుగారి సభనుండి తిరిగి లాహోరువచ్చిరి. ఆ నాడు జరిగిన విషయములగూర్చి నరసింహం గారికి సాక్ష్యంచెలుప నిరాకరించిరి. నరసింహం గారు విచారణజేయుటకు అధికారంలేదనిరి. డా॥ సత్యపాలుగారి పార్టీవారు పలువురు సాక్ష్యం దెలిపినను వారుమాత్రం సాక్ష్యంచెలుప నిరాకరించిరని నరసింహంగారు దెలిపిరి.

(అ. ప్రె.)

సుభాష్ బోసుగారు

అలహాబాదు చేరుట

అలహాబాదు, ఫిబ్రవరి 13:—

సుభాష్ చంద్రబోసుగారు కలకత్తా నుంచి విమానంలో యీ వాళ ప్రొద్దున్న అలహాబాదు వచ్చారు. జవహరలాలుగారి కార్యదర్శి ఎస్. డి. ఉపాధ్యాయిగారు. విమాన శాలవద్ద బోసుగారికి స్వాగతమిచ్చి కారులో ఆనంద భవనమునకు తీసుకుని వెళ్లారు. ఆచార్య నరేంద్ర దేవు, జయప్రకాశ నారాయణగార్లు కూడా యీవాళ అలహాబాదు వస్తారు. కిరంతా కలసి మాట్లాడుతారు. ఈ వాళ సాయంకాలమే బోసుగారు లేయిలో వార్తాకు బయిలు దేరుతారు. (యు. ప్రె.)

సర్ గులాం హుస్సేన్‌గారు

సింధు ఆర్థిక మంత్రిగా నియమింపబడుననుట

క్రొత్తమంత్రులవిషయమై ప్రభుత్వ ప్రకటన

కరాచీ, ఫిబ్రవరి 11:—

మీర్ బందాలీగారును, దయాళ్‌మల్ కౌలర రామగారును మంత్రులుగా నియమింపబడిరని ప్రత్యేక గజెట్టు ప్రకటన తెలుపు చున్నది.

సర్ గులామ్‌హుస్సేను హిదాయతుల్లాగారు 6 వ మంత్రిగా నియమింపబడునని వదంతులు బలముగా నున్నవి. గవర్నరు పర్యటనము నుంచి తిరిగి వచ్చు నప్పుడు ఆయన రాజభక్తి ప్రమాణము గైకొనును కాని దీనిని అధికారులు స్థిరపరచుట లేదు. సర్ గులామ్‌హుస్సేనుగారికి ఆర్థిక శాఖ యొప్పంగబడునని తెలియుచున్నది.

(అ. ప్రె.)

బెంగాలులో రాజకీయ ఖైదీల విడుదల

8 మందివిడుదలకు వుత్తరువు

కలకత్తా, ఫిబ్రవరి 11:—

శీఘ్రకాలము వూర్తికాకముందే 8 మందిరాజకీయఖైదీలను విడుదలచేయుటకు బెంగాల్ ప్రభుత్వమువారిచే ఉత్తరువులు జారీచేయబడినవి. సలహాసంఘమువారు 40 మందిని విడుదలచేయవలసినదని చెప్పిరి. వీరిలో 31 రు. మూడుజట్లుగా నింతవరకు విడుదలచేయబడిరి. నేటిది మూడవ జట్టు. తక్కిన ఖైదీలకేసులను పరిశీలించుటయందు సలహాసంఘమువారు నిమగ్నులై యున్నారు. (అ. ప్రె.)

నాగపూరు సత్యాగ్రహ సమాప్తము

ప్రాసిక్యూషనులను ప్రభుత్వమువారు మానుకొనుట

నాగపూరు, ఫిబ్రవరి 11:—

విజ్యా మందిర స్కీముకు అనుమతి దెలుపుటగాను మహమ్మదీయు లిచ్చిన పిలుపుమేరకు సత్యాగ్రహము జరిపి అరెస్టయిరి. జనవరి 26 తారీకున సత్యాగ్రహము ప్రారంభ మైనప్పటినుండియు 212 మంది అరెస్టయి యుండిరి. సత్యాగ్రహము నిరమింపబడినదని భారతశాసనసభ్యుడగు లక్ష్మీకాంతభాయిగారు 7 వేల మహమ్మదీయులగల సభలో ప్రకటించుటచేత ప్రభుత్వమువారు ఈ 212 మంది మీద పిండింగుగాను న్న ప్రాసిక్యూషనులను మానుకొనిరి. మహమ్మదీయులు విడుదలచేయబడుదురు. సభలో నవాబులీకౌయాంఖానవసంతవనము లర్పింపబడెను. ప్రభుత్వమువారికిని దీనివారికిని జీజరిగినందుకు మహమ్మదీయులలో సంతృప్తి ప్రబలియున్నది. (అ. ప్రె.)

నాగపూరు జైయిలులో నిరశన వ్రతము

సి. పి. ప్రభుత్వమువారి ప్రకటన

నాగపూరు, ఫిబ్రవరి 11:—

ఇటీవల నాగపూరు సెంట్రల్ జైయిలులో జరిగిన నిరశనవ్రతములను గూర్చి సి. పి. ప్రభుత్వమువా రీక్రింది ప్రకటనము గావించుచున్నారు.

పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుగనని చేసి చెరసాల శిక్ష విధింపబడిన 'బి' క్లాసు ఖైదీ రుంకడు తన తోటి యిబ్బందులు కలవని యాహింసాకాని అన్నము మానివేసెను. ఇతనియెడల సానుభూతి చూపుటకుగాను దొంగ ఆత్మహత్య పుచ్చుకొని జాతీయ పుణ్యపురుషుడ్ ఇన్ స్పెక్టరు గుర్తారాలాల్ అను నతడు, (ఇతడుగూడ బి క్లాసు ఖైదీయే) అన్నము మానెను. చెరసాల నిబంధనలను వివరించి చెప్పగా, మొదటి యతడు నిరశనవ్రతము మానెను. కాని ఆతనియెడల సానుభూతి చెలుపుచు అన్నమునానినయతడు మానక పోయెను. కనుక అతడు జయిలులో మరియొక భాగమునకు మార్చబడెను. 'బి' క్లాసులోనికి వచ్చుటకుపూర్వము అతడు 'సి' క్లాసు ఖైదీయనుచే తన ప్రాత 'సి' క్లాసు మిత్రులకు బోధచేసి దాదాపు 100 మందిచే నీజనవరి 5 తారీఖున అన్నము మాన్పించెను. జెయిలు నిబంధనలు తెలుపబడగా 50 మంది ఆ నాటి అన్నము మానిరి. తక్కిన వారు సర్దార్ లాలతోసహా 9 తారీఖున అన్నమునిరి. నాగపూరు జిల్లామేజస్ట్రేటు, చెరసాలల ఇన్‌స్పెక్టరు-జనరలు చెరసాలకువెళ్లి అన్నమునాని ఖయిదీలతో మాటాడియుండిరి.

ఖయిదీల యిబ్బందులు

చెరసాలలో నొసంగబడు ఆహారములో గలలోపములు చాలకష్టమైనవి కావు. ఖైదీలు అన్నము తినునప్పుడు ఆకస్మాత్తుగా చెరసాలకు వెళ్లి చూచిన విశిష్టులు అన్నము బాగుగానుండెనని యు, ఖయిదీల పరిస్థితి యివ్వబడుచుండెననియు చెప్పిరి. ఖైదీలకొసంగబడు ఆహారపదార్థములు తక్కించబడలేదు. నీబ్రవరి 6 తారీఖున ఒక ఖైదీని చబుకుతో కొట్టినమాట అబద్ధము. 18 మాసములక్రిందట చెరసాల యోద్యోగియొకని కొట్టినప్పుడు ఒక ఖైదీకి దెబ్బలు తగిలించియుండిరిగాని తదాది దెబ్బలకు చోటు ఖైదీకి నొసంగబడియుండలేదు.

ప్రభుత్వమువారిచే నంగీకరింపబడిన పత్రికల పట్టికలో గల పత్రికలను 'బి' తరగతి ఖైదీలకు నిరాకరించుట సత్యముకాదు. సెమినరులు, గ్రాంటుయిటీ పూర్వమువలె నొసంగబడుచున్నవి. అండమాను దీవులకు వాలంటీర్లుగా పోనివ్వవలెనని ఖైదీలుకోరిరి. కాని ఖైదీలెవ్వరు అండమానుదీవులకు పంపబడరాదని ప్రభుత్వమువారు ఉత్తరువులుచేసిరి. కనుక అట్లుచేయ వీలులేదు.

ప్రజల ఖర్చుతో ఖైదీలకు బీడీలు, పొగాకు యిచ్చుట మంచిదని ప్రభుత్వమువారు తలపరు. రెండు నెలల క్రిందట చెరసాల శాఖమంత్రి నాగపూరుచెరసాలకు వెళ్లి యుండినప్పుడు ఆయనకు కంప్లెయింట్లు చేయబడలేదు. మంత్రులకు తమ యిబ్బందులు తెలుపుకొనుటకుగాను జెయిలుమాన్యుల్‌గాని, తమ్మాపెట్టెగాని యివ్వవలెనని ఖైదీలు కోరలేదు." (అ. ప్రె.)

భారతసంస్థానాల ప్రజల కార్యసంఘ సభ

పండిత జవహరలాలుగారి తంతివార్త

ఢిల్లీ, ఫిబ్రవరి 12:—

"నేనిక్కడ సుభాషచంద్రబోసుగారితో అవసరమయిన సంగతులనుగురించి మాట్లాడుచూవున్నాను గనుక 14 వ తేదీ ఉదయమునకు ఢిల్లీ వస్తాను" అని జవహరలాలుగారు అలహాబాదు నుంచి తంతివార్తనిచ్చారు. పట్టాభిసీతారామయ్యగారు రేపు యిక్కడికి వస్తారు. సభ రేపే ప్రారంభము వుంది.

సి. కృష్ణనాయరు, పి. కే. రామకృష్ణమ యీనెల 15, 16, 17 తేదీలలో లూధియానాలో జరిగే భారతసంస్థానాల ప్రజలసభలో తిరువాన్కూరుస్టేటు కాంగ్రెసు ప్రతినిధులుగావుంటారు. కృష్ణనునాయరుగారు ఢిల్లీరాష్ట్రీయకాంగ్రెసు సంఘాధ్యక్షుడు ఢిల్లీలో తిరువాన్కూరు స్టేటు కాంగ్రెసు సంఘాధ్యక్షుడు. రామకృష్ణనాయరుగారు భారతసంస్థానాలప్రజలసంఘసభ సన్మాన సంఘసభ్యులలో వకరు. (అ. ప్రె.)

స్వర్గీయ ఓ. లక్ష్మణస్వామిరావుగారు

కర్నూలు, ఫిబ్రవరి 13:—

మదరాసు అసెంబ్లీ కాంగ్రెసుపార్టీసభ్యుడు ఓ. లక్ష్మణస్వామిరావుగారు నెలరోజులనుంచి అతిమూత్రవ్యాధికి సంబంధించిన వ్రణంవల్ల బాధపడుతూ యీవాళ ప్రొద్దున్న 9½ గంటలకు కర్నూలులో పరమపదులైనారు. వీరి వయసు 61 సంవత్సరాలు. వీరికి కుమారులు కొమార్తెలున్నూ ఒకకుమారుడున్నూ వున్నారు. వీరి కొక్కజాతి క్రిమినలుకోర్టులలో మంచి ప్రాక్టీసువుంది. (స్వ. వి.)

కాశ్మీరు సంస్థానంలో రాజకీయ సంస్కరణాలు

ప్రభుత్వ ప్రకటన

జమ్ము, ఫిబ్రవరి 13:—

మొన్న 11 వ తేదీని వెలువడిన గెజెటులో మహారాజుగారి ప్రకటన పడింది.

"17-10-34 వ తేదీని ప్రజాసభ యేర్పడ్డది. అప్పటినుంచి మేము దాని పనిని శ్రద్ధగా పరిశీలిస్తున్నాము. స్టేటుకౌన్సిలులో 18 మంది సభ్యులున్నారు. వీరిలో 7 గురిని కొన్ని సంస్థలవారు యింతటినుంచి యెన్నుకొంటారు. తక్కిన 9మందిని మేము నియమిస్తాము. ఇంచుమించు సభలో ఎన్నుకొనబడే వారు 40 మందిన్నీ, నియమించబడే వారు 35 మందిన్నీ వుంటారు. ఇదివరకు ఎన్నుకొనబడేవారు 33 మంది మాత్రమే వుండేవారు. ఈసభకు ఉపాధ్యక్షుడుకూడా వుంటాడు. ఇతనిని సభ్యులే యెన్నుకొంటారు.

మంత్రులసంఘం (కౌన్సిలు) వారు యిటు పైనికూడా మహారాజు (మహారాజు) బాధ్యులుగా వుంటారు గాని కౌన్సిలుకున్నూ సభకున్నూ ఎక్కువ సంబంధం వుంటుంది. ప్రజాసభ సహాయ కార్యదర్శులు మంత్రులతో సంబంధం కలిగివుంటారు. వీరికి తగిన గౌరవవృత్తిని (హోనరేరియం) యిస్తారు. సభలో! బిల్లులు, తీర్మానాలు, ప్రశ్నలు మొదలైనవాటి చర్చతో వీరికి సంబంధం వుంటుంది.

ఇటుపైని వోటుచేయబడవలసిన వ్యయములన్నీ సభవారివల్ల ఆమోదించబడాలి. సభవారు అనుమతి నియ్యకపోవచ్చును, లేదా మొత్తములు తగ్గించవచ్చును. కాని సభవారినిర్ణయమును కొనసాగింపవలసిన బాధ్యత మంత్రులకుండదు. అనుమంత్రులయిష్టప్రకారమే జరుగుతుంది.

పన్నుల (టాక్సు)విషయంలోకూడా ముందుగా సభవారి అనుమతినిపొందాలి. ఫీసు, పిన్నాల్సు వీటివిషయంలో సభవారి అనుమతి అవసరంలేదు.

వోటరులజాబితాలను సిద్ధపరచి ఎన్నికలను జరిపేవరకున్నూ స్టేటుకౌన్సిలులో యిప్పుడున్నట్లే యిటుపైనికూడా సభ్యులుగావుంటారు. ఇప్పుడు క్రొత్త 7 స్థానాలకు ఎన్నుకోబడేవారు ప్రజాసభ క్రొత్తఎన్నికలు జరిగేవరకుమాత్రమే సభ్యులుగావుంటారు. ఇటుపైని 40 స్థానాలకు ఎన్నికలు ఒక్కనాడేజరుగుతాయి అని మహారాజుగారు ప్రకటించారు. (అ. ప్రె.)

అఖిలభారత సంస్థానాల ప్రజలసభ

లూధియానాలో యేర్పాట్లు

లూధియానా, ఫిబ్రవరి 13:—

ఈ నెల 15, 16, 17 తేదీలలో లూధియానాలో పండిత జవహరలాలు నెహ్రూగారిఅధ్యక్షతక్రింద అఖిలభారత సంస్థానాల ప్రజలసభ జరుగుతుంది. అందుకు కావలసిన యేర్పాట్లన్నీ పూర్తి అయినాయి. 31 తెల్లసత్రాలు కట్టబడిన సత్రపు బండిలో జవహరలాలుగారిని ఊరేగిస్తారు.

పంజాబు ప్రేడుయూనియను కాంగ్రెసు అధ్యక్షుడు ఖజలుఎలాహీఖుర్బను, బాబా కరంసింగ్‌జీతు, లాలా శంకరలాలు, డాక్టరు కిచలూ డాక్టరు గోపీచందు భార్గవా, డా॥ అమరపు సయ్యాదు జహీరు, డా॥ అలం, డా॥ పట్టాభి సీతారామయ్య, ఆచార్య నరేంద్రదేవు, సర్దారు మోహనసింగ్‌జోషీ, మాస్టరు కబూలుసింగు, డా॥ సత్యపాలుగార్లు మొదలైన నాయకులు చాలమంది సభకు వస్తారు.

రైలుస్టేషనుకు 1½ మైళ్లదూరంలో వున్న లీవాసింగు నగరంలో కట్టించబడిన పెండాలులో 30,000 మందికి స్థలం వుంది. ఈమూడు రోజులు లూధియానాలో ఖర్మాలు, గుర్కాణాలు, బజాగులు మొదలైనవాటి నన్నిటిని మూసేస్తారు. పిస్సారు, ఫిరోజుపూరు, రాజపుర,లోహి,యను జలందరు మొదలైన స్థలాలనుంచి స్పెషలు ట్రెయినులు నడుస్తాయి. 1000 మంది వలంటీరులువచ్చి సేవ చేస్తారు. (అ. ప్రె)

డాక్టరు పట్టాభిసీతారామయ్యగారి అధ్యక్షతక్రింద యీవాళ మధ్యాహ్నం జరుగుట

ఢిల్లీ, ఫిబ్రవరి 23:—

ఢిల్లీలో హరిజనకాలనీలో యీవాళ మధ్యాహ్నం భోగరాజు పట్టాభిసీతారామయ్యగారి అధ్యక్షతక్రింద భారతసంస్థానాల ప్రజల కార్యసంఘసభజరిగింది. రాజకోట, జయపూరు హైదరాబాదు మొదలయినసంస్థానాల స్థితిగతులను గురించి సామాన్యంగా చర్చజరిగింది. భారత కాంగ్రెసుతో ఈ సభకుగల సంబంధాన్నిగురించి కూడా వారాలోచించారు.

దేశబంధుసప్త (పంజాబు అ. ప) అంతర్జాతీయ ఆర్యసమాజీయ కార్యదర్శి ప్రొఫెసరు సుధాకరు, పండితదత్తాత్రేయ (ఢిక్కను హైదరాబాదు)గార్లు ఢిక్కను హైదరాబాదులో ఆర్యసమాజంవారి సత్యాగ్రహాన్నిగురించి వివరించారు. ఆర్యసమాజంయొక్క మతవిజ్ఞాన హక్కులను కాపాడడానికే ఆర్యసమాజంవారు ఢిక్కను హైదరాబాదుసంస్థానంలో సత్యాగ్రహం జరుపుచున్నారు గనుక ఇది కేవలం మతసంబంధమైనదే గాని కమ్యూనలుకాదు అని వీరు చెప్పారు.

పండిత జవహరలాలుగారు రేపు ప్రొద్దున్న యిక్కడికివస్తారు. ఆయనరాగానే మళ్లీసంఘసభ జరుగుతుంది.

ఢిల్లీలు, జయపూరాయీవ్యాసు, కన్యాలాలు హైన్య, మనమలుజయినా, బలవంతరాయిమెహతా, పణిక్కరుకుక పాడిసింగార్లు మొదలయినవారు యీసభదరిసిన సభకు వచ్చారు. (అ. ప్రె.)

జయపూరుసంస్థానం

గాంధిమహాత్ముని లేఖకు దివాను బిషాంపుగారి ప్రత్యుత్తరం

జయపూరు, ఫిబ్రవరి 13:—

"1939 జనవరినెల 9 వ తేదీని నాకున్నూ చిడ్డరుగారికిన్నీ జరిగిన సంభాషణ రహస్యమైనది. అది వ్యక్తిపరమైనది. నేను దానిని వ్రాసివుంచలేదుగాని నాకది బాగా జ్ఞాపకంవుంది. దానిని గురించి చిడ్డరుగారు తెలిపిన విషయాలలో చాలా అసత్యాలు వున్నాయి. సీకారు సంస్థానాధిపతి రావురాజాగారు సీకారు రావడానికి అనుమతి నియ్యవలెను. సీకారు సంస్థానం సరిపాలననుగురించి జయపూరు సంస్థానంవా రిదివరకు చేసిన ఉత్తరువులను రద్దుచెయ్యవలెను. నేటుజమునాలాలుబజాజుగారు జయపూరుసంస్థానంలోకి రాకూడదనే వుత్తరువును రద్దుచెయ్యవలెను. లేకపోతే జయపూరుసంస్థానానికి చాలా చిక్కులు కలుగుతాయి. ఈమధ్య రాజకీయసంస్థానంలో సత్యాగ్రహానికి అఖండ విజయం కలిగింది. రాజకోటసంస్థానం వుద్యోగులు చెప్పిన అసత్యాలను రాజకోటదివాను సర్ ప్రాట్రిక్ కాడెటుగారు నమ్మడంవల్లనే సంస్థానంలో చాలా చిక్కులు కలిగినాయిగనక మీరు జయపూరు ఉద్యోగుల మాటలను నమ్మవద్దు" అని చిడ్డరుగారు బడాయిగానతో చెప్పారు.

"నేటు జమునాలాలు బజాజుగారు అహింసానిరతుడయిన సంగతి అందరికీ తెలిసేవుంది. జయపూరుసంస్థానంలో కరువుపట్టిన ప్రాంతాలలో ప్రజలకు సహాయంచేయడానికి తగినచోట్లనుటలను తన పరిశీలనక్రింద జరపడానికే బజాజుగారు జయపూరు రాదలచారు." అని చిడ్డరుగారు నాతో చెప్పలేదు. "బజాజుగారు అహింసానిరతుడేయని నేనుకూడా అంగీకరిస్తాను. కాని బజాజుగారినిన్నీ వారిపక్షంవారినిన్నీ యీ సంస్థానంలోకి రానిస్తే వారికి సామాన్యప్రజలతో సంబంధం కలుగుతుంది. రాజకీయకారణాల వల్ల నేనిందుల కంగీకరింపజాలను" అని నేను చిడ్డరుగారితో చెప్పలేదు.

అహింసను హింసనుగురించి చిడ్డరుగారు నాతో మాట్లాడారు. "ప్రతిఘటనానికి పూనుకున్నప్పుడు అహింసకు హింసకు అంతగా భేదంలేదు. హింసతో కూడిన ఉద్యమాన్ని అడచివేయడం సులభం. అహింసతోకూడిన ఉద్యమాన్ని అడచివేయడం చాలా కష్టం. అహింసపట్ల ఇంగ్లీషువారు చూపిస్తున్న సహనమును యితరదేశాలవారు చూపించరు." అని నే నన్నాను. "ఇంగ్లీషువారు చాలా కనికరం కలవారు." అని చిడ్డరుగారన్నారు. "ఇంగ్లీషువారు చాలా కనికరంగలవారని తెలిసే భారతీయులు యీలా చేస్తున్నారనుకుంటాను" అని నే నన్నాను.

"నేను కాంగ్రెసువారికి దెదరను. బజాజుగారు ఉత్తరువును వుల్లంఘిస్తే దానికి తగిన ప్రతిక్రియను చేయడానికి నేను సిద్ధంగా వున్నాను. అహింసా విధానంగా విప్లవాన్ని కలిగించాలని కాంగ్రెసువారు చూస్తున్నారు. హింసకంటె అహింసయే మిక్కిలి సమర్థమైనది. వారు అహింసను యెంత కట్టుబిట్టుగా కొనసాగించినా దానికి హింసతోనే ప్రతీకారం చెయ్యాలి. కాబట్టి వారి అహింసకు నేను మరఫిరంగితోనే ప్రత్యుత్తరమిస్తాను. ఆంగ్లేయులందరు నాతో యేకీభవింపకపోవచ్చును. అహింసకు హింసకు యేమి భేదం లేదనే నా అభిప్రాయము. కాబట్టి అహింసతోకూడిన ఉద్యమాన్ని అడచి వేయడానికి హింసను వుపయోగించడంలో తప్పేమీ లేదు." అని నే నన్నానని చిడ్డరుగారు ప్రకటించారు. ఈ వాక్యాలన్నీ చిడ్డరుగారు కల్పించినవే. వీటిలో వక్కటి కూడా నానోటి వెంటరాలేదు." అని జయపూరు దివాను లెఫ్టినెంటు కర్నలు సర్ బిషాంపు సెంటుఖాను గారు ప్రకటించారు.

కాలేజీవిద్యార్థుల ఊరేగింపు

ఈవాళ ప్రొద్దున్న మహారాజా కాలేజీ విద్యార్థులు కొందరు కాలేజీ వద్దకు మామూలు ప్రకారం వచ్చారుగాని వారు కాలేజీలో పనికి రాకుండ ఊరేగింపుతో రామనివాసుతోటలో నుంచి వెళ్లిపోయినారు. అప్పుడు విద్యాశాఖా డైరెక్టరు వోలెనుగారు కూడా అక్కడ వున్నారు. పోలీసువారు రాలేదు. కళాశాలను మయ్యలేదు.

కర్నూలుజిల్లా కాంగ్రెసువాదుల సమావేశము

ఈ నెల 17 వ తేదీ శివరాత్రినాడు మహానందిలో కర్నూలుజిల్లా కాంగ్రెసు వర్కరుల సభ జరుగును. కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమమునందు విశ్వాసము గలమహాశయులెల్లరును సభకు తప్పక విచ్చేయ ప్రార్థితులు. ప్రత్యేకాహ్వానములు పంపుటకు వ్యవధిలేనందున పత్రికాముఖమున తెలుపవలసివచ్చినది. దీనినే ఆహ్వానముగా స్వీకరింప ప్రార్థన. అని ఆహ్వాన సంఘాధ్యక్షుడు బసిరెడ్డిగారు దెలుపుచున్నారు.

కడప జిల్లా కాంగ్రెసుసంఘము

("ఆంధ్రపత్రికా" విలేఖరి)

కడప, ఫిబ్రవరి 10:—

నిన్నటిదినము కడపజిల్లా కాంగ్రెసు కార్యాలయములో శ్రీ కె. కోటిరెడ్డి బార్ అట్. లా, ఎం. ఎల్. సి. గారి అధిపత్యక్రింద జిల్లా కాంగ్రెసు సంఘమునకును, తాలూకా కాంగ్రెసు సంఘమునకును నియోజక ప్రదేశములను నిర్ణయించుటకై సభ జరిగెను. ఈ జిల్లాలో ప్రస్తుతముండు రెవిన్యూ ఫీర్కాలప్రకారము నియోజకస్థానములు నిర్ణయింపబడెను. ప్రతి నియోజకస్థానమునకును సభ్యుల నిర్ణయించుటలో ప్రయిమరీ సభ్యులసంఖ్య కూడ యోచింపబడెను. జిల్లా కాంగ్రెసుసంఘమునకు 52 స్థానములు నిర్ణయింపబడెను.

బద్వేలు - 5 స్థానములు, సిద్ధవటము 4, రాజంపేట 8, జమ్మలమడుగు 7, ప్రొద్దుటూరు 7, రాయచోటి 10, పులివెందుల 6, కడప 5 స్థానములు నిర్ణయింపబడెను. శ్రీయుతులు సంగమేశ్వరరెడ్డి జమ్మలమడుగునకు, కేతు వెంకటరెడ్డి ప్రొద్దుటూరుకు, వి. చిదానందము బద్వేలుకు, సి. అప్పయ్యశ్రేష్ఠి-సిద్ధవటమునకు, పి. రాధాకృష్ణమూర్తి - రాజంపేటకు,- యస్. వీరారెడ్డి కడపకును, జి. వీరభద్రరావు - రాయచోటికిని, సి. నాగిరెడ్డిగారు పులివెందులకును ఎన్నికోద్యోగులుగా నియమింపబడిరి. ఎన్నికలవిషయమై నామినేషన్‌లు ఈనెల 17 తేదియున్ను, విపర్యన 18 తేదియున్ను, ఎన్నికలు 26, 27, 28 తేదీలలోను జరుగునట్లు తీర్మానింపబడెను.

శీతానగరంఫీర్కా చేనేత పారిశ్రామిక సభ

రాజమండ్రితాలూకా శీతానగరం ఫీర్కా చేనేత పారిశ్రామికులు రఘుదేవపురం బసవేశ్వర్లు వారి ఆలయమువద్ద 9 తేదీన శ్రీ సత్తి చిట్టిరత్నంగారి అధ్యక్షతక్రింద సమావేశమయి శీతానగరంఫీర్కా చేనేత పారిశ్రామికసంఘం స్థాపించి 1 ప్రెసిడెంటు శ్రీ. పుల్సల సూర్యనారాయణగారినిన్ని, 2. కార్యదర్శి, నూలు గవరయ్య గారినిన్ని ఎన్నుకొనిరి. చెన్నరాష్ట్ర చేనేతపారిశ్రామిక సంఘంవారు గుంటూరులో తీర్మానించిన తీర్మానములు యేకగ్రీవముగా ఆమోదించిరి. అని కార్యదర్శి నూలు గవరయ్య గారు వ్రాయుచున్నారు.

ఒక గొప్ప సిగరెట్!



బేర్స్ స్పెషల్సు ఒకతూరి వాడి చూడుడు. వాటి నాణ్యము, సువాసన మిమ్ములను వాటినే యెల్లప్పుడు వాడునట్లు చేయును.

BEARS' SPECIALS
CIGARETTES

గుంటూరుజిల్లాలో గౌ॥ ప్రకాశంపంతులుగారి పర్యటనము

గ్రామాదులలో రైతులమొరలు

మంత్రిగారి సంతృప్తికరమగు సమాధానములు

(స్వకీయవిలేఖరి)

పల్నాడు తాలూకా

మాచర్ల, ఫిబ్రవరి 12:—

గౌ॥ ఆంధ్రకేసరి శ్రీ పంగుటూరి ప్రకాశం పంతులుగారు మాచర్ల రహదారి బంగళాలో 11 వ తేదీ రాత్రి నిద్రించి 12 వ తేదీ ఉదయం 7 గంటలకు మాచర్లకు సమీపమునున్న యెత్తిపోతల,దూకుడుసుంపం అను పేర్లుగల చంద్రవంక నదియొక్క జలపాతమును జూచుటకై బయలుదేరిరి. వారితో ఎస్. ఏ. వెంకట్రామన్ (గుం. జిల్లా కలెక్టరు) కల్లూరి చంద్రమౌళి ఎం. ఎల్. ఏ. (గుం జిల్లాబోర్డు అధ్యక్షులు) పుసుంబాక శ్రీరాములు (గుం. జి. కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి) యం వరదరాజులు నాయుడు (డిప్టికలెక్టరు సర్వారావుపేట) యె. సాంబశివరావు నాయుడు (డిప్టి తహశీలుదారు) యెనమండ్ర వెంకటప్పయ్య నుడిపల్లి వెంకటప్పయ్య శాస్త్రి గారు మంత్రిగారితో వెళ్లిరి. పోను పోను రాతి గట్టలతోను వృక్షలతా సమ్మిళితములతోను కేతకీ వృక్షములతోను పచ్చికపట్లుగలి నిశ్శాంతి మందిరములవలె నిర్మలమగు కొండల లోయలలోనికి మంత్రిగారు సపరివారముగా ప్రవేశించి అచ్చట చంద్రభాగానదీ జలపాతమును మంత్రి ప్రకాశం గారు తదేకధ్యానముతో తిలకించిరి.

అచ్చట కొండచరియలక్రింద అమర్చబడిన రంగనాయకస్వామి దేవాలయ మంటపములను మిక్కిలి యెత్తుగానున్న సభలను దర్శించి పర్వతోపరిభాగమునకు యెక్కిరి.

తిలకించి మరల పర్వతమునుండి క్రిందికి దిగి కొలదిదూరమున నున్న తాళ్లపల్లిగ్రామంవచ్చిరి. గ్రామరైతులందరు మంత్రిగారి కొరకు ఎదురువచ్చి తిమకున్న అడవి ఇబ్బందులు ఫారెస్టు డిపార్టుమెంటువారి బాధలు, ఆప్కారిశిస్తు తగ్గింపవలెననియు పంటచెరుకు ఉచితముగా తెచ్చుకొనులాగున చేయవలెననియు కల్లు, సారాయి నల్లమందు వగైరా మత్తువస్తువులు వ్యాపారం తీసివేయవలెననియు మాచర్లనుండి రోడ్డు వేయించవలెనని కోరిరి. వెంటనే మంత్రిగారు జిల్లాబోర్డు అధ్యక్షులు కల్లూరి చంద్రమౌళిగారితోను, జిల్లా కలెక్టరుగారితోను మాటలాడి ప్రస్తుతం రోడ్డు వేయించులాగున చెప్పి జయధ్వనులతో మంత్రిగారు తిరిగి మాచర్లమీదుగా గురిజాలకు వచ్చిరి.

గురిజాల

అచ్చట వేలకొలది ప్రజలు మేళతాళములతో యెదురుగావచ్చి స్వాగత మొసంగిరి. శ్రీ మల్లాది నరసింహమూర్తి (వకీలు) కే. శేషయ్యగార్లు హరిజన వసతిగృహము కావలెననియు నాసలేరు చంద్రవంక, కృష్ణానదులనుండి నీటి సౌకర్యములు కలుగజేసి బీదరైతులకు సహాయము జేయవలెననికోరిరి. వారిచ్చిన మెమోరాండములు తీసికొని మంత్రిగారు తమ బృందముతో దాచేపల్లికి వెళ్లిరి.

దాచేపల్లి

అచ్చట రహదారి బంగళా ప్రజాసమూహములతో క్రిక్కిరిసిపోయెను. బ్యాండు సన్నాయి హాయిద్యములతో జయనినాదములతో మంత్రిగారికి స్వాగతమొసంగిరి. పుష్పహారములు సమర్పించిరి. దాచేపల్లి వాస్తవ్యులు విశ్వబ్రాహ్మణవంశమునకు జెందిన శ్రీ కన్నెగంటి చిన లింగాచారి ప్రభులింగాచారి సోదరకవులచే, తమ గ్రామమునకు గావలసిన సౌకర్యములను, పూర్వపు వీరపల్లాటి సౌభాగ్యమును మంత్రిగారి దేశభక్తినిగురించి మృదుమధురయతిములగు పద్యములు జదువబడెను. అచ్చట ఈ సంవత్సరం పండిన మెరపకాయలు ప్రత్తివగైరాలన్నియు యెలుకలదండుచే నాశనము గావింపబడెనని మంత్రిగారికి తెలియజేయుచదరు యెలుకలుగట్టిన మెరపకాయ ప్రత్తివగైరాలు మంత్రిగారిముందుంచిరి. పంచాయతీబోర్డు తరపున కోలా శేషవరెడ్డిగారు స్వాగతమర్పించిరి పన్నులుతగ్గింపవలెనని కోరిరి.

మంత్రిగారు కవులువర్ణించిన దేశసౌభాగ్యమంతయు మరల రాగలదనియు ఈ సంవత్సరం బడ్జెట్టు సమయములో ఆలోచించెదమనియు, గ్రామములలో పంచాయతీలతో తగాదాలు లేకుండా కోర్టులవలన నాశనము గాకుండా అయికమత్యముతో నున్న కొనీరు కోర్టుగ్రామసౌభాగ్యమంతయు రాగలదనియు, మంత్రులు మీనారైరేగాని బ్రిటిషువారి విధానము ఇంకొకమారలేదనియు త్వరలో మారగలదనియు రెవిన్యూ అధికారము గూడా మునుపంచాయతీల కొసంగబడుననియు మీరు స్థిర సంకల్పులై ధైర్యముతో నుండుట నేర్చుకొనవలెననడుచు, బయలుదేరి.

పిడుగురాళ్ల

అక్కడినుండి పిడుగురాళ్లకు వచ్చిరి. అచ్చట వందలాదిగా ప్రజలు రహదారిబంగళాలో కాచుకొనియుండిరి. శ్రీ ఆంజనేయరెడ్డిగారిచే వినతిపత్రము జదువబడెను. ఈసంవత్సరం యెలుకలదండుచే పంటనశించినదనియు, పన్ను తగ్గించవలెననియు, పీళ్లరుగాను నుండి చెరువుకు నీరు వచ్చులాగు దేయవలెనియు షుమారు 2 వందల యెకరముల భూమికి నీరు సరిపోవుననియు, బీదరైతులకు పారెస్టు నుండి భూము లుచితముగా నొసంగవలెనని కోరిరి. మంత్రిగారు మీరిచ్చిన మెమోరాండములు నాతోకి సహచరులగు మిత్రులతో ఆలోచించి తగిన సహాయము జేతునని నుడువుచు సత్తెనపల్లికి వెళ్లిరి.

సత్తెనపల్లి

తాలూకాలోని రైతులు షుమారు 2 వేలమంది రహదారి బంగళాలో సమావేశమైరి. అచ్చట ఉప్పుటూరి పున్నయ్యశ్రేష్ఠి ఎం. ఎల్. సి. గారు తాలూకాలోని పరిస్థితులు మంత్రిగారికి విన్నవించిరి. స్థానిక సుప్రసిద్ధ నాయకులగు వానిలాల గోపాల కృష్ణయ్యగారిచే యీ సంవత్సరం ఎలుకలదండుచే తాలూకా యందంతటను వరిగె, పెసర, కంది, మెరపకాయ, దోసకాయ, వంకాయ, ప్రత్తివగైరా ధాన్యమంతయు నాశనము గావింపబడెననియు శిస్తు తగ్గించాలనియు, నిమ్నజాతులకు యెరుకల, యేనాది (క్రిమినల్ ట్రైబ్సు) వగైరాలపై సి. టి. ఆక్టు తీసివేయాలనియు అధికారులు నిరంకుశముగా లంచములు తీసికొనుచుండిరనియు, కాంగ్రెస్ ప్రభుత్వములో కూడా ఇట్టివి జరుగుచున్నవనియు ఫారెస్టు భూములు బీదరైతుల కిచ్చవలెననియు తాలూకాకు పశువైద్యశాలను స్థాపింపవలెననియు, మొదలగు సంగతులతో నొక మెమోరాండము మంత్రిగారికి సమర్పింపబడెను. భీమవరపు వెంకటప్పారెడ్డిగారిచే ప్రభుత్వవిధానమును గురించి పద్యములు జదువబడెను.

మంత్రిగారి జవాబు

పిదప మంత్రి ప్రకాశంగారు ఈ రెండురోజులనుండి నాతోగూడా మీ జిల్లా కలెక్టరు జిల్లాబోర్డు అధ్యక్షులు, ఇంజనీయరుగార్లు మీ జిల్లా పరిస్థితులను గురించి చెప్పినారనియు మీ రిచ్చిన అర్జీలను తీసికొనిపోయి మిగిలిన మంత్రులతో ఆలోచించి తగినవిధమున సహాయము జేతుననియు కరువులేని ప్రదేశమే లేదనియు, కోయంబుత్తూరు, మధుర మొదలగు దక్షిణ జిల్లాలలోను గాలివానవలన ఉత్తరజిల్లాలలోను యెలుకలబాధతో మీజిల్లాయందును కరువులు తటస్థించినదనియు, అదియంతయు దైవయత్నమనియు, ప్రజాప్రభుత్వమచ్చినదని దైవంపరిక్షింపదలచినదనియు, కష్టకాలం వచ్చిందగనుక ఇవ్వలేనిస్థితిలో నున్నామన్నారు. పల్నాటిలో నిట్టికరవుతటస్థించినది. నీటిసౌకర్యము కావలెననునున్నారు. మేమును ప్రజాసౌకర్యములుచేయవలెనని ఆలోచించుచున్నామనియు, వచ్చేబడ్జెటులో ఆలోచించుతామనియు, ఇప్పుడు ధరలు పడిపోయినందున పన్నుగూడా తగ్గింపవలెననియు, సాధ్యమైనంతవరకు తొలగించుటకే ప్రయత్నించుచున్నామనియు, బీదలకు పూర్వము ఉచితముగా భూములిచ్చితేవారు అమ్ముకొనినారనియు మరల ఒక్కొక్కరికి ౯ ఎకరములు చొప్పున అమ్ముటకు అధికారంలేకుండా ఇచ్చుటకు ఆలోచించుచున్నామనియు, మంత్రులు మారినారు గాని ప్రభుత్వవిధానం మారలేదనియు, లంచము తినుట ఆచారం అనుసరించువారికి అంత్యకాలం వచ్చినదనియు, లంచములను గురించిన అర్జీలు వచ్చినవి. గాని విచారణకు బంపితే అర్జీలిచ్చిన వారెభయపడినారు. లంచములిచ్చు ఆచారము పంచాయతీ తగాదాలు కోర్టుల కెక్కుటయు మనలోనుండి పోవాలి. ఈప్రభుత్వం ప్రజలదికనుక ప్రజలుగూడ తమ బాధ్యతలను తెలుసుకోవాలనియు, ప్రతివారికి స్వశక్తి వుండాలనియు, నుందు గ్రామ పంచాయతీలు యేర్పాటుజేస్తే తగాదాలు పోవాలనియు సదరు తగాదాలు మీరే పరిష్కరించుకోవాలనియు, రెవిన్యూ డిపార్టుమెంటు గూడా పంచాయతీల కొసంగదలచినా మనియు మీరు దానికి సంసిద్ధులై దృష్టిపథమును మార్చుకొని గ్రామపంచాయతీద్వారా పన్నులు వెళ్లించుకు సెఅలవాటుకు రావాలనియు నుడిచి ప్రొద్దుపోవుటచే మధ్యాహ్నం 2 గంటలకు నర్సారావుపేటకు వెళ్లిరి.

నర్సారావుపేట

రహదారిబంగళాలో స్థానికోద్యోగులచే భోజనపుటేర్పాటులు గావింపబడెను. మంత్రిగారు భుంజించి కొంతవడి విశ్రాంతిని దీసికొనిరి. తాలూకానుండి, వివిధగ్రామములనుండి రైతులు వచ్చిరి. అగ్రహారం రైతులు శేరిరైతుల తరపున స్థానికకాంగ్రెసునాయకులు శ్రీ గిరిరాజు సత్యనారాయణగారు వారికష్టములను గురించి ఒక మెమోరాండమును మంత్రిగారికి నొసంగిరి.

మంత్రిగారి జవాబు

మీ రిచ్చిన అర్జీలన్నియు మాతోటి మంత్రులతో ఆలోచించి వారికి సదరువిషయములను తెలిపెదరనియు, అగ్రహారంరైతులు వారిప్రొప్రయిటర్లతో తగాదాలు పడక పూర్వమువలెనే శిస్తుచెల్లించవలెననియు, చట్టం యేర్పడేవరకు తొందరపడరాదనియు చట్టం అవుటకు కొంతకాలం పట్టుననియు, క్రొత్తగా కట్టవచ్చువరకు అగ్రహారిసులకు రైతులకు సంబంధంలేకపోరాదనియు, పన్నులు ఇవ్వాలనియు, ఇదివరకు మాదిరి న్యాయాలకొరకై కోర్టుల వెంబడి తిరిగి సొమ్ముంతియు నాశనము చేసుకొని అక్రమాలకు లోనుగాక లాయరువరకు నెమ్మదిగా వుండాలనియు, తొందరపడరాదనియు, యెవరి హక్కులు వారికి తరువాత వస్తవనియు, మీహక్కులు మేము తీసివేయజాలమనియు, మీ తరపున గవర్నమెంటులో నున్నామనియు, మీరు పొరపాటుపడరాదనియు చట్టములు తయారుచున్నవనియు, లోగడ ధరలున్నసమయమున వేయబడిన పన్నులు గాన నెమ్మదిగా తీసివేయగలమనియు మంత్రులు మారినారుగాని ప్రభుత్వ విధానము మారలేదనియు అది మారినగాని, తిన తిండి కట్టుకొనుటకు బట్ట లభింపదనిరి. పిదప మంత్రిగారు పరివారముతో గుంటూరు గుండా నంది వెలుపునకు వెళ్లిరి.

తెనాలి తాలూకా

తెనాలి తాలూకా నందివెలుపు గ్రామసమీపమున మంత్రి ప్రకాశంగారి రాకకై వేనకువేలు తాలూకా రైతులందరువచ్చి వేచియుండిరి. కృష్ణకాల్వ సమీపమున పందిరివేయబడి నేదిక అమర్చబడియుండెను. మంగళ వాద్యములును జయజయధ్వనులును చెలరేగుచుండెను. స్థానిక కాంగ్రెస్ నాయకులు కల్లూరి చంద్రమౌళి ఎం. ఎల్. ఏ., శరణు రామస్వామిచౌదరి తెలుపోలు సీతారామయ్య నాగళ్ల కృష్ణయ్యచౌదరి (గాంధి) చింతమనేని భావయ్యచౌదరి శరణు రామశోటయ్య (తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు) కన్నెగంటి సూర్యనారాయణమూర్తి చౌదరి, పాపులూరి రామారావు, మస్తేని మూతవా చార్యగార్లును స్థానికాధికారులు భాగవతుల ఆదిశేషయ్య (డిప్టికలెక్టరు) మల్లాది సోమసుందరం (తహసీలుదారు) సబ్ డివిజనల్ ఆఫీసరు మీనన్ గార్లు విచ్చేసిరి. మంత్రిగారు వేదికనలంకరించిరి. కన్నెగంటి సూర్యనారాయణమూర్తిగారిచే పుష్పమాలలు సమర్పింపబడి రైతులొసంగు మెమోరాండములును మంత్రిగారికి సమర్పించిరి అవుసు సుబ్బారెడ్డి (తాలూకా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి) గారు తాలూకాలో రైతుల కష్టములను గురించి క్రొత్త మాగానులకు నజరానాలు రద్దుచేయవలెననియు, జాయింటు పట్టాలుతొలగించి ప్రభుత్వపుభర్చుతో ప్రత్యేక పట్టాలిప్పించవలెననియు, పశువులతోటలకు నీరు సమృద్ధిగానివ్వవలెననియు, రిమోడలింగువిధానము తీసివేయవలెననియు, పర్మంపేరిట పాపులకార్లు వసూలుజేయు రుసుములు తీసివేయాలనియు, మేమోరాండమునుసమర్పించిరి. తాలూకా రైతు సంఘముతరపున నాగళ్ల కృష్ణయ్యచౌదరిగారిచే మంత్రిగారికి విజ్ఞప్తి యొసంగబడెను. పిదప మంత్రిగారు, అర్జీలన్నియు తీసికొంటిననియు యివి అన్నియు మాతోటి మంత్రులతో ఆలోచించి తనకరీతిసహాయముజేసెదనని బయలుదేరి కొల్లూరునకు వెళ్లిరి.

అచ్చట బోర్డు కొల్లూరు

బాలికాపాఠశాలావరణములో బహిరంగసభ గావింపబడెను. సుమారు పదివందలమంది రైతులు వచ్చిరి. ప్రథమమున మంత్రిగారికిని కల్లూరి చంద్రమౌళి (గుం. జి.బోర్డు అధ్యక్షులు) గారికిని పుసుంబాక శ్రీరాములుగారికిని పుష్పమాలలుసమర్పింపబడెను. స్థానిక కాంగ్రెసు, గ్రామపంచాయతీబోర్డు సోషలిస్టుపార్టి, వ్యవసాయకూలీలసంఘం, విశ్వబ్రాహ్మణసంఘం, హరిజన సంఘాలవారిచే మెమోరాండములు సమర్పింపబడెను. స్థానిక కాంగ్రెస్ నాయకులు ముప్టి క్రిష్ణయ్యగారిచే సదరుమెమోరాండములలోనివిషయములన్నియు చదివి వినిపించబడెను. మంత్రిగారు సాకల్యముగా వినిరి.

మంత్రిగారి జవాబు

ఇదివరకుమాదిరి ఉపన్యాసము నిచ్చుటకు రాలేదనియు, మీరు మమ్మును మంత్రులుగా యేర్పాటు జేసుకున్నారనియు, మీకు గావలసిన సౌకర్యము లన్నియు సమకూర్చుటకు సర్వదా ప్రయత్నించుచుందు మనియు, నుందు మీకు కావలసిన విషయములకు మీకలెక్టరుగారికిని పైఅధికారులకును తెలుపుకొనవలెననియు మేమెట్లు మీ సేవకులమో వుద్యోగులందరు మీ సేవకులే ననియు,అనుకున్నంత త్వరలో మీ పనులు సరచేర్చలేకపోతామనియు,మీరు పంచాయతీలలోను తరితరములలోను తగాదాలు లేక కోర్టులకు పోకమత్యముతో మన్నచో పంచాయతీ బోర్డులకు సర్వాధికారములు ఇవ్వబడునని యు, రెవిన్యూ వ్యవహారమంతయు ఇవ్వబడునని యు, పన్నులు వసూలు జేస్తామని మీ రందరు అభిప్రాయపడ్డారనియు, పూర్వం అట్లు చేసేవారనియు దేశములోని ప్రజలు పన్నులభారంకంటె కోర్టు తగాదాలతో నాశనమైనారు. ఈదేశమునకు ప్రజలందరు భాగ్యత తీసికోవలనియు మీకర్మం కాలితే, అధికారులచేత పనిజేయించుకోవాలంటే లంచములు మానివేయవలనియు, లంచగొండితనం పోవాలంటే ప్రజలలో పట్టుదల గలగాలనియు మీరాశక్తిరావాలనియు లంచములు అరికట్టకపోయినను ఇచ్చు మహానుభావులు మనలోనున్నారు. దేశంలో కొలదికాలంలో లంచము నిర్మూలింపబడుననియు, గ్రామపంచాయతీలలో క్రొత్త విధానములు పెట్టుతామని నుడిరి. జయజయధ్వనులతో మంత్రిగారు తమ పరివారముతో రేపల్లెపం జనిరి.

రేపల్లెతాలూకాలో పర్యటనము

(స్వకీయవిలేఖరి)

రేపల్లె, ఫిబ్రవరి 13:

గౌరవనీయులు రెవిన్యూ శాఖామంత్రులు టంగుటూరి ప్రకాశంపంతులుగారిని యీతాలూకాకు ఆహ్వానించుటకు ముందుగా కొల్లూరుకు మాజీ జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీవాతూరి సుబ్బయ్య చౌదరి గారున్నూ వేపూరి వారయ్యగారు (జిల్లా బోర్డుమెంబరు)న్నూ వెళ్లి అచ్చట పుష్పమాలాలంకృతులను గావించి ఆహ్వానించి స్వాగతమిచ్చిరి. పోగాలుప్రకారం రాత్రి ప్రొద్దుపోయిననూ రోడ్ ప్రక్కలనున్న వారు వారిదర్శనముకొరకు బహు సంఖ్యాకులు వేచి యేయుండిరి. 12 తేది రాత్రి 9½ గం॥కు కొల్లూరు విడిచి డిస్ట్రిక్టు ఇంజనీయరు సిల్యాటీ కలెక్టరు భాగవతుల ఆదిశేషయ్య పంతులుగారు, జిల్లాబోర్డు అధ్యక్షులు కల్లూరి చంద్రమౌళి యం. యల్. ఎ., జిల్లాకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జిల్లాబోర్డుమెంబరు పుసుంబాక శ్రీరాములు గార్లతో వెల్లటూరులోని దేశోద్ధారుని పార్కులో స్థాపించబడిన జ్ఞాపక చిహ్నమును శిలకించిరి. గ్రామ కాంగ్రెస్ సంఘము వారు మాన పరిచాయతీబోర్డువారున్నూ, పుష్పమాలలువేసిన తరువాత గూనాదికొలనీవారు-వారియొక్క యిబ్బందులను రైతులు పసుపుతోటలను పెంచునీటి తీరువలను గూర్చిన్నీ గ్రాసకొనిన విజ్ఞాపనలు సమర్పించుకొనిరి. వాటికి అన్నింటికి అవకాశమున్నంతవరకు వీలుజేయుదునని యు చెప్పి బయలుదేరి 10 గం. సూరేపల్లి వచ్చి, అక్కడనుంచి బయలుదేరి కోనేటిపురము వచ్చిరి. ఇచ్చట కాంగ్రెస్ ప్రభుత్వమువారిచే పునరుద్ధరింపబడిన గ్రామసంఘమువారు యేర్పాటు జరిపిన సభలో వారు యిచ్చిన పుష్పహారములను స్వీకరించి 11 గం. రేపల్లెలో ట్రావెలర్సు బంగళాలో ప్రవేశించిరి. వీరితోకూడా వచ్చిన అతిథిబృందమునకు టవును కాంగ్రెసు సంఘం, తాలూకా కాంగ్రెస్ సంఘమువారలచే యేర్పాటుచేయబడిన విందు జరిగెను.

రేపల్లె కార్యక్రమము

ఇచ్చటనలవుకు కాంగ్రెస్ సంఘమువారున్నూ తాలూకా సంఘమువారున్నూ వుపన్యాసములు ఇవ్వవలసియుండెను. తోరణములు తోరణములు

ఆంధ్రపత్రిక

1939-వ సం॥ ఫిబ్రవరి నెల 14-వ తేది

మంగళవారము

మతకలహములు

హిందూముహమ్మదీయ సమస్య నేవిధముగ పరిష్కారము చేయుటా అని ఉభయపక్ష నాయకులును అనేక విధముల ఆలోచించుచున్న సమయమున క్రిందటిశనివారం కాన్పూరులో జరిగిన మతకలహములు యీ దేశము నందున్నవారికిని బైటివారికిని గూడ క్లిష్టత్వ మధికముగనున్నదను భావము గలుగజేయునటకు సందియము లేదు. రాజకీయముగా ఉద్యోగములపక్షయము నగల హెచ్చుతగ్గులు నేవిధముగా సరిపుచ్చుకొన్నను మతాచార విషయములు తగవులు బయలుదేరుట మిగుల శోచనీయము. అందువల్ల 30 మంది చనిపోవుటయు, మూడువందలమందికి గాయములు తగులుటయు, 600 మంది అరెస్టగుటయు మోరముగనున్నది. పోలీసువారుగలభ్రమను ఆపలేక తుపాకులు కాల్చుటవలన చనిపోయినవారును గాయములుతగిలినవారును కొందరుండవచ్చును. ఏదైనను పెండ్లి ఊరేగింపు మూలముగా విగత అల్లరి, గతకాణములు లూటీ, ఆస్తినష్టము, జననష్టము జరుగుట మాత్రము యేమాత్రమును ఉభయ మతస్థులకును గౌరవముకాదు.

నిన్న సంయుక్తరాష్ట్ర శాసనసభలో ప్రధానమంత్రి గౌ॥ పంత్ గారు యీ అల్లరులనుగూర్చి చేసిన ప్రకటనమును గాంచినయెడల యిట్టి సంఘటనముల కెంత విచారమును జెందిరో తెలియగలదు. పరిస్థితులు త్వరలో శాంతించునని యే వారు నమ్ముచున్నారు. వారు శాసనసభయందు ప్రకటనచేసిన విధమున మరల నింకొక ప్రాంతమున అల్లరులు జరిగెను. పోలీసువారు తిరిగి తుపాకుల గాల్చవలసివచ్చెను. ఇప్పుడు పరిస్థితులు ఒక మాదిరిగ నున్నట్లును అధికారులు అల్లరులు జరుగకుండ కట్టుదిట్టములు చేసినట్లును దెలియుచున్నది. ప్రస్తుతము యింత జరిగిన విధమ శాంతించవచ్చును. ప్రధానమంత్రి కోరినటుల ప్రజలలో పలుకుబడిగల నాయకులు యిటునటు చెప్పి సర్ది వేయవచ్చును. ఇకముందిట్టివి జరుగకుండ జూడవలసియుండును. ఏమతమువారైనను ఇలా దౌర్జన్యములతో చనిపోవుట ఘోరమైన విషయము. మతకారణములచేత నిటునటు చనిపోవుటకు సంసిద్ధముగ నున్నవారు అందవలసిన దేశపురోభివృద్ధికి స్వరాజ్య సంపాదనకు పట్టిన ప్రతిబంధకమేర్పడునున్నదో తెలుసుకొనుటలేదు. స్వరాజ్యము ఒక్క హిందువులకు గాని, మహమ్మదులకుగాని కాదనియు అందరకును గావలసినదే యనియు వెల్లడిగా నున్నమేరకు, యిట్టివిత్తులు [illegible] లభించనందున గలుగజేయుచున్నవి. నిజమైనదేశభక్తులును వారి [illegible] కున్నవి. పరస్పరము సంప్రదింపులు లేకుండ మైత్రితోనుండుట కవి తోడ్పడుట లేదు. మసీదులముందు హిందువులు వాద్యములును, దేవాలయములముందు మహమ్మదీయు వాద్యములు [illegible] కారణము అనుమతించుటకుగాను [illegible] సామరస్యమున్నచోటుల పట్టి సంఘటనములు జరుగ కర్తవ్యము లేదు. [illegible] నటుల [illegible] కారులు [illegible] చున్నారు. అయినను యిటుల కాన్పూరులో సంభవించుట చాల విచారకరము. ఆ ప్రభుత్వమువారిట్టి సంఘటనములు కలుగకుండ గట్టిగా చర్య తీసుకొనవలసిన అవసరమును ప్రధాన మంత్రి సూచించియుండెను. అందుకు పత్రికలును ప్రజలును తోడ్పడునని నమ్మెదము. త్వరలోనే సంపూర్ణముగ శాంతి యేర్పడుననియు తలంచెదము.

సర్టిఫికేటు పాలనము

1935 భారతప్రభుత్వ శాసనముతో భారత దేశమున రాష్ట్రములందు స్వాతంత్ర్యమును స్థాపించియు, ఫెడరేషను గూడ స్థాపింప సమకట్టియు యింకను గవర్నరు జెనరలు సర్టిఫికేటు పద్ధతిని 1919 శాసనమునే ఆచరణలోబెట్టుట విచిత్రముగనున్నది. భారత దేశమున స్వాతంత్ర్యము పరిణామము గాంచునని చెప్పుచు నీ పద్ధతుల నవలంబించునలుకు యేమనుకొనెదరో తెలియదు.

క్రిందటివారము ఢిల్లీ అసెంబ్లీలో నావిక రిజర్వుదళములబిల్లు అదిలోనే ఓడిపోయినది. ఆ బిల్లుయొక్క ఉద్దేశము రిజర్వుదళములను సముద్రతీర రక్షణకు గాను సృష్టించి వాని శిక్షణమునకై నిబంధనలు జేయుటయే. [illegible] 1600 మందిని రిజర్వుదళంలో చేర్చవలెనని ప్రభుత్వవారి సంకల్పం. కాని అవసరమైతే యీ సంఖ్య యెక్కువ గావచ్చు. వీని వ్యయం, చర్చలమీద యేమిన్నీ భారతశాసనసభకు కథికారం లేనపుడు యిటువంటి బిల్లును కెరుకు కంగీకరించవలెననే కారణంచేత ముస్లిం లీగు సభ్యుల సహకారముతోనే యిది విచారణలోకి గూడ తీసుకొనరాదని త్రోసివేయబడెను. నిన్నను మరల గవర్నరు జెనరలుగారు సర్టిఫైచేయుచు పునర్విచారణ కీబిల్లును అసెంబ్లీకి పంపగా సభవారు మరల త్రోసివేసిరి. స్టేటుకౌన్సిలుకు దీసుకొనిపోయి అచట యీ సర్టిఫైచేసిన విధమున అంగీకరించునటుల జేయవచ్చును.

కాని ప్రజానియుక్తసభ్య లధికసంఖ్యాకులు ప్రచురించిన అభిప్రాయమును పాలించినపుడే ప్రజాస్వామ్యము నడుచుచున్నట్లు. అటుల జేయక ప్రభుత్వమునకు చట్టముప్రకార మధికార మున్నదిగదా యని యిటుల జేయుచున్న యెడల ప్రజాస్వామ్య సిద్ధాంతములను మూలద్రోసినట్లే యగుచున్నది. ప్రస్తుతమిట్టి శాసనమునకు వచ్చిన అవసర మేమో తెలియుటలేదు. శిక్షణము గావాడుటకును, రిజర్వులను యెక్కువచేయుటకును ప్రభుత్వమున కథికారము లుకలవు. దీని నొక చట్టము మూలమున శాసనసభ యంగీకారముతో జేసినట్టి పేరును సంపాదించుకొనుటకిటులజేసిరేమో తెలియదు. ఇప్పటికైనను ప్రజానియుక్త సభ్యుల అభిప్రాయము రెండుసార్లు స్పష్టమైన మీదట ప్రభుత్వంవారీబిల్లు నింతటితో వదలివేసెదరాయని యడిగెదము. ప్రతిష్ఠకోసము కాకుండ, నిజముగా ప్రజాభిప్రాయమును గమనించి ప్రజాసామ్య ప్రభుత్వమును నడుపుచున్నటుల లోకమునకు దెలియుటకైనను యింకటితో నడలిచేయుట ధర్మము. కాని ప్రభుత్వ మూనినము యే విధముగ నుండునో తెలిసినదిగాన అట్టిమార్పు గలుగునని [illegible] గాచ్చించము.

నోటు పుస్తకములు

[illegible] పుస్తకములు వాటి కిచ్చిడిముప్పుగా ఉంటవి. ఉపాధ్యాయులు కాపులోకి వచ్చినప్పటికిని యీ నోట్సు [illegible] పని. ఈ పద్ధతిని పోయేటటు చేస్తే విద్యార్థులు మంచి పుస్తకములను చదువుకొని బాగుపడెదరు. ఆలోచనాశక్తి యేర్పడగలదు. పుస్తకంలో గ్రంథకర్త యేమి వ్రాసెనో ప్రతివిషయాన్ని యేవిధంగా చర్చించెనో తెలుసుకోటానికి అవసరం లేకుండానే క్లాసులో చెప్పేనోట్సు, అచ్చువేసిననోట్సుతో చదువుముగిసిపోతున్నది. ఇదంతా పరీక్షల బాధచేత తప్ప యింకోకారణమేమిన్నీ లేదు. ఏదోవిధంగా మూడు ముక్కలు ముక్కున పెట్టుకొని ఒక్కసారి కక్కేస్తే సరియనుకొనుట విద్యార్థులకు పరిపాటియైనది. ఉపాధ్యాయులును విద్యార్థులకోసము తామే చదివి పుస్తకంలో ఉన్న ముఖ్యవిషయాల మీద సారాంశము నోట్లు చెపితేగాని పరీక్షలు కారే, కాకపోతే యెందుకు కాలేదని అధికారులు అడుగుతారే అనేభయంతో ఒకటేనోట్సు చెపుతు పిల్లలను యంత్రాలుగా తయారుచేస్తున్నారు.

కలకత్తా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలరున్ను, బెంగాలు అసెంబ్లీస్పీకరున్ను అయిన గౌ॥ ఖాన్ బహదూరు అజీజుల్ హకుగారు రాజషాహీ కళాశాల విద్యార్థులు-ఉపాధ్యాయులసభలో మాట్లాడుచు నిన్న నీవిషయాన్ని గురించి యెంతగట్టిగా చెప్పిరో చూడండి:

"నేనే నియంతనైతే నోట్సుపుస్తకాలు వ్రాసేవారికి ప్రచురించేవారికి గట్టిగా శిక్ష విధించేవాడను. ఈపుస్తకాలు లేకుండా చేయవలెను." ఈమాటలు బాగానే ఉన్నవి. కాని యిట్టి బయలుదేరకుండా చేయటానికి నియంత కానక్కరలేదు, శిక్షలు విధించనక్కరలేదు. విద్యావిధానంలో మార్పువస్తే చాలును. పిల్లలకు పరీక్షలబాధ తప్పితే చాలును. విద్యయొక్క పరమార్థం జ్ఞానసంపాదనమే అనేదృష్టితో చదువు చెప్పితేచాలును. దేశభాషల్లో అన్ని విషయాలను బోధిస్తే చాలును. ఈ సంస్కరణములను విశ్వవిద్యాలయములు చేయవచ్చును. ప్రభుత్వమును వాని నంగీకరింపకతప్పదు.

నోటుపుస్తకములు విద్యార్థికి సహకారములుగా నున్నవాయన్న అదియు లేదు. స్కూలుఫైనలు తెలుగుటెక్స్టు టిప్పణములమీద నెటువంటి విమర్శలు బయలుదేరెనో పాఠకులకు తెలిసినదే. ఇప్పటికి అనేక సందేహములు తెల్పుచునే యున్నారు. వీటితో చదువుకొనే పిల్లలను బాధపెట్టి యే అర్థము కాకుండ చేయుచున్నారేకాని ప్రయోజన మేమిన్నీ లేదు. ఆ కారణంచేత గూడా నోట్సు ప్రచురణ మానివేసేటట్లు చేసిన బాగుండును. ఉపాధ్యాయులు కష్టపడవలెను, పిల్లలుకష్టపడి వాచకపుస్తకములను చదివి అర్థము చేసుకొనేటట్లు తోడ్పడవలెను. అప్పుడే నిజమైన చదువు చెప్పినట్లును, చదివినట్లును అగును.

మైనార్కా — హైనాను

విదేశవార్తలలో స్పెయిను ఫ్రాంకో పక్షమువారు మైనార్కా- దీవి నాక్రమించిరనియు, జపాను సేనలు హైనాను దీవి నాక్రమించెననియు పాఠకులు చూచియుందురు. వానియొక్క ప్రాముఖ్యమెట్టిదో పర్యాయ తీవచ్చిన వార్తలనుబట్టి తెలియగలుగ. అట్టిదాంత ప్రాచ్యదేశమున చైనాకు జెందిన హైనాను దీవి ఆక్రమణ యెంతముఖ్య మైనదో స్పెయినుకు జెందిన బాలారికు దీవులలో మైనార్కాదీవి ఫ్రాంకోసేనలాక్రమించుకొనుట అంత ముఖ్యమైనది.

స్పెయిను యుద్ధము అంతమగుటకు వచ్చినట్లు యెంచుచున్నారు. ఇప్పటి నెగ్రిను, సీగు డెవాయోఫ్రాంసుకు పోయినప్పటికి [illegible] పెల్లడించిరి. తుదివరకు పోట్లాడెదనిరి. అయినను త్వరలోనే తుదముట్టవచ్చును. వెలెన్సియా, మాడ్రిడుపట్టణము లందు నేమనబిస్తునేనలేవిజయముగాంచుచున్నవి. ఫ్రాంకోవిజయమును, ప్రభువును, ఫ్రాంసుదేశములే గాక అమెరికా గూడ త్వరలోనే యంగీకరింపవచ్చును. ఇటలీసేనలు స్పెయినువిడిచి పోవలెననే నిర్బంధమును పెట్టుటలేదు. మైనార్కా ప్రతిఘటనములేకుండ ఫ్రాంకోహస్తగతమగుననుటల బ్రిటను సాయపడుటయు, మెజార్కాలోని ఇటలీసైన్యము యెట్టి అడ్డును బెట్టరాదన్నప్పటికి బాంబులవేయగా దానిపై ఫ్రాంకోయే ఇటలీప్రభుత్వమును సమాధాన మడుగుటయు, డాక్టరు నెగ్రెను స్పెయిను దేశమున మరియొక దేశస్థుడు వచ్చి పరిపాలన జేయకుండ చూచుటయే తమ సంకల్పమనియు జెప్పెడి మాటలనుజూడ, ఫ్రాంకోను ఇటలీనుండి వేరుపడునటుల జేయుటకు బ్రిటను ఫ్రాంసులు సంపూర్ణముగు ప్రయత్నములను జేసెనా యనిపించుచున్నది. స్పెయినులో రిపబ్లికను ప్రభుత్వము స్థిరపడే ధోరణిపోయినది. ఫ్రాంకో సర్వాధిపతిగా శాసనములు గూడ చేయ మొదలిడెను. మైనార్కా ఆక్రమణతో ఫ్రాంకో విజయాంగీకారముతో మెడిటరేనియను రక్షణము గావించుకొనుటకు బ్రిటను ప్రయత్నము లెంతవరకు సార్థకమగునో చూడవలెను. ఫ్రాంకో తనకింతవరకు సాయముజేసిన ఇటలీ జర్మనీలను విడనాడునా? అట్లే జరిగినయెడల ఇటలీ జర్మనీ లూరుకొనునా? ఊరుకొనవనియు ఆ దేశపు పత్రికల విమర్శలను బట్టియు ఫ్రాంసు, ఇటలీ, అమెరికా, ఆస్ట్రేలియాల యుద్ధప్రయత్నముల బట్టియు మహాయుద్ధము రానున్నదనియు చెప్పకతప్పదు. దీనికంతకును బాధ్యత ఇటలీ జర్మనీలదే యని మాత్రము స్పష్టము కాగలదు.

జపాను హైనానుదీవి నాక్రమించి ఫ్రాంసు ఇండో-చైనా వ్యాపారమున కెక్కడ భంగము కలుగజేయునో యని అభిప్రేతప్రమును బంపెను. ఫ్రాంసు బాయాబారి జపాను మంత్రి నేశాక్రమణకాంక్షతో నాక్రమించలేదని చెప్పగా, సంతృప్తిజెంది వెడలినటుల తెలియుచున్నది. కాని చైనా నీసరిహద్దున బంధించుట బర్మాలో వేయుచున్న రోడ్డుకు పోటీగా నననచ్చును. ఎటులైనను సింగపూరు- హాంకాంగు మార్గమున జేరి నౌకాశ్రయము నాదీనియందు స్థాపించుకొనుట ముందు బర్మాకు దెబ్బ కాదా యని అప్పుడే కామన్సుసభలో ప్రశ్న వచ్చెను. ఇంకను ఆ విషయమై ఆలోచించనట్లు ప్రత్యుత్తర మీయబడెను. అయినను యీ ఆక్రమణ యొక్క ఫలితములను బ్రిటను, అమెరికా, ఫ్రాంసు మూడు దేశములును కనిపెట్టియున్నవి. ఏదో జరిగేవరకును వేచియుండక సాధ్యమైనంత త్వరలో అక్కడనుండి జపానుసేనలు పోవునటుల జేసిన, మంచిది. భారతదేశముపై జపాను పడునని భయపెట్టువారి కిప్పుడు హైనాను ఆక్రమణతో మంచిసందు దొరికినది. కాని అట్టిభయమేమియు నుండదనియే మా నమ్మకము. ఏదైనను జపాను హైనాను ఆక్రమణయు, మైనార్కాను ఫ్రాంకోసేనలు ఆక్రమించుటయు వానిపై ప్రతిఘటనమును జూడ రోం, బెర్లిను జపానుమైత్రి దృఢమగుచున్నటుల జెప్పుట కెక్కువ ప్రమాణము గాన్పించుచున్నది. వీనిఫలితము లేవిధముగనుండునో చూడవలసియున్నది.

శ్రీ సుభాసుబోసు గ్రంథము

నిషేధము తొలగింపబడుట

భారతశాసనసభలో ప్రశ్నకు-సమాధానము

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:— నేను భారత శాసనసభలో శ్రీ మోహన్లాల్ సక్సేనా గారి ప్రశ్నకు హోం మెంబరు సమాధానము చెప్పుచు శ్రీ సుభాసుచంద్రబోసుగారి గ్రంథము నీ భారతదేశమునకు రాకుండా నిషేధించిన ప్రకటనమును రద్దుచేయుటకు భారతప్రభుత్వమువారు తీర్మానించుకొన్నటుల జెప్పిరి. ఇదియుమై సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువారు వ్రాసినట్లును హోం మెంబరు చెప్పెను.

(యు. ప్రె.)

కాశీలో ప్రజాపాలనము

మహారాజు ప్రకటన

భారతపురాతన సంప్రదాయముల ప్రశంస

గ్రామపంచాయతుల నిర్మాణము

డాక్టరు సచ్చిదానంద సిన్హాగారి అధ్యక్షత నొకకమిటీ నియమించుట

పండిత జవహర్లాలు కృషి ఫలించుట

లక్నో, ఫిబ్రవరి 14 —

"నా సంస్థానప్రజలు న్యాయంగా కావలెనని కోరుచున్న కోర్కెలను నేను అనవసరంగా ఆలస్యంచేసే ఉద్దేశం నాకు లేదు"

అనుచు కాశీమహారాజుగారు నిన్న ఉదయం సంస్థానమంతటను జిల్లా అధికారులకు పట్టణ కమిటీలకు ముఖ్యులకు తమప్రకటన నందజేసిరి. మహారాజుగారికి శరీర మస్వస్థతగా నున్నందున దర్బారుజరుప వీలులేకపోయెను. ఆ ప్రకటనలో సంస్థానధనవ్యయ దభివృద్ధిమార్గముల నాలోచించుటకు డాక్టరు సచ్చిదానంద సిన్హాగారి అధ్యక్షత నొకకమిటీ నియమింపబడునని తెలుపబడెను. ఆ కమిటీ యీక్రింది విషయముల నాలోచింపవలె:-

(1) సక్రమంగా ఒక అసెంబ్లీని యేర్పరచి అందులో నాబారులకు ప్రాతినిధ్యం ఉండేటట్లు చేయవలెను. వారు స్వతంత్రంగా ప్రజాక్షేమంగూర్చి సంస్థానం మంచినిగూర్చి తమ అభిప్రాయాలను చెప్పగల హక్కుగల్గియుండుట.

(2) ప్రజా సంబంధములను విషయములందు ప్రశ్నలడిగి తెలుసుకొనుట.

(3) మంత్రివర్గ నిర్మాణ ప్రయోజనములు.

(4) సంస్థాన ఆర్థిక ధనమూలముల అభివృద్ధి మార్గములు.

ఈకమిటీ మార్చి మొదటివారంలో సమావేశమై త్వరలోనే ఒకనివేదికను సమర్పించును తరువాత చెంబనీ క్రొత్త ప్రభుత్వవిధానము ప్రకటింపబడును.

పండిత జవహర్లాలుగారు కిందటి శుక్రవారం బాధ్యతాయుత ప్రభుత్వంకోసం సత్యాగ్రహం ప్రారంభించబోతుంటే వాకిటనుపోయి మహారాజుగారు ప్రకటనము చేయబోతున్నారు సత్యాగ్రహంవద్దని ఆపినవిషయం పాఠకులకు జ్ఞాపకముండియుండవచ్చు.

మహారాజు ప్రకటన

కాశి, ఫిబ్రవరి 14:— కాశిమహారాజుగారు ఆసంస్థానంలో ప్రభుత్వ సంస్కరణములగూర్చి యీక్రింది ప్రకటనజేసిరి:-

"నా సంస్థానప్రజలకు ప్రేమపూర్వకంగా చెప్పేదేమంటే, రాజుకు ప్రజలకు ఉండే సంబంధముల నెవ్వరును తెంపలేరు. వారలను భగవంతుడే సమకూర్చెను. ఎవ్వరును వారలను వేరుచేయలేరు. మనదేశంలో పురాతనంనుంచి రాజు ప్రజలు కలిసి ఉన్నారు. ఈ మహాపవిత్రస్థలమందు, పురాతన హిందూ విజ్ఞానసాంప్రదాయములకు పుట్టినిల్లయిన యీ కాశీపట్టణమున రాజు ప్రజలు కలసియుండిరని వేరుగ చెప్ప నక్కర లేదు.

'ప్రజా' అనేపదమున కర్థమునుజెప్పెదను. ప్రజా అనగా పాలింపబడేపౌరులే కాకుండ సంతానమనికూడా అర్థమున్నది. అందుచేత తండ్రి పిల్లలసౌఖ్యము నేవిధంగా కోరునో పాలకుడును పౌరులక్షేమమునుకోరును. పౌరుల సౌఖ్యమే రాజుసౌఖ్యము, ప్రజలు సౌఖ్యముగ లేరన్న రాజునులేనట్లే. అందుచేత నేను నా ప్రజల సౌఖ్యమునే జూచుచున్నాను. నేను సౌఖ్యమునుమనభవించితిని. నావృద్ధాప్యమున మీ సౌఖ్యమునుగూర్చి సమకూర్చవలెనే నాఆశ.

మనగ్రామజీవితము స్వాతంత్ర్యమీదనే ఆధారపడియున్నదని చెప్పెదరు. గ్రామపంచాయతులమీదనే మన హిందూ ధర్మమాధారపడియున్నది నేను మా తండ్రిగారి తరువాత రాజ్యమునకువచ్చినప్పటినుంచి మీ క్షేమమునకు చేయగలంత చేసితిని. ప్రస్తుతి భావములనుబట్టి మార్పులవసరమైనయెడల వానిని చేయుటకు సిద్ధముగనున్నాను. అయితే భవిష్యత్తునందు రాజకీయపునర్నిర్మాణమున మన పూర్వులు గ్రామసంఘ నిర్మాణమున నెట్టిపద్ధతులను అవలంబించిరో వానినే అవలంబించవలెను. గ్రామపంచాయతుల నామాలనుగా పెట్టుకొని పనిచేసినయెడల పూర్వపుపద్ధతుల ననుసరించినట్లే. అదియే యీకాలమునకును సరిపోవును.

ఒరిస్సా కాంగ్రెసు: సంస్థానములు

పార్లమెంటరీకమిటీ సమావేశ నిర్ణయము

మంత్రివర్గ వైఖరిని బలపరచుట

త్వరలోనే క్లిష్టపరిస్థితి రావచ్చును

కటక్, ఫిబ్రవరి 14:— ఒరిస్సా కాంగ్రెసు పార్లమెంటరీపార్టి మర్నాటిరాత్రి సమావేశమైనది. సంస్థానాల గూర్చి కాంగ్రెసు వైఖరి యేవిధంగా ఉండవలెనో పరిశీలించి తమ అభిప్రాయమును దెలిపిరి. మంత్రులు వహించుచున్న వైఖరిని అంతా బలపరచినట్లు తెలుస్తుంది. రాష్ట్ర యేదోనిర్ణయానికి వచ్చినటు తెలియును. కాని అది నిశ్చయంగా ఉంది.

అయినప్పటికి మంత్రివర్గ సంస్థానాల్లో ప్రజలు ప్రాథమిక స్వాతంత్ర్యములకై పోరాడుచుండుటచేత సామరస్యతితో ఉండవలెనే పార్టీ ఒప్పుకున్నట్లుగా అసోసియేటెడ్ ప్రెస్సు తెలియచున్నది.

కొంతకాలంకింద ఒరిస్సా సంస్థానాల విషయంలో గవర్నరుగను మంత్రులకు గల భేదాభిప్రాయాలున్నే ఆశ కనిపించెను. ఇప్పుడుండే పరిస్థితులుచూస్తే క్లిష్టత్వం త్వరలోనే రావచ్చునని నిపిస్తుంది.

ప్రక్కనున్న సంస్థానాలలో మంత్రిప్రభుత్వం ఉండవలెనని బరిస్సా మంత్రివర్గం కోరుచున్నట్లు నమ్మకంగా తెలుస్తుంది. మంత్రిప్రభుత్వం యేర్పడ్డతర్వాత పాలకులు పాలితులు యిష్టప్రకారం రాజ్యాతీతప్రభుత్వాన్ని నిర్ణయించుకోవచ్చు ననుచున్నారు.

ఫిబ్రవరి 16 వ తేదీని కటకంలో సంస్థానాలకు సంబంధించిన నాయకులతో పొలిటికలు డిపార్టుమెంటు ఉద్యోగులు సంప్రతించిన తరువాత యేవిధంగా పరిణమిస్తుందో తెలుస్తుంది ఆ ఆఫీసర్లు కలకత్తా సంస్థానాదీసుల సభకు పోయి వస్తారు. (అ ప్రె)

నూలుమిల్లు కూలీల సత్యాగ్రహం

స్త్రీలు పాల్గొనుట

హింగనఘాటు, ఫిబ్రవరి 14 — హింగనాఘాటు బట్టలమిల్లు కూలీ సత్యాగ్రహులు మూడవజట్టు నేడు అరెస్టయ్యెను అంతా స్త్రీలే.

మొదటిజట్టుకు ఒక్కొక్కరికి 15రోజులు శిక్ష విధింపబడెను. రెండుజట్లును మేజస్ట్రేటు వద్ద విచారణకు పెట్టిరి. ఇంతవరకు సత్యాగ్రహం శాంతముగ జరుగుచున్నది. (అ. ప్రె)

బాంబు ప్రేలుట

పోలీసుబంట్రోతుకు గాయములు

రంగూను, ఫిబ్రవరి 18: — పోలీసుకోర్టుభవనము పైమిద్దెరుంపి స్థానికముగా తయారైనయొకబాంబు మధ్యాహ్న 1-30 గం॥ క్రిందపడి ప్రేలెను. పోలీసుబందీభానాఎదురుగా యది ప్రేలెను. దానివలన పోలీసుబంట్రోతుకు గాయములగలిగెను. గత మూడునెలలలో యిట్టి సంఘటనము జరుగుట కిది రెండవపర్యాయము. మొదటిది గతశనివారమున నొకసినిమాభవనమందు జరిగెను. నేడు యీబాంబుప్రేలుటకు సుంగుగనే కోర్టుభవనముయొక్క పైమిద్దెలో జరుగుచుండిన సెనేటుసభ అప్పటికే ముగిసెను. (అ ప్రె)

గయాకిసాన్ నాయకునికి శిక్ష

జైలులో తీర్పు చెప్పబడుట

గయా, ఫిబ్రవరి 18 — కిసాన్ నాయకుడగు పండిత జగన్నాథశర్మగారికి నేడు డిప్యుటీమేజస్ట్రేటు శ్రీనందకిశోరు గారిచే 6 నెలల కఠినశిక్ష విధింపబడెను తీర్పునినుటకై అనేకమంది రైతులు, కాంగ్రెసు కార్మిక పతాకములతో కోర్టుభవనమందు గుమిగూడియుండిరి. కాని తీర్పు జైలులోపల చెప్పబడెను. పండితశర్మగారు గతజనవరినెలలో పూదిమిల్లు సమ్మెసందర్భమున అల్లరిజరిగినప్పుడు అరెస్టు చేయబడిరి. (అ ప్రె)

బొంబయి బడ్జెటు

2846 వేలు లోటు

బొంబయి, ఫిబ్రవరి 14 — నేడు బొంబాయి అసెంబ్లీలో ఫైనాన్సుమంత్రి శ్రీ మొరార్జీదేశాయిగారు 1939-40 బడ్జెటును ప్రవేశపెట్టిరి

ఆదాయం	125517 వేలును
ఖర్చు	128363 వేలును
లోటు	2846 వేలును

ఉండునని అంచనావేయబడెను బొంబాయి పన్నులలోనుండి కొన్నిప్రక్కలను మన్నాయిపేటం ప్రవేశపెట్టబడును. (అ ప్రె.)

'యుద్ధంవస్తే 1939సం॥లో రావాలి'

—ఫ్రెంచి మంత్రి

స్పెయినులో ఫ్రాన్సు యింగ్లాండుల తంత్రములు సాగవు

ఫ్రాంకో సేనాని తుదవరకుపోరాడును- ఫ్రాంకో అమలుపరచిన దండనాస్మృతి

మాడ్రిడునగరముపై బాంబులు, ఫిరంగిగుండ్లు

సాలమాంకా, ఫిబ్రవరి 15:— ఫ్రాంకోపక్ష విమానములు కార్టజీనాపై బాంబులు వేయునప్పుడు ప్రభుత్వపక్షపు యుద్ధనావపై బాంబువేసెను

మాడ్రిడు, ఫిబ్రవరి 13:— గత ఆదివారంనాడు ఫ్రాంకోపక్షము వారు ఫిరంగులను బారుచేసి ముట్టడించిరి. అరగంట సేపు ఫిరంగులను కాల్చిరి ఆలికాంటిమీదను వెలెన్షియామీదను, సదరు రెండుపట్టణాలకు నుగ్యనున్న జటీవా టైలుస్టేషనుమీదను జటీవా పట్టణముమీదను, ఆల్కాయిమీదను ఫ్రాంకో విమానములు బాంబులువేసెను.

వలెన్షియా జటీవావద్ద 100 మంది మరణించిరి. ఆలికాంటివద్ద 35 మంది గాయపడిరి. 20 మంది మరణించిరి. మాడ్రిడునగరంలో 16 మంది మరణించిరి 23 మంది గాయపడిరి. 120 ఫిరంగి గుండ్లు మాడ్రిడుపై కాల్పబడెను. ఈమాడ్రిడు ముట్టడివల్లను పైజెప్పిన విమానముల దాడివల్లను 164 మంది మరణించిరి 143 గాయపడిరి.

పెర్పిగ్నాను, ఫిబ్రవరి 13:— కాటలోనియాలో పోరాటము సాగుచునే యున్నది. రిపబ్లికను ప్రభుత్వసైనికులు 15,000 మంది కొండబర్డాను కనుమలలో పోరాడుచున్నారు. వెనకన్నా పటాలములు పోరాడుచుండగా ముందున్న సైనికులు ఫ్రాన్సులోనికి పోవుచున్నారు. వారిపోవుచున్నవారు కొండలలో నుండి పోవలసియుండిరి ఒక యైత్తయిన కొండమీదుగా రోడ్డులకలదు. వారి మోటారులారీలను ఆకొండశిఖరంవరకు ఆరోడ్డుమీద తీసికొనిపోవుచున్నారు వారిమోటారులారీలను ఫ్రాన్సులోనికి తీసికొనిరాకూడదని ఆజ్ఞాపింపబడి యుండుటవల ఆమోటారులారీలను ఆకొండమీదనుండి క్రిందకు పనిద్రోయుచున్నారు. కొండక్రింద ఆ లారీలు విరిగి కుప్పతిప్పలుగా పడియున్నవి.

ఫ్రాంకో ప్రభుత్వాన్ని ఫ్రెంచివారంగీకరించెదరా?

హేగ్, ఫిబ్రవరి 13:— ఫ్రాంకోప్రభుత్వమును ఫ్రెంచివారును బ్రిటిష్‌వారును ఆమోదించినయెడల హాలండు కూడ ఆమోదించుననిహాలండులో చెప్పకొనుచున్నారు.

ప్యారిసు, ఫిబ్రవరి 13:— స్పెయినులో ఫ్రాంకోప్రభుత్వమే సరియైన ప్రభుత్వ మనియు ఫ్రెంచిప్రభుత్వం అంగీకరింపవలెనా? అక్కరలేదా? ఆవిషయమై ఆలోచించుటకు రేపు ఫ్రెంచిప్రభుత్వపు మంత్రివర్గం సమావేశమయి నిర్ణయించును. ఫ్రాంకోతో కలిసి మరొకమారు మాటలాడుటకయి ఫ్రెంచిప్రభుత్వ ప్రతినిధిగా చెవార్డును మరొకమారు బర్గాసుకు పంపెదరు.

వెనరతు నిర్ణయములేకుండా ఫ్రాంకోప్రభుత్వమును అంగీకరించుట కూడదని ఫ్రాన్సులోని ప్రభుత్వ ప్రతికూలపక్షమువారు వాదించుచున్నారు. ఆరీతిగా చేవరతుగా అంగీకరించేయెడల, ఫ్రాన్సులోకూడ ఫ్రాంకోయొక్క రాయబారినే ఉండనీయవలెను. నెగ్రెనుప్రభుత్వ రాయబారిని పంపివేయవలెను. మాడ్రిడునగరంలోని ప్రాతి స్పెయినుప్రభుత్వంతో సంబంధం ఫ్రాన్సువదలు కోవలెను. మాడ్రిడు ప్రభుత్వంయొక్క వెండి బంగారంనిధి ఫ్రాన్సుప్రభుత్వపు వశమందు భద్రముగా దాచుకొనబడెను. ఆ వెండిబంగారపు నిధిని ఫ్రాన్సు ప్రభుత్వివారు ఫ్రాంకోకు వశపరచవలసి వచ్చును. ఆ వెండి బంగారములను జర్మనీకిన్ని, ఇటలీకిన్ని ఫ్రాంకో చెల్లించగలదు. తనకు యుద్ధపుఖర్చుకొరకయి జర్మనీయున్ను, ఇటలీయున్ను అప్పు యిచ్చినందువలన సదరు ఋణతీర్మానమునకై ఆ వెండి బంగారములు జర్మనీకి, ఇటలీకి ఇచ్చివేయవలును. అదిన్నిగాక ఫ్రాంకోను ఎదిరించి పోరాడిన స్పెయినుప్రభుత్వ సైనికులు ఫ్రాన్సులో శరణుజొచ్చి యున్నారు. వారందరును నిర్బంధప్రవాసులవలె ఫ్రాన్సులో నున్నారు. వీరి నందరిని ఫ్రాంకో కు తిరిగి ఒప్పజెప్పవలెనా యను విషయము క్లిష్టసమస్యగా నున్నది.

జర్మనీలోని పత్రికల వ్యాఖ్యలు

బర్లిను, ఫిబ్రవరి 13:— స్పెయినులో ఫ్రాంకోపక్షము జయము పొందుటకు జర్మనీయున్ను, ఇటలీయున్ను సహాయము చేసియుండెను. స్పెయిను యుద్ధమునందు ఫ్రాంకోపక్షమునకు కలిగిన విజయమువల్ల ఇటలీయున్ను, జర్మనీయున్ను ఆవిజయ లాభములను పొందకుండునట్లుగాను, ఆవిజయ లాభములను తామే పొందగల్గుటకును ఇంగ్లండున్ను ఫ్రాన్సున్ను యత్నించుచున్నది ఈ కుతంత్రప్రయత్నము లెంతమాత్రమును సాగనేరవు అని జర్మను పత్రికలు వ్రాయుచున్నవి.

ఫ్రాంకో సేనాని హిట్లరుకు తెలియజేసిన విషయములు

బర్లిను, ఫిబ్రవరి 13:— ఫ్రాంకోసేనాని తాను యుద్ధమును తుదముట్టేవరకుసాగించెదననియు, యుద్ధమిక సాగింపవలసిన అవసరములేకుండా ఇంతటితో ఫ్రాంకో సంపూర్ణ విజయమును లభింపజేసికొనుటకు తాను మ్యూనర్తిత్వము వహించి రాయబారులు పంపెదమనియు ఇంగ్లండున్ను ఫ్రాన్సున్ను చెప్పుచున్నది. కాని, బోల్షెవిక్కులను సామ్యవాదులను పూర్తిగా అణగద్రొక్కుటయేనా సంకల్పము అని ఫ్రాంకోసేనాని హిట్లరుకు తెలియచేసినట్లుగా జర్మనీలోని రాజకీయవేత్తలు చెప్పుచున్నారు.

బ్రిటిష్ పార్లమెంటులో చేంబర్లేను చెప్పిన విషయములు

లండను, ఫిబ్రవరి 13:— "స్పెయినులో ప్రాతప్రభుత్వం కొనఊపిరితో ఉన్నంతకాలము ఫ్రాంకో ప్రభుత్వమును బ్రిటిష్ ప్రభుత్వమువారు అంగీకరింపక యుందుమని అభయహస్తము నొసంగవలెను."అను జరూరు తీర్మానమును బ్రిటిష్ పార్లమెంటులో కామన్సుసభలో హెండర్సనుగారు ప్రతిపాదింపగోరిరి. కాని కామన్సు సభాధ్యక్షుడు ఆతీర్మానమును ప్రతిపాదించుటకు అనుమతి నీయలేదు. ఈ విషయములో చేంబర్లేనుగారిట్లు చెప్పిరి.

బ్రిటిషుప్రభుత్వముతో యీవిషయమై సంప్రతించుచున్నారు.

ప్రశ్న:— ఫ్రాంకో ప్రభుత్వమును బ్రిటిషువారు అంగీకరించుటకు నిశ్చయించుటకు పూర్వం పార్లమెంటుసభ్యులతో సంప్రతించెదమని వాగ్దానము చేసెదరా?

చేంబర్లేనుగారు:— ఆవిషయంలో బ్రిటిషు మంత్రివర్గమే యావత్తు జవాబుదారీని వహించి వ్యవహరింపవలసియున్నది.

ప్రశ్న:—ఫ్రాంకో యొక్క ప్రతినిధియగు సైనికాధికారిని(డివాన్నయిరు)అను బ్రిటిషుయుద్ధనావపై నెక్కించుకొని ఫ్రాంకో సేనలు ఆక్రమించుకొనుచుండిన మైనార్కుదీవికి తీసికొని పోవుట యెట్లు సంభవించెను? ఎందుకు సంభవించెను?

చేంబర్లేనుగారు:— పాల్మాలేవులోని స్థానికాధికారులు కోరినందువల్ల సదరు సైనికోద్యోగిని బ్రిటిషు యుద్ధనావపై మైనార్కుకు తీసికొనిపోవడమైనది. ఈ పనిని జరుపుటకు మునుపు ఫ్రాంకోతోగాని స్పెయిను ప్రభుత్వపక్షాధికారులతోగాని బ్రిటిషువారు సంప్రతించియుండలేదు. పాల్మాలోని స్థానికాధికారులుమాత్రం ఫ్రాంకోతో మాట్లాడారు. సంప్రతించుచున్నప్పటికిని, బ్రిటిష్‌వారుమాత్రం సంప్రతించలేదు. ఈ విధంగా సదరు సైనికాధికారిని తీసికొనిపోవుచుండిన విషయమును ఫ్రెంచిప్రభుత్వమువారికి బ్రిటిషువారు ఎప్పటికప్పుడు తెలియజేయుచునే యుండిరి. సదరు బ్రిటిషుయుద్ధనావ మైనార్కాదీవినుండి తిరిగివచ్చునప్పుడు మైనార్కాదీవిలో నుండుటకు భయపడుచుండిన స్పెయినుదేశీయులను 450 మంది ఆ నావమీద ఎక్కించుకొని రాబడిరి. మైనార్కాదీవికి "డెవాన్నయరు" నావ చేరినప్పుడు విమానము పైనుండి బాంబులను వేసెను. ఈ విషయమై అధిక్షేపించుచు ఫ్రాంకో సేనానికి బ్రిటిషు ప్రభుత్వం తెలియజేసెను. ఫ్రాంకోతరఫున ఉన్నటువంటి ఇటాలియను విమానములే యీ బాంబులనువేసెను. ఫ్రాంకో యొక్క ఉత్తరువులను ఉల్లంఘించును సదరు ఇటాలియను విమానములు ఆ నావపై బాంబులను వేసెనని పాల్మాలోని ఫ్రాంకోపక్షపు ఉన్నత సైనికోద్యోగి అధికారరీత్యాచేసిన ప్రకటనను తింతివార్తగా అచటనున్న బ్రిటిష్ రాయబారి చేంబర్లెనుగారికి పంపెను. చేంబర్లెనుగారు ఆ తంతివార్తను కామన్సుసభలో చదివిరి.

రోము, ఫిబ్రవరి 13:— "డివాన్నయరు" అనబడు బ్రిటిష్ యుద్ధనావ మీద ఇటాలియను విమానములు బాంబులను వేయుట చాలా అక్రమమని గర్హించుచు ఫ్రాంకోసేనాని ఇటలీ ప్రభుత్వమునకు వ్రాసెను కాని యీ వార్త ఎంతవరకు నిజమో నిశ్చయముగా తెలియుట లేదు. ఈ విషయమై ఇటలీ విదేశాంగమంత్రియగు కౌంటానో గారితో ఇటలీలో నున్న బ్రిటిష్ రాయబారియగు పెర్సుప్రభువు నేడు కలిసికొని మాట్లాడును.

స్పెయిను శరణార్థులకు బ్రిటిష్ సహాయం

లండను, ఫిబ్రవరి 13:— స్పెయినునుండి ఫ్రాన్సుకు శరణార్థులై వచ్చిన స్పెయిను దేశీయులకు సహాయము చేయుటకై ఒక అంతర్జాతీయ కమిటీ ఏర్పడియున్నది. ఈ కమిటీకి యింతవరకును బ్రిటిష్‌వారు 60 వేల పౌనులను దానముచేసిరి. నుంకొక 40 వేల పౌనులను 31-3-39 తేదీ నాటికి సహాయము చేయనున్నారు. శరణార్థులైన వారి బిడ్డలకు సహాయము చేయు నిమిత్తమై యీ ద్రవ్యం ముఖ్యంగా వినియోగింపబడుట కొరకుద్దేశింపబడినది. వెనకకి 1 లక్ష పౌనులను బ్రిటిషువారు దానముచేసిరి.అనిబట్లరుగారు నేడు కామన్సుసభలో అడుగబడిన యొకప్రశ్నకు సమాధానంగాచెప్పిరి.

ఫ్రాంకో అమలుపరచిన దండనాస్మృతి

బర్గాసు, ఫిబ్రవరి 13:— ఫ్రాంకోపక్షమును ఓడించుటకై కుట్రలను పన్నినవారందరిని దండించుటకై ఫ్రాంకోసేనాని మొదట దండనాస్మృతిని అమలుపరచెను. ఈ చట్టములో 89 సెక్షనులకలవు. 1-10-34 తేదీ నుదలు 18-7-36 తేదీవరకును జరిగిన మధ్యకాలములో స్పెయినులో ఫ్రాంకోపక్షమునకు ప్రతికూలంగా పనిచేసినవారును తదాదిగా నేటివరకును ఫ్రాంకోకుప్రతికూలంగా ప్రత్యక్షంగాని పరోక్షంగాని వ్యవహరించుచున్న వారందరును దండించబడుదురు. వారికి ఖైదు శిక్షలు 3 నూసాలువెండలు 15 సం॥ వరకును విధింపబడును. కొందరియొక్క ఆస్తులు సర్కారు దాఖలుచేయబడును. కొందరికి స్పెయినుదేశంలో పౌరహక్కులు లేకుండాచేయబడును. మన్నించి జరిమానాలుకూడ విధింపబడును. 1936 సం॥ ఫిబ్రవరి అనంతరం జరిగిన ఎన్నికలలో ప్రజాపక్షంతాలూకు సంఘములన్నియును అక్రమసంఘములుగా నిర్ణయింపబడెను. అట్టి సంఘములలో చేరినవారి ఆస్తులన్నియు తీసికోబడును. వారి ఆస్తులు ఫ్రాంకో ప్రభుత్వవశమగును.

కాని, కార్మికసంఘములలో చేరిన కార్మికులకు యీ సెక్షను వర్తింపదు. ఫ్రీమేసన్లుకూడా శిక్షింపబడుదురు. అట్టి ఫ్రీమేసన్లు 18-7-38 తేదీకి పూర్వం ఆ సంఘములోనుండి తొలగింపబడినచో శిక్షింపబడరు. కొందరిని స్పెయిను నుండి బహిష్కరించుట జరుగును. అట్టివారిని ఉత్తరాఫ్రికాలోని కాలనీలలోనికి పంపి 6 మాసములు మొదలు 15 సం॥ వరకు దేశాంతరవాస శిక్షవిధింపబడును.

యుద్ధంవస్తే యీ సంవత్సరమే రావలెను

ప్యారిసు, ఫిబ్రవరి 13:— ఫ్రాన్సులోని న్యాయశాఖా మంత్రియగు ఫ్రోవార్టుగారిట్లు వ్రాయుచున్నారు:—

యూరోపు ఖండంయొక్క ఉత్తరభాగ యీ సంవత్సరం నిర్ణయం కావలెను. ఇది చాలా విషమ సంవత్సరం. స్థిరమైన శాంతి ప్రతిపాదనమో, భయంకరమైన యుద్ధమో యీ సంవత్సరమే ప్రారంభము కావలెను. ప్రజాస్వామ్య రాజ్యాలకు న్యూనత ఎంతకాలం ఉండగలదు? ఈ న్యూనతకు ఇదియే కడపటి సంవత్సరం. ఫ్రాన్సులోని యావత్తు అంగబలమును అర్థబలమును సమకూర్చవలెను. మహాసంగ్రామమును ఉపక్రమించే యెడల ఆ సంగ్రామముయొక్క జయాపజయములు ఎంతటి అనిశ్చయములో మన్నులోనీయున్ను హిట్లరున్ను గ్రహించిన యెడల, ఇంతటి ప్రమాదకరమైన సంగ్రామంలోనికి వారు సాహసింపకుదురు.

లా-ఆర్జరు అను ఫ్రెంచి పత్రిక యిట్లు వ్రాసెను:—

ఏగోజునపిడుగువచ్చి మీదపడునో చెప్పజాలము. మార్చినెలవాటికి జర్మనీలో 6లక్షలమంది సైనికులు యుద్ధమునకు సమకూర్చబడుచున్నారు.

ఇటలీ నుండి వచ్చెడి వార్తలు చాలా అశుభకరముగా నున్నవి. ఏమైనప్పటికిని ఫ్రాన్సు వెంటనే ప్రతిక్రియలకు గడంగవలెను. వార్తా ఒక్కొక్కటి ఎత్తు వేస్తే ఫ్రాన్సు అందుకు తగినట్లుగా మరొక ఎత్తు వేయుచుండవలెను. (రూటరు)

హైనానుదీవిని జపాను ఎందుకు ఆక్రమించెను?

ఫ్రెంచి రాయబారి విన్నపము

చైనా-బర్మా రహదారి రాకపోకలు

టోకియో, ఫిబ్రవరి 13:— హైనానుదీవిలో జపానుసేనలు ఎందుకు ప్రవేశించినవి - అని జపానులో నున్న ఫ్రెంచి రాయబారి జపాను విదేశాంగమంత్రిని అడిగెను. 40 నిమిషములు మాట్లాడెను.

జపానువారు చేయుచున్న యుద్ధతంత్రములకు హైనానుదీవిని జపానుసేనలు ఆక్రమించినవి. ఆయుద్ధతంత్రావధరము ఉన్నంతకాలము వరకే జపానుసేనలు అచట ఉండును.

ఈ సమాధానమునకు ఫ్రెంచి రాయబారి సంతృప్తుడై వెడలిపోయెను. హైనానుదీవిమీద జపానుసేనలు దండెత్తిపోవుటవల్ల ఆదీవిలోని 250 మంది చైనావారు మరణించిరి, జపానుపక్షమున ముగ్గురు మరణించిరి. ఇద్దరు గాయపడిరి. జపానువారు కౌంటనునగరమును ఆక్రమించినవెంటనే ఆ దీవిలోని చైనావారి మూలబలము చైనాకు పారిపోయెను. అచట ఒక చిన్నపటాలముమాత్రం మిగిలియుండెను.

పెరలునదిలో నౌకలరహదారి నిరోధము

టోకియో, ఫిబ్రవరి 13:— పెరలునదిలో యితరదేశాలవారి నౌక లేవియును తిరుగరాదని 3-2-39 తేదీని జపాను సైనికాధికారులు నిషేధించిరి. తిరిగి ఆనదిలో రహదారి సాగుటకు అవకాశ మొసంగబడెనను వార్త నిజము కాదు - అని జపాను అధికారులు ప్రకటించిరి.

లాంచోవద్ద విమానయుద్ధము

చుంకింగు, ఫిబ్రవరి 13:— లాంచోవద్ద ఆకాశంలో విమానములయుద్ధం జరిగెను. చుంగ్వినుమీద బాంబులను వేసినప్పిమ్మట, 9 జపాను విమానములు లాంచోవద్దకు వెళ్లెను. అచట చైనావారి విమానములు వానిని ఎదిరించి వెంటాడెను. అప్పుడు జపాను విమానములు టాహంగుహూనుమీద బాంబులను వేసి లాంచోకు తూర్పుగా ఎగిరి వెళ్లెను. మరొక 12 జపాను విమానములువచ్చి చైనా విమానముతో లాంచోవద్ద పోరాడెను. ఈజపాను విమానములు లాంచోమీద 81 బాంబులనువేసెను.

చైనాకు బర్మాకు రహదారి సౌకర్యములు

లండను, ఫిబ్రవరి 13:— కామన్సుసభలో అడిగిన ప్రశ్నకు కర్నలు మూరుహెడ్‌గారిట్లు జవాబు చెప్పిరి.

లాషియోనుండి కున్మింగువరకు క్రొత్తమార్గం బర్మానుండి చైనాకు ఏర్పరుపబడెను. ఈరస్తా భాగం బర్మాలోనే యున్నది. ఈరస్తా ఎండకాలంలోమాత్రం రహదారికి యోగ్యంగా ఉంటుంది.

భామోనుండి టెంగ్యూహెవరకు మరొక రస్తా కలదు. బర్మానుండి కున్మింగువరకు విమానముల రహదారిని సాగించుటకు చైనా గవర్నమెంటుతో పరస్పర మరతు ఏర్పాట్లు ఇటీవల చేయబడెను. ఈవిమానముల సర్వీసును ఆరంభించుటకు ఆలోచన జరుగుచున్నది.

(రూటరు)

యూదులకు పాలస్తీనా జన్మస్థానము

ఇతర రాజ్యాలలో యూదులకు నివాస సౌకర్యములు

అరబ్బుల ఉభయపార్టీలు కలిసి సమావేశమగును

లండను, ఫిబ్రవరి 13:— లండనులో జరుగుచున్న పాలస్తీనాసభలో అరబ్బులతాలూకు రెండు పార్టీలకును సామరస్యమును కలుగజేయుటకు నూరీపాషాగారే ఎక్కువగా పాటుపడిరి.

డి ఫెన్సు పార్టీనాయకులగు రఘెజనషీబీగారు క్రమేణ స్వస్థతజెందుచున్నారు. పాలస్తీనా అరబ్బుల ప్రతినిధుల సమావేశమునకు హాజరు కాగలరు.

పాలస్తీనాసభ నేడు జరిగినది. మాక్డొనాల్డుగారు బట్లరుగారు అరబ్బులప్రతినిధులకు స్వాగతమొసంగిరి. పాలస్తీనాలో జరిగెడి సంక్షోభము వల్ల ఇరుసుబారుసు రాజ్యాలను ఆ సంక్షోభము ఎట్లు బాధించుచున్నదో నూరీపాషాగారు నేటిసభలో వివరించి చెప్పిరి.

యూదులతరఫు ప్రకటన

యూదీయ ప్రతినిధివర్గం తరఫున చేయబడిన ప్రకటనలో యూదులు స్వదేశమనేది లేకుండా అనేకదేశాలనుండి ఏరీతిగా తరిమివేయబడుచున్నారో వివరింపబడెను.

పాలస్తీనాలో ఇప్పుడున్న జనాభాలో మూడవవంతు యూదులుకలరు. పాలస్తీనాయొక్క ఆర్థికాభివృద్ధిలో మూడింట రెండువంతులు యూదుల మూలముగానే కలిగినదై యున్నది. పాలస్తీనాలో అరబ్బులకు పవిత్రక్షేత్రములున్నమాట నిజమేకాని బ్రిటిష్‌వారికికూడా పవిత్రక్షేత్రములవలెకలవు. అసలు అరబ్బులపవిత్రక్షేత్రములున్నచోను అది అరబ్బీజాతికి ఆదిమనివాసంగాని జాతీయజన్మస్థానంగానికాదు.

పాలస్తీనాలోనికి లక్షలకొలది యూదులు పోయి నివాస మొందుటకు అవకాశము కలదు. అంతమందిని రానిచ్చుటకు వీలులేదని వాదించే యెడల యెందరిని పాలస్తీనా భరింపగలదో అంతమందినైనను రానీయవచ్చును.గత 60 సం॥ల నుండియూ పాలస్తీనాను అభివృద్ధిలోనికి తెచ్చుటకై అచటి కృషి వాణిజ్యపరిశ్రమలను యూదులు వృద్ధిచేసిరి.

యూదులకు స్వదేశమనునది ప్రపంచములో యెక్కడనులేదు. కనుక పాలస్తీనాలోనైనను వారికి అట్టి ఆవాససౌకర్యమును కలుగజేయవలెను. ఇతరదేశాలలో కేవలము పరాక్రాంత జాతివారుగానుండక స్వదేశమనే అభిమానంతో పాలస్తీనా ఉండగోరుచున్నారు.

అరబ్బులపైన యూదులు తమ అధికారప్రాబల్యమును చలాయింపగోరుటలేదు. యూదులపైన అరబ్బులు సర్వాధికారులై యుండవలెనని యూదులుకోరజాలరు బ్రిటిషు మాండేటరీప్రభుత్వాధికారమే పాలస్తీనాలో సక్రమంగా చలాయింపబడవలెను.

పాలస్తీనాలో ప్రజాశాంతినెలకొల్పబడుటకు పూర్వమే యీసభ జరుపబడుట యూదులకు సంతోషకరంగా ఉంది.

యూదీయ శరణాగతుల సహాయసంఘం

ఇతర దేశములనుండి బహిష్కృతులయిన యూదులకు సహాయముచేయు నిమిత్తమై ఏర్పడిన యీవియనాకమిటీ నేటి ఉదయం లండనులో సమావేశమయ్యెను. అనేకరాజ్యాల ప్రతినిధులు వచ్చిరి. నేటిసాయంకాలం జరిగినసభలో యీ క్రిందివిషయములు ప్రకటింపబడెను.

ఫిలిప్పయిను దీవులలో చేరిన మిండనావో దీవిలో 37 వేల చదరపుమైళ్ళ ప్రదేశము యూదులు నివసించుటకు ఇవ్వబడునని ఫిలిప్పయిను దీవుల ప్రెసిడెంటు వ్రాసెను. కాని అచటికి వచ్చి కాపురముండే యూదులు వ్యవసాయకులుగా నుండవలెను.

డొమినియను రిపబ్లికు ప్రభుత్వంవారు కొన్ని మరతులకు లోబడి లక్షమందియూదులకు నివాసములు చూపించెదమనిరి.

బ్రిటిషువారు దక్షిణాఫ్రికాలో రొడేషియాయందును బ్రిటిషుగయానాయందును యూదులకు ఆవాససౌకర్యములను చూపెదమనిరి.

హాలండు ప్రభుత్వంవారు సురినాము ద్వీపములో సౌకర్యములను చూపించెదమనిరి.

ఆస్ట్రేలియాలో 3 సంవత్సరములకాలంలో 15 వేలమంది రానీయబడుదురు.

అమెరికా సంయుక్త రాష్ట్రముల లోనికి సాలినా 31 వేలమందిని జర్మను యూదులను రానిచ్చుచున్నారు. నీరుగాక తాత్కాలికంగా నివాసముండుటకు పెక్కువేలమందికి అనుమతి యొసగబడుచున్నది.

స్పెయినులో ఫ్రాంకో విధించు దండనలు

అతిఘోరముగా నున్నవి

ఫ్రాంకోప్రభుత్వమును ఆమోదింపరాదు

లండను, ఫిబ్రవరి 13:— స్పెయినులో విజయం పొందిన ఫ్రాంకో సేనాని తనకు ప్రతికూలపక్షంగా నుండిన జనులకు ప్రభుత్వపు ఉద్యోగులను అధికారులను అనుచరులను దండించుటకై బార్సిలోనాయందు ఒక కోర్టును ఏర్పాటుచేసెను. ఆ కోర్టునందు ఘోర దురంతనాయక ప్రముఖుడు న్యాయమూర్తిగా నియమింపబడెను. తమకటి ప్రభుత్వోద్యోగుల నందరిని నిర్దాక్షిణ్యంగా దండించుటకు పూనుకొనియున్నాడు బ్రిటిష్ వారిప్పుడు ఫ్రాంకోప్రభుత్వాధికారమును అంగీకరిస్తే యీ ఘోరదండనలనన్నింటిని బ్రిటిష్ వారు ఆమోదించినట్లనుమ. కనుక తమకటి ప్రభుత్వ ప్రధానియగు నెగ్రెనుగారు నూనించిన మరతులనుపరించి ఉభయపక్షములకును శాంతిని సమాధానమును కలుగజేయుట ఉత్తమము.

ఆని బ్రిటిష్ పార్లమెంటు సభలోని కార్మిక పక్షం లిబరల్‌పక్షంవారు చేరియున్న స్పెయిను కమిటీవారు నేడు చేంబర్లేనుగారికిని ఫ్రాన్సుప్రధానమంత్రికిని తంతివార్తల నంపిరి. (రూటరు)

క్రొత్తపోపు ఎన్నిక

1-3-39 తేదిని జరుగును

రోము, ఫిబ్రవరి 13:— క్రొత్తపోపు ఎన్నిక 1-3-39 తేదీని జరుగగలదు. ఆనగా పోపు మరణించిన 19-వ దినమున జరుగవలెను గనుక ఆనాడు జరుగును.

పోపుగారి నిర్యాణమునకై తమ సంతాపమును తెలియజేయుచు జార్జి చక్రవర్తిగారు తంతివార్త నంపిరి.

అమెరికా పార్లమెంటు వాయిదావేయబడెను

వాషింగటను, ఫిబ్రవరి 13:— పోపు నిర్యాణమునకై సంతాప సూచకంగా అమెరికా పార్లమెంటు నేడు సమావేశంకాలేదు. 14-2-39 తేదీని సమావేశమగును. (రూటరు)

ఇంగ్లాండు - ఇండియా వర్తకపత్రము

త్వరలో తయారు కాగలదు

లండను, ఫిబ్రవరి 13:— కామన్సుసభలో అడుగబడిన ప్రశ్నకు సమాధానంగా హర్షమగారిట్లు చెప్పిరి. ఇండియా ఇంగ్లండు వర్తకపత్రముమీద ఇంకను సంతకములు చేయబడలేదు. రాయబారములు సంప్రతింపులు జరుగుచున్నవి. త్వరలోనే యీవర్తకపు ఒడంబడిక తయారు కాగలదు.

(రూటరు)

యుద్ధమునకు ఆహారవస్తువుల కంట్రోలు

ఆస్ట్రేలియాలో బందోబస్తులు

మెల్బోర్నె, ఫిబ్రవరి 13:— యుద్ధం వచ్చుచున్నది గనుక ఆస్ట్రేలియాలోని ఆహారపదార్థములను బ్రిటిష్‌వారికి కావలసినంతగా సప్లయి చేయగలందులకు ఆస్ట్రేలియా ప్రభుత్వమువారు కంట్రోలు ఏర్పాట్లుచేయుటకు సమాలోచనలు చేయుచున్నారు. కొన్ని కేంద్రములలో ఆ సరకులను గిడ్డంగులలో నిల్వచేయుదురు. (రూటరు)

హైనాను ఆక్రమణ

జపానురాయబారితో బ్రిటిషురాయబారి మాట్లాడుట

టోకియో, ఫిబ్రవరి 14:— జపాను విదేశాంగమంత్రివద్దకు బ్రిటిషురాయబారి వెళ్లి హైనానుద్వీపమును జపానువారెందుకు ఆక్రమించిరని అడిగెను. ఫ్రెంచి రాయబారికి చెప్పబడిన సమాధానమే చెప్పబడెను.

షాంగై, ఫిబ్రవరి 13:— హాయినాను దీవిలో నున్న అమెరికనులకు అవసరమైన సాయం చేయుటకయి 'జాన్ ఎస్వర్డు' అను అమెరికను యుద్ధనావ హాంకాంగు నుండి హాయినాను దీవికి వెళ్లెను.

(రూటరు)

రవీంద్రనాథ ఠాగూరు

విశ్వభారతి సమ్మేళన ప్రారంభోత్సవము

సలిపిరి

కలకత్తా, ఫిబ్రవరి 12:— డా॥ రవీంద్రనాథ ఠాగూరుగారు ఈ సాయంత్రము తమ నివాసమునందు విశ్వభారతి సమ్మేళన ప్రారంభోత్సవము గలుపుచూ, ఈ సమితియందు జరుగబోవు చర్చలయందు అన్ని మతములవారు స్త్రీలు, పురుషులు సాన్నిహిత్యమవుదునని వారు వ్రాసిరి. పూర్వపు సారస్వత ప్రతిభ తిరిగి ఈ సమితిచే స్థాపింపబడునని తలంచుచున్నామనిరి. (అ. ప్రె.)

సరిహద్దున మౌలానా అజద్‌గారు

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీతో సంప్రదింపులు

కొట్లాటలవిషయమై విచారణ సంఘనియామకము

లాహోరు, ఫిబ్రవరి 13:— మౌలానా అబ్దుల్ కలమ్ ఆజదుగారు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సభ్యులను ఒకరితరువాత నొకరిని కలిసికొని మాటలాడెను. కొంతమంది ప్రభుత్వోద్యోగియులు మంత్రులకు సహాయనిరాకరణ గావించినందువలన సరిహద్దురాష్ట్రీ కాంగ్రెసు మంత్రివర్గము రాజీనామా నివ్వవలెనని సూచించినట్లు తెలియుచున్నది. ఒక పక్షమందు ప్రస్తుత మంత్రివర్గమును మార్చవలెనని కోరినట్లు, సి. సి. ఘోష్, లాలా హంసరాజ్ గారలు మైనారిటీ సమస్యలను మౌలానా ఆజదు గారి యెదుట నుంచిరని తెలియుచున్నది.డేరాఇస్మాయిలుఖాను లో జరిగిన కొట్లాట విషయమై లాలాహంసరాజుగారు తెలియజేసి కొట్లాటకు కారణమేమో విచారింపవలెనని కోరెను.

రాష్ట్రములో స్థితిగతులు స్వేచ్ఛగా నున్నట్లయ్యెడల కాంగ్రెస్ ఉద్యమము కాంగ్రెసు ప్రతిష్ఠ నశించునని ఒక సభ్యుడు చెప్పెను. రాష్ట్రములో నేరములు హెచ్చుట, పార్టీ సభ్యులలో అవిశ్వాసము హెచ్చుట, వలసరాష్ట్రాన స్థితిగతులు, సెటిల్డుజిల్లాలలో దాడులు కొందరు సభ్యులచే మౌలానా అజదుగారికి తెలుపబడెను. మూడుమాటలలో మౌలానా అజదుగారు 7 మందితో మాట్లాడెను. వీరిలో మియాజఫర్ షా,డా. సి.సి. ఘోష్, పీర్ కమ్రూన్, మున్నగువారు కలరు.

మంత్రులతో ప్రత్యేకముగా మాట్లాడితరువాత మౌలానా అజదుగారు సభ్యులనందరిని ఒక సభలో కలిసికొనెను. కాంగ్రెసు శాసనసభ్యులు తమయభిప్రాయమును అజదుగారికి తెలిపిరి. అజదుగారు ఆ యభిప్రాయములను విని సభాభవములు తెలిపెను. ఖాన్ అబ్దుల్ గఫూరు ఖాను గారు కూడనుండిరి. కాంగ్రెసుబలము హెచ్చించి కాంగ్రెస్ ప్రతిష్ఠకు భంగము కలిగించు చున్న ఉద్యమములను ప్రతిఘటించు పెట్లాయనివి చారింపబడెను. ఫ్రభాని, ఇతరమంత్రులు పక్షములో నుండిరి. ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖానుగారుకూడ ప్రత్యేకాహ్వానముపై సభకు వచ్చెను.సభసమాప్తమగుటకు పూర్వము మౌలానా అజదుగారు కొద్దినిమిషములు సభలో నుపన్యసించెననీ తెలియుచున్నది.

డేరాఇస్మాయెలుఖాను కొట్లాట

పెషావరు, ఫిబ్రవరి 15:— డేరాఇస్మాయెలుఖాను స్థితిగతుల విషయమై నిన్న ఆర్థికమంత్రియగు దివాన్ ఖంజూరాఖాగారు మౌలానా అజదుగారితో రెండుసార్లు మాట్లాడిరి. స్థానికాధికారుల వైఖరిని గూర్చి మంత్రి తెలిపెనట డేరాఇస్మాయెల్ ఖానులో స్థితిగతులు చాల క్లిష్టముగా నున్నవిషయము తనకు తెలియుననియు, అక్కడ జరిగిన కొట్లాటలవిషయమై విచారణ జరిపించుటు చితమనియు మౌలానా ప్రశ్నోత్తర మిచ్చినట్లు తెలియుచున్నది. ఖంజూరాఖ్ గారు ఢిల్లీ మౌలానా అజదుగారిని కలసికొందురు.

డేరా ఇస్మాయెల్ సభ్యునితో సంప్రదింపు

సరిహద్దురాష్ట్రీయ శాసనసభలో డేరా ఇస్మాయెల్ ఖాను ప్రతినిధియగు షేక్ చాంద్ ఫింగ్రా ఎమ్ ఎల్. ఏ. ను తంతిమూలకముగా అజదుతో మాట్లాడుటకు పిలిపించిరి. డేరా ఇస్మాయెల్ ఖాను కొట్లాటనుగూర్చి ఫింగ్రాగారు అజదుగారి కన్నివిషయములు తెలిపిరి. విచారణసంఘమును నియమింపవలెనని ఫింగ్రాగారు కోరిగా మౌలానా అంగీకరించెననియు, విచారణసంఘ సభ్యులవిషయమై విచారణ జరిగెననియు తెలియుచున్నది. (ఆ ప్రె.)

బరోడా మహారాజుగారి అస్థికలు

ప్రయాగవద్ద త్రివేణీసాగరసం

కాన్పూరు మతకలహము

30 మంది మరణించిరి
300 మంది గాయపడిరి

పోలీసుబందోబస్తి యెక్కువచేయబడుట

కాన్పూరు, ఫిబ్రవరి 13:—

నిర్మానుష్యమగు స్థలములలోను, సందుగొందులల్లోను నేడు కొట్లాటలుకూడ జరిగెను. నేడు ఉదయము కొట్లాటజరిగిన గ్వాలటోలీప్రాంతములో 15 దుకాణములు తగులబెట్టబడెను. ఆప్రాంతమునందలిప్రజలు ఆయుధములు నన్నిటిని యిచ్చివేయవలెనని జిల్లాఅధికారులు ఉత్తరువులు చేసిరి.

లుకియాఅక్చరషాలో 20 యిండ్లు దుకాణములు తగులబెట్టబడెను. బెగంగంజిలో రెండు యిండ్లు జల్‌మండిలో రెండు గాడియారుమండిలో నొకటి తగులబెట్టబడెను.

వీధులలో పోలీసులు పైనికులు కాపలా కాయుచుండుటచే బహిరంగముగా కీడ్పిఫలములో పోరాటములుజరుగలేదు. లక్నోనుండి డిప్టీజిల్లాకలెక్టరు మొటువచ్చి సిద్ధముగానున్నది. ప్రజలను రక్షించుటకు కాన్పూరునుండి ఏ. ఎఫ్. ఐ. వారువచ్చియున్నారు. ప్రజలకు ప్రాణాపాయము కలుగగల ప్రాంతముల నుండి వారిని తప్పించుటకు ఐరోపియ సివిలియనులును, ఇతర మతములవారును గూడ ప్రయత్నించుచున్నారు. పీరిలో కర్నల్ రాబర్టుమెక్‌జీస్, సర్ ట్రాసీ గెలిన్ డోన్సు, సర్ హారీ వార్సుమెన్ మున్నగువారు కలరు కలహము ప్రారంభమైనప్పటి నుండియు 30 మంది మరణించిరి. 300 మంది గాయపడిరని చెప్పబడుచున్నది. స్థితిగతులు కంట్రోలులో నున్నవని అధికారులనుచున్నారు. అలహాబాదు డివిజను కమిషనరు పన్నాలాల్‌గారు కలహము ప్రారంభము కాగానే యిచ్చటికివచ్చి 30 మంది హిందూ మహమ్మదీయ నాయకులతో చర్చలు జరిపెను. నాయకులు మరల రేపు సమావేశమగుచున్నారు.

కర్ఫ్యూ ఉత్తరువు ప్రకటింపబడినది. మతసంబంధమైన కేకలు వేయువారిని అరెస్టు చేయుటకు మిలిటరీ వారును, పోలీసులును తలుపులు బద్దలు కొట్టవచ్చునని ఉత్తరువులు చేయబడినవి. ఆయుధములగు కొడవళ్లు, మందుగుండుకొట్లు, కల్లంగడులను మూసివేయవలెనని ఉత్తరువులు చేయబడినవి. సూర్యాస్తమయమైన తరువాత ఉత్తరువు లేకుండ బయటికివెళ్లినవారిని కాల్చివేయవలెనని ఉత్తరువులు చేయబడినవి.

ఇంతవరకు 600 మంది అరెస్టుచేయబడిరి. (అ. ప్రె.)

కాన్పూరు, ఫిబ్రవరి 13:—

మధ్యాహ్నము వరకు 4హిందువుల శవములు (వీరిలో ఒకడు సిక్కు) తీసివేయబడినవి 74 మంది గాయపడినవారికి ఆసుపత్రులలో చికిత్సచేయబడెను. గాయపడినవారు బల్లెములతోను గాయపరుపబడిరి.

మతసంబంధమగు కేకలు వేయువారిని అరెస్టు చేయవలెనని కఠినమగు ఉత్తరువులు చేయబడినవి

18 మంది హిందువులు, 7 గురు మహమ్మదీయులు మరణించిరని అధికారుల పుస్తకములవలన తెలియుచున్నది. (అ. ప్రె.)

లక్నో, ఫిబ్రవరి 13:—

స్థితిగతులు కంట్రోలులోనున్నది. కాన్పూరులో ప్రజలు భయభ్రాంతులయి యున్నారని అచ్చటనుండి వచ్చినవారు చెప్పుచున్నారు. మొహర్రం హోలీపండుగలు వచ్చుచుండుటచేత పోలీసులు కట్టుదిట్టములు బాగుగా చేయుచున్నారు. (అ. ప్రె.)

లక్నోనుండి ప్రజలు వెళ్లిపోవుచుండుట

లక్నో, ఫిబ్రవరి 13:—

గ్రామము దక్కించుకొనుటకుగాను కాన్పూరునుండి పోలీసులంగి లక్నో వెళ్లుచున్నారు. కాన్పూరునుండి వచ్చు ప్రతి రైలు నిండుగానున్నది. కాన్పూరులో ప్రజలకు తోడ్పడుటకు లక్నోనుండి హిందూసంస్థలును, మహమ్మదీయ సంస్థలు లక్నోకు శాంతిసైనికుల నంపిరి.

జిల్లా మేజస్ట్రేటు ప్రకటన

కాన్పూరు, ఫిబ్రవరి 13.—

ఈ యయము 6.30 కు గ్వాలటోలీలో హిందువులకును మహమ్మదీయులకును కొట్లాట ప్రారంభమయ్యెను. చిన్న అంగడులు చాలవి కాలబెట్టబడెను, కొన్ని కొల్లగొనబడెను. నష్టపడినవారిలో మహమ్మదీయులు హెచ్చు. ఒక స్త్రీ తగులపెట్టబడెను. అంతకు పూర్వము హత్యచేయబడిన రెండు శవములు కనబడెను. పోలీసుపార్టి అక్కడికిపోగా నేరస్థులు కనబడలేదు. అదివరకే వారు పారిపోయిరి. పైన్యము అచ్చటికి పంపబడెను. రాస్‌ఖానాలో మరి రెండు శవములు కనబడెను. రేపు ప్రొద్దు గడ్డమండి, కలెక్టరు గంటలో కొన్ని యిళ్లు తగులపెట్టబడెను. దుకాణములు మూయబడియుండెను. ఆసుపత్రిలో 18మంది చికిత్స యందుకొరకు, 12మంది ఆసుపత్రిలో నుంచబడిరి. ఒక్కరోజు 24 శవములు కనబడెను. ఈ రెండు రోజులలో 700 మంది అరెస్టుచేయబడిరి. రాత్రి 8 గంటలయిండ్లలోనుండి మతసంబంధములగు కేకలు వినకుండుటకు 144 సెక్షను ప్రయోగింపబడినది. (అ. ప్రె.)

హైదరాబాదులో విమానప్రమాదము

విమానమున నుండినవారికి గాయములు

హైదరాబాదు, ఫిబ్రవరి 13:—

డిల్లీ వైమానిక క్లబ్బుకు చెందిన కొక విమానము మదరాసు నుండి డిల్లీకి వెళ్లుచుండగా నేడుదయమున బేగంపేట విమానాశ్రమమువద్ద నుండు నొక పైనికోద్యోగి బంగళా ఆవరణమున క్రిందహలి ప్రమాదము జరిగెను. ఈవిమానమున డిల్లీనివాసి యస్. భుయాన్‌గారికిని, యిక్కడి మనుష్యుడు సాంక్సన్ అను నతనికిని గాయములు తగిలెను. ఈవిమానము డిల్లీనుండి యం. ఏ. భార్గవ అనువైమానికునిచే నడుపబడుచూ బొంబాయి మదరాసు పట్టణములకువెళ్లి, తిరిగి డిల్లీ వెళ్లుచూ నిన్నసాయంకాలము యిక్కడ చేరెను. విమానము ఇక్కడ నుండి డిల్లీకి బయలుదేరక పూర్వము విమానమున భార్గవతో ప్రయాణముజేసిన యస్. భుయాన్‌గారు హైదరాబాదు నివాసియగు సాంక్సనతనితోచేరి వికోదార్థము నేడుదయమున ఆవిమానమున ఎగిరికి. ప్రమాదవశమున విమానము కూలి యిరువురికి గాయములు తగిలెను. భుయాన్‌గారి కంటికి తీవ్రముగా గాయము తగిలి ఆసుపత్రిలో చేర్చబడెను. అతడు అక్కడ అభివృద్ధి గాంచుచున్నాడు. సాంక్సనును కూడా ఆసుపత్రిలో చేర్చిరి. (అ. ప్రె.)

మద్రాసు విమాన ప్రమాదము

ఏర్ క్రాఫ్టు ఇన్‌స్పెక్టరు విచారణ

మదరాసు, ఫిబ్రవరి 13:—

ఇటీవల మదరాసు విమానాశ్రమమువద్ద విమాన ప్రమాదము జరిగి ఒకజర్మను వైమానికుడు, మరొక లాకాలేజి విద్యార్థి మరణించిన ప్రమాదముగూర్చి విచారణను నేడుదయమున మదరాసునకువచ్చిన పిహెచ్ డావిగారు ఏర్ క్రాఫ్టు ఇన్‌స్పెక్టరు జరిపిరి.

బెంగల్పట్టు జిల్లాపోలీసు సూపర్నింటెండెంటు ఆఫ్ హ్యూముగారు మరొక జర్మను వైమానికుడు తెలిరు డాల్టు జెన్నెటుగారు విచారణ జరుగునపుడు హాజరుగానుండిరి.

విమానముయొక్క విరిగిన భాగముల తునకలన్నియు వెదకి ప్రోగు చేయబడెను. విమాన ప్రమాదమును జూచిన అనేకమంది గ్రామస్థుల వాఙ్మూలములు వైకొనబడెను. విరిగిన విమాన భాగములు పరీక్షింపబడిన తరువాత అవి విమానాశ్రయమునకు గొంపోబడెను. ప్రమాదమున ప్రాణములు గోల్పోయిన వ్యక్తుల వద్దనుండిన వస్తువులను పోలీసువారు వశపరచుకొనిరి. విమానమున నుండిన గడియారము తెలిపినటు యీప్రమాదము 8 గం. 25 నిమి, 7 క్షణములకు జరిగియున్నది. అపుడు విమానము 200 కిలో మీటర్లవేగముతో నడుపబడినట్లు చేగము తెలుపు యంత్రము మూలమున తెలియుచున్నది. విచారణ రేపు పూర్తియగునని నమ్మవచ్చును. విచారణ పూర్తి అయిన పిదప నివేదిక వైమానికశాఖాధికారులకు అందజేయబడును.

రంగూనులో విమాన ప్రమాదం

రంగూను, ఫిబ్రవరి 14:—

రంగూను వైమానిక సిండికేటుకు చెందిన ఒక విమానము మింగాల్డన్ విమానాశ్రయమందు కూలి పడి ప్రమాదము వాటిల్లెను. ఘోషు అను వైమానికునికి, వైమానికాశ్రయపు అసిస్టెంటు ఉద్యోగికిని, ప్రయాణికుడైన రంగూను గెజెటు రిపోర్టరుకు కొద్దిగాయములు తగిలెను. శింగపూరునుండి రాసుండిన ఆర్. ఏ. యస్. విమానముల ఆగమనమును నిరీక్షించుచుండిన జనులందరు యీ ప్రమాదమునుజూచిరి. విమానమునుహఠాత్తుగనే అక్కడివారు విమానమున నుండినవారికి సహాయపడి బయటికి దీసిరి. (అ. ప్రె.)

బొంబాయి అసెంబ్లీ

ముస్లింలీగు సభ్యులు రాలేదు

సభ పల్చగా నుండుట

బొంబాయి, ఫిబ్రవరి 14:—

ఇక రెండుగంటలలో బొంబాయి కాంగ్రెసు ప్రభుత్వమువారు బడ్జెటును ప్రవేశపెట్టనున్నారు. ఎన్నో ఒత్తిడిని సూచనలు రామన్నవి. వాటితో మధ్యనిషేధంవల్ల వచ్చిన నష్టమును పూడ్చుటకు, దేశోద్ధరణ కార్యములు జేయుటకు తలపెట్టిరి. ఇవ్వాళ మధ్యాహ్నం బొంబాయి అసెంబ్లీలో యేమీ ఉత్సాహమే లేదు. ముస్లీంలీగుసభ్యులు నిన్న లేచిపోయినవారు రాకపోవడంచేత సభ ఒకప్రక్కపు బెట్టగా ఉన్నది. ప్రత్యేక ప్రాతినిధ్యము కోరుచు గ్రామ పంచాయతీల బిల్లులో సవరణ కావలెనని బారుపహాదింపగా అబ్రోసిటీయటుచేత ముస్లీంలీగు సభ్యులు నిన్న సభనుండి లేచిపోయిరి. (అ. ప్రె.)

బొంబాయి షేర్ మార్కెటు

బొంబాయి, ఫిబ్రవరి 14:—

బొంబాయి షేర్ మార్కెటు సభ్యుడొకడు మరణించుటచే నేడు మార్కెటు మూయబడెను.

భూకంపము

ఢిల్లీ, ఫిబ్రవరి 14:—

ఇచ్చట నిన్నరాత్రి కొద్దిగా భూకంపము సంభవించెను. తలుపులు కిటికీలు కదలిపోయెను. కాని వీలాటినష్టము కలుగలేదు. (అ. ప్రె.)

బొంబాయి ఎసెంబ్లీలో వాకౌటు

సాంఘికప్రాతినిధ్యమునకు ప్రభుత్వ ప్రతిఘటన

గ్రామపంచాయతిబిల్లుపై చర్చ

బొంబాయి, ఫిబ్రవరి 13:—

ఇవ్వాళ సభవారియెదుట చర్చింపబడుచున్న గ్రామపంచాయతి బిల్లుకు ముస్లీమ్‌లీగుపార్టి వారొకసవరణ ప్రతిపాదించిరి. ఈ సవరణ నిరాకరింపబడగా సర్ ఢెలావీగారి నాయకత్వమున 15 మంది లీగుపార్టిసభ్యులు సభనుండి వెడలిపోయిరి.

గ్రామపంచాయతీలలో మహమ్మదీయులకు రిజర్వుచేయబడిన స్థానములు ప్రత్యేక నియోజకవర్గములద్వారా నింపబడవలెనని సవరణకోరెను. సవరణ 58-21 వోట్లచే నిరాకరింపబడెను. అందుపై ఢెలావీగా ధోకప్రకటన గావించి 14 గురు మహమ్మదీయులతో సభనుండి వెళ్లిపోయెను.

బిల్లులో ప్రత్యేక ప్రాతినిధ్యమునకు యేర్పాటు లేకపోయినను మహమ్మదీయులు తమ జనాభాకు తగినన్ని స్థానములు పొందెదరని రెవిన్యూమంత్రి చెప్పెను. ఇటీవల బొంబాయి శాసనసభ ఎన్నికలను ఆయన ఉదహరించి మహమ్మదీయులకు వారిజనాభాకుతగినన్ని స్థానములు లభించెనని చెప్పెను.

సాంఘిక ప్రాతినిధ్యమునకై బిల్లులో గల యేర్పాటు వదలివేయబడవలెనని జబ్బాలాగారు ప్రతిపాదించుచు కాంగ్రెసువారిట్టి మరణను బిల్లులో చేర్చుటకు ఆశ్చర్యము తెలిపెను. గ్రామస్థులలో నీమతవైషమ్యము ప్రబలుట ఆతనికిష్టములేకపోయెను. జమ్నాదాసుమెహతాగారు సవరణను సమర్థించిరిగాని అది నిరాకరింపబడెను.

బోర్డులలో సభ్యుల లెందరుండవలెనో కలెక్టరు నిర్ణయింపవలెనను సవరణ నిరాకరింపబడెను.

క్రైస్తవులకు సాంఘికప్రాతినిధ్య మొసంగవలెనను సవరణయు, స్కెడ్యూల్డుతరగతికి బదులు 'హరిజను' అనుపేరు చేర్చవలెననియు, రెండుసవరణలు నిరాకరింపబడెను.

కమ్యూనిస్టుప్రచారము - ప్రభుత్వవైఖరి

"కమ్యూనిజము కమ్యూనిస్టుప్రచారములను పదములు యేశాసనములోను నిర్వచింపబడియుండలేదు. కాని వానిని బోధించుట బ్రిటిషు ఇండియాలోని ప్రస్తుతశాసనములకు విరుద్ధముగా నుండుచో న్యాయవిరుద్ధమనని పేరుగా చెప్పనవసరములేదు" అని ఒక ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు హోంయంత్రికిబదులు మురార్‌జీ దేశాయిగారు చెప్పిరి.

కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ ఇండియాపైని నిషేధము తొలగింపవలెనని ఇండియా ప్రభుత్వమువారిని కోరుచు బొంబాయిరాజధానిప్రజలకు క్షేమము కాదని ఆయన చెప్పెను.

గోవా లాటరీటిక్కెట్లు

గోవా లాటరీటిక్కెట్లమ్ము ఏజంట్లపైనను, యక్కడివారిపైనను పోలీసులకు అధికారము లేకుండెనని మరియొకప్రశ్నకు ప్రత్యుత్తరమొసంగుచు మురార్‌జీదేశాయిగారు చెప్పిరి. ఇందువిషయమై శాసనముచేయుటకు ప్రభుత్వమువారాలోచించుచుండిరని ఆయనచెప్పెను. (అ. ప్రె.)

రంగూనులో బంద్లు నడవటంలేదు

పికెటింగుఫలితము

రంగూను, ఫిబ్రవరి 14:—

ఇవ్వాళ తెల్లవారేటప్పటికి ఒక్కబండి నడవటంలేదు. నిన్న చాలామంది స్త్రీలు, సన్యాసులు అడ్డంగా కూలోచ్చి, పడుకొని పికెటింగు చేయుటంవల్ల యీ విధంగా జరిగింది. ఆఫీసులపోయేవారికి చాలా కష్టంగా వుంది. ఇంతవరకివ్వాళ పికెటింగులేదు. అధికారులు చాలా జాగ్రత్తగా ఉన్నారు. (అ. ప్రె.)

బొంబాయి అసెంబ్లీ

కాంగ్రెసుఅభ్యర్థి విజయం

అహమదాబాదు, ఫిబ్రవరి 14:—

బొంబాయి లెజిస్లేటివు అసెంబ్లీ సభ్యుడగు బదన్నాయి టాకూరు చనిపోయినందున ఆస్థానమకు కాంగ్రెసు అభ్యర్థి త్రికంలాలు ఊగర్ చందు మెహతాగారొక్కరే అభ్యర్థియైనందున ఆయన యెన్నుకొనబడినట్లు ప్రకటింపబడెను. (అ. ప్రె.)

మదరాసు శాసనసభల యూరోపియను సభ్యులు

మదరాసు, ఫిబ్రవరి 13:—

యూరోపియను నియోజకవర్గము తరపున హెచ్. యస్. కోక్‌గారు మదరాసు అసెంబ్లీ సభ్యుడుగా రాజీనామా నొసంగిన జే. నట్టాల్‌గారిస్థానే నామినేటు చేయబడిరి.

యూరోపియను వాణిజ్యసంఘపు తరపున డి. యం. రీడుగారు రాజీనామా నొసగిన జి. యల్. అర్బర్నుగారిబదులు నామినేటుచేయబడిరి.

సర్ ఫ్రాంక్ బ్లీగారు యూరోపియను నియోజకవర్గము తరపున శాసనసభాసభ్యుడుగా రాజీనామా నొసగిన బి. యల్. అర్బర్నుగారి బదులు నామినేటు చేయబడిరి. పైవారికి పోటీ లేకుండుటచే వారలే ఎన్నుకోబడెదరు.

స్థానికవార్తలు

శాసనసభల కాంగ్రెసుపార్టీసభ

మదరాసు, ఫిబ్రవరి 13:—

శాసనసభల కాంగ్రెసుపార్టీసభ రాబోవు 19 వ తేదీ మధ్యాహ్నము 1-30 గం॥ టీపాటయందలి అసెంబ్లీభవనమున పార్టీగదిలో జరుగును.

ఆనరరీ ఫాక్టరీ ఇన్‌స్పెక్టర్లు

మదరాసు, ఫిబ్రవరి 13:—

గవర్నమెంటు ఫాక్టరీల ఇన్‌స్పెక్టరులు జిల్లాలందుగల ఫాక్టరీల తనిఖీజేయు కార్యమందు వారికి సహాయపడుటకు ప్రతి జిల్లాలో ఆనరరీ ఫాక్టరీ ఇన్‌స్పెక్టర్లను ప్రభుత్వమువారు నియమించుటకు యోచించుచున్నారని తెలియుచున్నది.

శ్రీ బాపినీడుగారి సంచారము

రేపు 15 వ తేదీ బ్లూమౌంటెన్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రచురణశాఖామంత్రి కార్యదర్శియగు శ్రీ బాపినీడుగారు మద్రాసునుంచి కోయంబత్తూరు వెళ్లుదురు. అటనుండి ఊటీకొండ తెలిచెర్రీ, పోరనూరులు వెళ్లి 28 వ తేదీకి మద్రాసుచేరుదురు.

"గ్యాంగ్ కేసు" విచారణ

మదరాసు, ఫిబ్రవరి 13:—

ఎగ్మూరు కోర్టులో "గ్యాంగ్ కేసు"ను విచారించుటకు జే. బి. యల్. మన్రో ఐ. సి. యస్. గారు ప్రత్యేక మేజిస్ట్రేటుగా నియమింపబడినట్లు రూఢిగా తెలియుచున్నది.

డా. బి. యస్. మూంజిగారు

మదరాసు, ఫిబ్రవరి 14:—

హిందూమహాసభ నాయకుడు డా. బి. యస్ మూంజీగారు నిన్న ఉదయము చెన్నపురికి వచ్చి వెంటనే బొంబాయికి వెళ్లిరి. నాసిక్‌నుండి అవసరముగా రావలెనని తంతి వచ్చుటచే వారు వెడలిపోయిరి. అందువలన సాయంత్రము ఏర్పాటు చేయబడిన సభ జరుగలేదు.

శ్రీ సమర్థ సంప్రదాయ భజనసభ

పై సభ్యయాజమాన్యమున మదరాసు నోబిందప్పనాయునిపేటలో నుండు శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవాలయపు పత్రములో 1939 వ సంవత్సరము ఫిబ్రవరి నెల 15 వ తేది బుధవారము సాయంకాలము 6 గంటలకు బ్రహ్మశ్రీ రాజమఠం జి. సుందరభాగవతులుగారిచే "శ్రీరామనామ ప్రభావము" గురించి కాలక్షేపము జరుపబడును.

దక్షిణ కనరాజిల్లా పత్రికా రచయితల సంఘము

పై సంఘపు ప్రారంభోత్సవమును గౌ॥ వి. వి. గిరిగారు రేపు 15 వ తేదీ సాయంకాలము 4-45 గంటలకు మెంగుసూరు నందలి గవర్నమెంటు కాలేజి హాలులో జరిపెదరు.

కీ॥ శే॥ దా. బ., పి. కేశవపిళ్ళ చిత్రపట బహిర్గతోత్సవము

శ్రీమాన్ యస్. శ్రీనివాసఅయ్యంగారు రేపు 15 వ తేదీ సాయంకాలము 5-30 గంటలకు ఫోర్టుసెంటు జార్జిలో శాసనసభ యొక్క కమిటీ గదియందు కీ॥ శే॥ దా. బ., పి. కేశవపిళ్ళగారి తైలవర్ణ చిత్రపటమును బహిర్గతమొనర్చెదరు. మదరాసు అసెంబ్లీ స్పీకరు గౌ॥ బులుసు సాంబమూర్తిగారు అధ్యక్షత వహింతురు.

అఖిలభారత స్త్రీల గోసంరక్షణ సమావేశము

మదరాసు, ఫిబ్రవరి 13:—

పై సమావేశ కార్యదర్శి కలకత్తానుండియిట్లు వ్రాయుచున్నారు.

రాబోవు యీస్టరు సెలవులలోకలకత్తాయందు జరుగబోవు ద్వితీయ అఖిలభారత స్త్రీలగోసంరక్షణ సమావేశమునకు శ్రీమతి సరస్వతీదేవి యం. యల్. ఏ. (వీహారు) గారు అధ్యక్షురాలుగా ఎన్నుకోబడిరి. ఆమె అందులకు అంగీకారము సూచించెను. (అ. ప్రె.)

శ్రీ సరస్వతి గోస్వామి

65 వ వార్షికోత్సవము

మదరాసు, ఫిబ్రవరి 13:—

గౌడీయ మఠ స్థాపకులు, అధ్యక్షులునగు శ్రీ భక్తి సిద్ధాంత సరస్వతి గోస్వామి మహారాజ్‌గారి 65 వ వార్షికోత్సవముసందర్భమునకో నిన్న సాయంకాలము రాయపేట గౌడీయ మఠమున పల్లికు సర్వీసు కమిషను సభ్యుడు రావు బహదూర్ శ్రీ యం. నరసింహంపంతులుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగెను. అధ్యక్షుడు ఉపన్యసించుచూ గౌడీయ మఠమును స్థాపించిన శ్రీ సరస్వతి గోస్వామిగారు దేవాంశ సంభూతులనియు వారు ప్రజలలో కృష్ణుని పట్ల భక్తిని పెంపొందించుటకు అవతరించినదనియు నుడిచెను.

సర్ వేపా రామేశంగారు శ్రీ సరస్వతి గోస్వామిగారి జీవిత విశేషములగూర్చి ప్రసంగించిరి. శ్రీ కే. యస్. రామస్వామిశాస్త్రిగారు మాట్లాడుచూ, శ్రీ చైతన్యుని జీవితమునుండి కొన్ని అంశములను దెలిపి ప్రతిమానవునికి జీవితమందు భక్తియే ప్రధానమని నిరూపించిరి. అధ్యక్షుడు అంత్యమున ఉపన్యసించుచూ అందరూ భక్తి మార్గమును అవలంబింపవచ్చునని రి.

కర్రసాము ప్రదర్శనము

ప్రొ. రామజోగిరావుగారి శిష్యులు

చెన్నపురి, ఫిబ్రవరి 14:—

జమాదియాకళాశాల బి. ఏ. విద్యార్థి అబ్దుల్ హాక్ అను యువకుడు మొన్నటి సాయంత్రం చెన్నపురి ఆంధ్ర మహాసభ భవనంలో కర్రసాము అద్భుతంగా ప్రదర్శించిరి. చెన్నపురి అసెంబ్లీ అధ్యక్షులు గౌ॥ బులుసు సాంబమూర్తి గారును, టి. రాఘవాచారిగారును, కే. యన్. కేసరిగారును ప్రదర్శనమును వీక్షించి సంతోషించిరి. ఈ విద్యార్థి ప్రొఫెసరు బులుసు రామజోగిరావుగారి శిష్యులు.

దుర్గాదాస్ తెలుగు నాటకం

పచ్చయ్యప్ప కాలేజి ఆంధ్ర సంఘమువారు కాలేజి తెలుగు గ్రంథాలయపు సహాయార్థము శ్రీ పిఠాపురం యువరాజుగారి ఆదరణమున రేపు 15 వ తేదీ సాయంకాలము 5-30 గంటలకు విక్టోరియా పబ్లికు హాలులో "దుర్గాదాస్" అను నాటకమును తెలుగులో ప్రదర్శింతురు.

శ్రీ శంకర్‌లాల్ బ్యాంకరు

చెన్నపురి, ఫిబ్రవరి 14:—

అఖిలభారత చరఖా సంఘమునకు చెందిన శ్రీ శంకరలాలు బ్యాంకరుగారు నిన్నటిదినము చెన్నగరమున కరుదెంచిరి. నేడు శ్రేక్షేత్రేయటు కేతెంచి వ్యవసాయ శాఖామంత్రి గౌ॥ వి. ఐ. మునిస్వామిపిళ్లెగారితో ఈ రాష్ట్రము నందు ఖద్దరు వ్యాపకమును గురించి చర్చించిరి. రేపు గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెసులో చెన్నపురి నుంచి బయలుదేరి వెళ్లెదరు.

భారతీయ వైద్య ప్రభుత్వపాఠశాల-వసతిగృహములదినోత్సవం

మద్రాసు, ఫిబ్రవరి 14:—

పై పాఠశాల వసతి గృహముల దినోత్సవం 1939 సం॥ ఫిబ్రవరి 15 వ తేది (బుధవారము) సాయంకాలము 5 గం॥ లకు పూనమల్లిహైరోడ్డు నందుగల వల్లజ బాగ్ వసతిగృహ ఆవరణయందు జరుగును. లెఫ్ కల్నలు కె. గోపీనాథు పండలే గారు ఐ. యమ్. యస్. అధ్యక్షత వహించును. డాక్టరు హెచ్. యమ్. లజరసుకన్య బహుమతులను పంచి పెట్టుదురు. స్టాన్లీ మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ (మద్రాసు) రావు బహదూర్ డా. టి. యస్. తిరుమూర్తిగార్లు విద్యార్థులకు ఉపన్యాసము గావింతురు.

ఉద్యోగుల నియామకములు

మద్రాసు, ఫిబ్రవరి 14:—

హెచ్. హెచ్. కౌరల్‌ప్టమగారు శలవు నుంచి మరలిరాగానే బెంగళూరు సివిల్, మిలిటరీస్టేషనుకు లెక్టరు, జిల్లామేజస్ట్రేటుగ నియమింపబడెదరు.

ఇదివరకచ్చోటనున్న సి. యఫ్. డబ్లియు. విలియమ్సుగారు తంజావూరు కలెక్టరు, జిల్లా మేజస్ట్రేటుగ నియమింపబడిరి.

డిప్యూటికలెక్టరు యస్. రాజారావుగారికి రెండుమాసములుశలవు మంజూరుచేయబడెను.

ఆర్. ఆదిశేషగారు శలవునుంచి మరలి వచ్చినంతనే ఆరోగ్యశాఖ (అంటువ్యాధులు) అసిస్టెంటు డైరెక్టరుగ నియమింపబడిరి.

అపిషియేటింగు సివిల్ సర్జను ఏ. యల్. వర్గీసుగారు ఉద్యోగమునుండి విరమించుకొనుటకు పూర్వము జనవరి 9 నుండి ఫిబ్రవరి 23 వరకు శలవు మంజూరుచేయబడిరి.

జిల్లాబోర్డు ఇంజనీయరు యస్. చెన్నప్ప నాయకరుగారికి మార్చిసెల 1 వ తేదినుండి రెండు నెలలుశలవు మంజూరుచేయబడెను.

అనంతపురంజిల్లాబోర్డు ఇంజనీయరు కె. సుందరరామమూర్తిపంతులుగారికి ఫిబ్రవరి 27 వ తేదినుండి ఏప్రిలు 5 వ తేదీవరకు శలవు మంజూరుచేయబడినది.

వెస్టరన్ ఇండియా నిప్పుపుల్లల ఫ్యాక్టరీ

చెన్నపురి, ఫిబ్రవరి 14:—

అగ్నిప్రమాద మేర్పడినప్పటినుండి వెస్టరన్ ఇండియామ్యాచ్ ఫ్యాక్టరీ ఇంతవరకును మూయబడియున్నది. చెడిపోయిన యంత్రములను మరమ్మతుచేయుటకుగాను, దగ్గమైన బొగ్గులూడ్చివగైరా తీసివేయుటకుగాను ఫ్యాక్టరీ రేపటి దినము తెరువబడును. మరల పనిలోనికి యెవరెవరిని చేర్చుకొనదలంచినో, ఆ పనివారల పేర్లను ఫ్యాక్టరీ మానేజరుగారు, కార్మికసంఘాధ్యక్షులు పి. ఆర్. కె. శర్మగారికి తెలియజేసిరి. కార్మికసంఘమువా రావిషయమును ఆలోచించెదరు.

మహాత్ముని ఛాయాచిత్రము

మహాత్మాగాంధిగారి ఛాయాచిత్రమును రేపు 15 వ తేదీని ఆలంబూరులో అప్పావుమొదలి వీధియందు లోకలుఫండు ధనరాజ వైద్యశాలలో మదరాసు మేయరు, శ్రీ కే. వెంకటస్వామి నాయుడుగారు బహిర్గతము గావింతురు. రావు బహదూర్ యం. సి. రాజా యం. యల్. సి. గారు అధ్యక్షత వహింతురు.

బాలసోరులో రేవు స్థలము

ఒరిస్సా ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారు

కటకము, ఫిబ్రవరి 13:—

ఒరిస్సా ఎసెంబ్లీలో ఒక ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు బాలసోరులో రేవుస్థలము నేర్పరుచుటకు ప్రభుత్వమువారాలోచించుచుండిరని మంత్రి దమ్యాబేగారు చెప్పిరి. బురాబలాంగ్ నదిని, సర్వే చేయుటకు ప్రభుత్వమువారు ఉత్తరువు చేసిరని ఆయన చెప్పెను. (అ. ప్రె.)

బిహారు ఎసెంబ్లీ

కార్మిక విచారణ సంఘమునకు అగౌరవము

రైల్వే అధికారుల వైఖరికి అసమ్మతి

పాట్నా, ఫిబ్రవరి 13 —

బీహారు లేబర్ ఇన్‌క్వయిరీ కమిటీవారి యెదుట బెంగాల్ నార్త్ వెస్టు రైల్వేవారు సాక్ష్యమివ్వ నిరాకరించినందులకును, వారి కర్మాగారమును చూప నిరాకరించినందులకును తగినచర్య గైకొనవలెనని కోరుటకు నేడు బీహారు ఎసెంబ్లీలో తీర్మానము ప్రతిపాదింపబడెను. యూనస్‌గారు తీర్మానమును సమర్థించుచు యిట్టిది జరుగకుండ తగిన శాసనము చేయవలెనని కోరెను.

మంత్రి ప్రత్యుత్తరము

బుద్ధిపూర్వకముగా తాను కమిటీకి అమర్యాద చేయదలపలేదని రైల్వే అధికారులు పంపిన శాంతినికార్మికశాఖామంత్రిసింహగారుసభకు చదివినిపించిరి. శాసనసభ వారిచే నియమింపబడిన ఉప సంఘములకు బుద్ధిపూర్వకముగా అవమానము చేయబడుచో తాము తగిన చర్య గైకొనసిద్ధముగా నుండిరని ఆయన చెప్పెను.

తీర్మానము ఉపసంహరించుకొనబడెను.

అడ్జోర్నమెంటు ప్రతిపాదన

భాగల్‌పూరుజిల్లా మజూల్ గ్రామములో ప్రభుత్వోద్యోగులు బక్రీదు సమయమున చూపిన వైఖరికి అసమ్మతి తెలుపుటకు యూనసుగారు అడుజోర్నమెంటు ప్రతిపాదన గావింప గోరగా ఆ విషయము కోర్టులో విచారణలో నుండెనను కారణమున అధ్యక్షుడు దానిని నిరాకరించెను. (అ. ప్రె)

ప్రధాని పంతు ప్రకటన

లక్నో, ఫిబ్రవరి 13 -

సంయుక్తరాష్ట్ర ఎసెంబ్లీలో పంతుగారు ఈ క్రింది ప్రకటన గావించిరి:—

కాన్పూరును గూర్చి సరియైన సంగతులు తెలుపబడలేదు. ఇంతవరకు 22 మంది చనిపోయిరి. కాని చాలమంది గాయపడుటచే వీరిలో నెందరు చస్తుతో తెలుపబడలేదు. స్థితిగతులు కంట్రోలులో నున్నవి. త్వరలో చక్కబడునని యూహింపదగి యున్నది. కొట్లాటలు ప్రారంభమైన 24 గంటలలో చాల నష్టము జరిగెను. వెంటనే పోలీసు అధికారు లచ్చటికి పోయిరి. ఇప్పుడచ్చటనే యున్నారు. సైనికులుకాపలాకాయుచున్నారు. ఆదివారము రాత్రి శాంతముగా నుండెను. పోలీసువారివద్ద చాల మోటారు లున్నవి. ఎన్నికావలసిన అన్ని ఆర్డెరు పుచ్చుకొనవలెనని వారికి ఉత్తరువులు చేయబడినవి. సైన్యము, పోలీసులు చాలినంత యున్నది. చాలమంది వైద్యులు, వైద్యపరికరములు కాన్పూరు పంపబడెను. ఈ కలహము నాపుటకు పలుసుబడి గల వారందరు ప్రయత్నింపవలెను. పత్రికలు ముఖ్యముగా సహాయము చేయవలెను. ఇంతమంది హిందువులు చచ్చిరి. ఇంతమంది మహమ్మదీయులు చచ్చిరి అని ప్రకటించుట నిష్ప్రయోజనము మతకలహములను పెంచువారివిషయము కఠినచర్య గైకొనవలసియున్నది. క్లిష్టస్థితిని గమనింపక భయోత్పాతము కలిగించుట కఠినముగా శిక్షింపబడును.

ప్రధాని ఈప్రకటన చేసినతరువాత గవిల్‌తోలీలో యిండ్లుతగులబెట్టబడెననియు, పోలీసులు రెండుసార్లు కాల్చవలసి వచ్చెననియు, జిల్లా మేజిస్ట్రేటు ఆప్రదేశమునకు వెళ్లెననియు వార్త వచ్చినది.

పత్రికలలో ప్రధాని సంప్రదింపు

లక్నో, ఫిబ్రవరి 13.—

నేడు ప్రెస్ కన్‌సల్టేటివ్ కమిటీసభలో ప్రధాని పండిత పంతుగారు పత్రికాప్రతినిధులతో కాన్పూరు కొట్లాటల విషయము మాట్లాడెను. కమిటీవారు ఈక్రిందితీర్మానము గావించిరి:—

మతవైషమ్యము హెచ్చు పెరిగియున్న సమయమున అసత్యములు, ధృవపరుపబడని వదంతులు పత్రికలలో ప్రచురింపరాదు. ఇంతమంది హిందువులు చచ్చిరి.

రైతుల ఋణనివారణ సమస్యలు

ఋణపరిష్కారశాసనము సమలుజరుపుటకు గల ప్రతిబంధకములు

రామలింగంచెట్టిగారి సూచనలు

సహకార భూమితణఖాబ్యాంకుల ప్రతినిధులసభ

మదరాసు, ఫిబ్రవరి 13:—

మదరాసు భూమితణఖా బ్యాంకుల ప్రతినిధుల మహాసభ శనివారము మధ్యాహ్నము, యీయ భూమితణఖా బ్యాంకుభవనమున సమావేశమైనపుడు, రైతు ఋణభార నివారణసమస్య లనేకము చర్చకువచ్చెను.

ప్రధానమంత్రి గౌ॥ సి. రాజగోపాలాచారి, గౌ॥ వి. వి. గిరి (సహకారమంత్రి), గిరియప్ప రిజిస్ట్రారు), టి. ఎ. అప్లిన్ మొదలగు ప్రముఖులు చాలమంది సభ కరుదెంచిరి.

రామలింగం చెట్టిగారు అధ్యక్షత వహించుచు, ఋణపరిష్కార చట్టము సమలుజరుపుటలో కన్పించిన ప్రతిబంధకముల నుదాహరించి వానిని తొలగించుటకును వడ్డీవ్యాపారమును సంస్కరించి నడిపించుటకును, జమీందారులు స్థితిని ధ్రువపరచుటకును ఇంటనే చట్టనిర్మాణము నొనర్పవలెనని కోరిరి.

అధ్యక్షులగు టి. ఏ. రామలింగం చెట్టియారు గారు ప్రతినిధులను, అతిథులను ఆహ్వానించి మహాసభను ప్రారంభించుచు, అప్పు దరఖాస్తులను మంజూరు చేయుటలో చాల ఆలస్యము జరుగుచున్నదను ఆక్షేపణ చిరకాలముగా నిలచియే యున్నదని నుడివిరి. ఈ ఆలస్యము చాలవరకు దరఖాస్తుదారులగు రైతులవద్ద తమ భూముల తాలూకు ప్రాతరికార్డులు లేకపోవుటచే కలుగుచున్నది. ఇదిగాక ప్రైమరిబ్యాంకులలో తగినంతసిబ్బంది లేకపోవుటచేత ఆస్తి విలువకట్టుట మొదలగు పనులలోగూడ కొంత ఆలస్యము జరుగుచున్నమాట నిజమే. ప్రస్తుతము బ్యాంకులులేని ప్రాంతములలో క్రొత్తగా బ్యాంకుల నేర్పరుపవలసినదని ప్రజలు చాలగ కోరుచున్నారు ఈ లోటుపాటుల సవరించుటకుగాను ప్రభుత్వమువా రిప్పటికంటె కొంచె మెక్కువ ఉదార భావముతో సహాయ మొనర్పవలెను.

గతవత్సరాంతమునకు నిలచియున్న సమస్య లనేకము సంతృప్తికరముగ పరిష్కరింబడెను. బ్యాంకువారు "డిబెంచరు రిడెంపను ఫండు" అను పేరుతో నింకొక ఫండు నేర్పరుచుటకు అంగీకరించిరి. ప్రతివత్సరమును బ్యాంకువారు తమజాకీలను వసూలుచేసుకొన్నను, వసూలుచేసుకొనకపోయినను గూడ వసూళ్లతో నిమిత్తము లేకుండ నిలువయున్న డిబెంచరుల తాలూకు మొత్తములో వడ్డీతో సహా యిరువదియవవంతునకు సమానమగు మొత్తమును, సాలీనా బ్యాంకువా రానిధిలో జమ కట్టుచుండవలెను. ప్రతి తరగతి డిబెంచరులకును వేర్వేరు డిబెంచరు రిడెంపను నిధి లుండును. దానిలో జమకట్టబడిన మొత్తముతో కొనబడిన పత్రముల విలువను ప్రతిసాలువంతునను లెక్కగట్టుచు లోటు గన్పించునెడల భర్తీ చేయబడుచుండును. ప్రతిసంవత్సరమును బ్యాంకువారి లాభములో మొదట నీఫండులోనికి చెల్లించిన పిమ్మట మిగిలిన మొత్తము మాత్రమే వాటాదారులకు పంచిపెట్టబడును. ఇంతవరకే యోర్పాటు బాగుగనే యున్నది.

వడ్డీరేటు—ప్రభుత్వము

కాని ప్రభుత్వమువారు క్రొత్తగా మరిరెండు మరతులను విధించిరి. బ్యాంకువారు తాము డిబెంచరులపై చెల్లించు వడ్డీరేటునకును, రైతులనుండి పుచ్చుకొను వడ్డీరేటునకును, నూటికి అధమము రెండున్నర చొప్పునకైన భేదముండవలెనని ప్రభుత్వమువారు పట్టుపట్టుచున్నారు. రెండవది వాటాదారులకు సాలీనా పంచిపెట్టబడు లాభముల గురించి, బ్యాంకువారు ఋణపత్రములపై చెల్లించుచున్న వడ్డీరేటుకంటె ఎక్కువరేటును లాభములగ వాటాదారులకు పంచిపెట్టరా దని ప్రభుత్వమువారు సూచించిరి. ఈ రెండవ సూచనను ఆమోదించుట కెక్కువ కష్టముండదు. కాని మొదటి సూచనయే ఆనవసరమనియు, అనుచితమనియు తన యభిప్రాయము. బ్యాంకువారు చెల్లించుచున్న వడ్డీరేటునకును, రైతులనుండి వసూలు చేయు వడ్డీకిని నూటికి 2 వంతులు భేదమున్నచో చాలును. దానివలన లభించు ఆదాయముతో ఖర్చులన్నియును పోను, మంచి రిజర్వుఫండును గూడ ఏర్పరుపవచ్చును. బ్యాంకు యొక్క వ్యాపారమిదివరకుకంటె చాలవరకు హెచ్చుచున్నది. అందుచే, వడ్డీరేటును హెచ్చింపవలసిన అవసరము మరింత తక్కువ. గ్రామములందలి సాహుకార్ల వడ్డీరేటు గూడ తగ్గుచున్నది. ఇట్టి పరిస్థితులలో బ్యాంకువారు వడ్డీరేటును హెచ్చించుచో రైతులకు చాల కష్టమగును. ప్రభుత్వమువారి సూచనల ననుసరించి బ్యాంకువారు ఇటీవలనే రైతులనుండి వసూలుచేయు వడ్డీరేటును 5 నుండి 5½ కు హెచ్చించిరి కాని ఇటీవల దేశమునపరిస్థితులు మారుచున్నవి. రాష్ట్రీయప్రభుత్వమువారును, ప్రభుత్వమువారిచే హామీచేయబడిన ఇతరసంస్థలవారును, హెచ్చువడ్డీరేటు నొసగు ఋణములప్రకటించుటచే, బ్యాంకువారుగూడ, తమఋణపత్రములపై వడ్డని హెచ్చింపవలసివచ్చుచున్నది. అందునే రైతులనుండి బ్యాంకువారు వసూలుచేయు వడ్డినిగూడ హెచ్చింపవలసివచ్చుచున్నది. కనుక ప్రభుత్వమువారు, బ్యాంకువారు వసూలుచేయు వడ్డీరేటును ఇంకను హెచ్చింపవలెనని బలవంత పరచుటకుపూర్వము ప్రభుత్వమువారు ఈవిషయములనన్నిటిని ఆలోచించవలసియున్నదని రామలింగంచెట్టిగారు నుడివిరి.

చట్టగారింకను ప్రసంగించుచు, క్రొత్తఅప్పుల దరఖాస్తుదారులకు ఋణములు పుట్టుటకుగాను ప్రతినెలయును కావలసివచ్చు మొత్తములను తాత్కాలికముగ నర్థబాటుచేయుటయందు బ్యాంకువారు కొనసాగిన కృషి లకును, జనులు ఆస్తిని లాలోచీక్రయముల ద్వారాయించు కొనుచున్నారు. ఇట్టి అకార్యము తొలగించుటకుగాను, ప్రభుత్వమువారు, ప్రవేశపెట్టనున్న వడ్డీవ్యాపారుల చట్టమునందు, తగిన లెఖ్ఖల రిజిస్టరుల నుంచుటకును, లెఖ్ఖలతనిఖీలకును, వడ్డీ వ్యాపారులకు లైసెన్సుల పద్ధతిని ప్రవేశపెట్టుటకును తగిన నిబంధనల నేర్పరుపవలెను. ఇట్టి పద్ధతి ఇదివరకే కొన్ని రాష్ట్రములలో గలదు. ఈ రాష్ట్రమునగూడ ప్రవేశపెట్టుచో, చాలవరకు చిక్కులు తీరును. అని రామలింగం చెట్టిగారు నుడువుచూ ప్రధాన మంత్రిగారిని, సభకు ప్రారంభోత్సవ మొనర్పవలసినదిగా గోరిరి.

ప్రధానమంత్రి

ప్రధానమంత్రి గౌ॥ సి రాజగోపాలాచారిగారు మహాసభ ప్రారంభించుచు, ప్రభుత్వమువారు సహకారోద్యమ వ్యాప్తియందు చాల ఉత్సాహులై యుండిరని నుడివి, భూమితణఖా బ్యాంకువారి రాష్ట్రమున ప్రజల కొనర్చుచున్న మహోపకారమును ప్రశంసించిరి. ప్రభుత్వమువారీ బ్యాంకువకు సహాయ మొనర్చుట కెల్లపుడును గూడ తోడ్పడుచునే యుందురని వాగ్దాన మొనర్చిరి. సహకార పరపతి సంఘములు ప్రజల కొనర్చుచున్న సౌకర్యములను కొనియాడుచు, వాని సహాయములేకుండ దేశీయాభివృద్ధిని సాధించుట ఏప్రభుత్వమునకును గూడ దుస్సాధ్యమనిరి. మదరాసురాష్ట్రమున నీసహకారోద్యమ మింతజయప్రదముగ నిర్వహింపబడినట్లు మరేరాష్ట్రమునను నిర్వహింపబడి యుండలేదు.

రైతుఋణ పరిష్కార శాసనమును సరించి ప్రసంగించుచు, ఆ చట్టమును ఉభయ శాసనసభలయందును ఆంగీకరింపజేయుట అంత సులభమైన పనిగాదనియు, ఏదో విధముగ మంత్రివర్గమువారు ఆ చట్టమును శాసనము గావించగల్గిరి కనుక, ఇకమీద, నా చట్టము క్రింద తగ్గింపబడిన ఋణముల తీర్చుటకు రైతులకు పరపతి సౌకర్యముల కల్పింపవలసి యున్నదనిరి. ఈ విషయమున గూడ చట్టనిర్మాణము అనేకచిక్కులతో కూడుకొని యున్నదనియు వివాదముల కాస్పదమైనదనియు నుడివిరి. బ్యాంకువారు, వడ్డీరేటును హెచ్చించుటవలన రైతులకు కష్టమేననియు, రైతులు హెచ్చువడ్డీరేటుల చెల్లించజాలరనియు నుడువుచు, కాని, అధమము నూటికి 2½ చొ॥న నైన వడ్డీరేటులో వ్యత్యాసమున్నచోగాని, బ్యాంకు వ్యవహారములు సౌష్ఠవముగ నడువజాలవనిరి. ఈ విషయమున ప్రభుత్వమువా రవలంబించిన వైఖరి సరియైనదే ననిరి. వ్యాపారములలో లాభములుదీయు మధ్యమనిషిని తొలగించవలెనను సిద్ధాంతమంత సరియైనది గాదనియు, వారును సాంఘికజీవితమున చాల అవసరమేననియు, ఇతరుల నధికముగ బాధింపకుండ న్యాయమగు లాభములతో సంతృప్తిపడి, సంఘమునకు సేవచేయు మధ్యమను వ్యవలవలన గలుగు నష్టమేమియును లేదనియు నుడివిరి. వడ్డీ వ్యాపారుల నంతగ ద్వేషింపరాదనిరి. సహకార మెంత వ్యాపించినను వడ్డీ వ్యాపార మొనర్చు వ్యక్తుల పూర్తిగ తొలగింపట సాధ్యముగాదనిరి.

తీర్మానములు

మధ్యాహ్నము తిరిగి సమావేశమైనపుడు, సభవారు చిత్తు తీర్మానముల చర్చించి పరిష్కరించిరి. ఋణము కొరకు దరఖాస్తుచేయు రైతులనుండి 1/20 వంతును పేరు ధనముగా వసూలు చేయుట రైతులకు కష్టముగనున్నదా యను విషయమును సహకార విచారణపంథమువారి పరిశీలనకు పంపవలెనని నిర్ణయింపబడెను. బి. తరగతి వాటాలపై ప్రవేశరుసుమును, ట్రాన్సఫరు ఫీజులను వసూలు చేయకుండ రద్దుచేయు విషయము ప్రైమరీ బ్యాంకుల నిర్ణయమునకు వదలివేయబడెను. భూమి తణఖా బ్యాంకుల వలని గలుగు లాభముల గురించి రైతులలో ప్రచార మొనర్పుటవసరమనియు, ప్రభుత్వాధికారులు, ప్రాథమిక బ్యాంకుల అధికారులు ఈ విషయమై శ్రద్ధ వహింపవలెననియు తీర్మానింపబడెను, భూమి అభివృద్ధికి గూడ, ఇకమీద బ్యాంకులు ఋణ మొసగవచ్చునని తీర్మానింపబడెను. ప్రత్యేకముగ నిర్ణయింపబడిన సబు డిప్యూటీ రిజిస్ట్రారులకు, రు 2 వేల వరకు అప్పు దరఖాస్తు శిఫార్సు చేయుట కధికార మొసగబడెను.

ఋణదాతలను పిలిపించి దరఖాస్తు దారుని బాకీ లెఖ్ఖల పరీక్షించుటకును, ప్రైమరీబ్యాంకు అగ్రగణ్యతున కధికార మొసగుటకును ఋణదాతలు బాకీదారులకు లెఖ్ఖల వివరముల దెలుపుచుండవలెనని నిర్ణయించుటకును, శాసన మొనర్పవలెనని తీర్మానింపబడెను. రైతు ఋణపరిష్కార శాసనమునకు అధ్యక్షుని ఉపన్యాసమునందు సూచింపబడిన రీతిని సవరణ చట్టము నుపపాదింపవలెనని సభవారు ప్రభుత్వమువారిని గోరిరి. ప్రైమరీ బ్యాంకులు గోరుచో పేదర్జాతుల సందర్భమున వాయిదాలను 25 వత్సరముల వరకును పొడిగించుట కధికార మొసగవలెనని సభవారు ప్రభుత్వమువారిని గోరిరి.

భూమి తణఖాబ్యాంకుల యెదుటనున్న అప్పు దరఖాస్తుల సత్వరముగ పరిష్కరించుటకుగాను సభవారు మరికొన్ని తీర్మానములు గావించిన పిదప, ప్రాథమిక బ్యాంకులన్నియు తమసిబ్బందికి ప్రావిడెంటుఫండు నేర్పరుప వలెననియు, ఋణముల పరిష్కారపు బోర్డులలో ప్రాథమిక భూమి తణఖా బ్యాంకులకుతగిన ప్రాతినిధ్య మొసగవలెనని ప్రభుత్వమువారిని గోరవలెననియు తీర్మానించిరి.

అంతటితో నాటి సమావేశము ముగిసెను

జెయిలుజీవితము

జరుగవలసినమార్పులు

శ్రీ. యస్. సోమేశ్వరరావుగారి అభిప్రాయములు

చెన్నపట్నం, ఫిబ్రవరి 13:-

శ్రీ సోమేశ్వరరావుగారు జార్జిటవునుమేజిస్ట్రేటువారిచే పోలీసు కేసుపైని 25రూపాయలు జరిమానా విధింపబడి దానిని చెల్లించకయు ఆరు మాసములు జామీనునీయ నిరాకరించియు జెయిలునే వరించి అక్కడ యుండిరి. వారిని కిందటి శుక్రవారం సాయంత్రం యెట్టిమరతులులేకుండ విడుదల జేసిరి. వారు జెయిలులోనున్న కాలమున అచట జీవిత మేవిధముగ నుండెనో యింకను యెట్టి మార్పులు రావలెనో యీ క్రిందివిధముగ దెల్పుచున్నారు:-

ప్రస్తుతకైదీలకు, పాతకైదీలకు, గొప్పతేడా ఏమీకనబడ్డంలేదు. ఒక్కమార్పుమాత్రం జరిగింది. అది కాస్త మజ్జిగ, అన్నం, పులుసు కొద్ది బాగులాపడింది. కాని పాతవిధానా లేమీలేదు.

ప్రస్తుతం ప్రభుత్వంవారు గానుగలాగేపనితీసివేసినప్పటికిని తిరుగలిపనిపరుట, రోళ్లుపూడ్చుట, పెక్కులకు నీళ్లుపోయుట, మొదలైనపనులు చేయించుట మానలేదు. వార్డర్లు, జైలు ఆఫీసర్లు మామూలుగానే ఖైదీలను హింసించుచున్నారు. ఖైదీలతో సంభాషించునప్పుడు, మర్యాదలేకుండానే మాట్లాడుతున్నారు. పైగా ఖైదీలు వారి వారికష్టాల్నిగురించి చెప్పకుంటుంటే, వాళ్లను తీసుకొనిపోయి బేడీలువేయుట, ఒంటికొట్టులో లాకప్‌చేయుట చేయుచున్నారు. ముఖ్యంగా, రాయవేలూరు, బళ్లారిజైళ్లలో ఖైదీలను జైలు అధికారులు చాలాహింసించుచున్నట్లు, కొట్టుచున్నట్లునూ, వారికిచేరవలసిన భోజనసదుపాయాలు కూడా సరిగా యివ్వకుండునట్లును, చేస్తున్నారని, జెయిలులో ప్రతిఖయిదీ చెప్పుచున్నాడు. ప్రతిఖయిదీకి జయిలులోకి ప్రవేశించగానే, క్రొత్తడ్రస్సు రెండుజతలు యివ్వవలసియున్నప్పటికి మాఅచ్చుహులీలందరికినీకూడా, మురికితో కూడిన, చిరిగిన, డ్రెస్, వకటి జేబుదొంగలకయి ప్రత్యేకించబడిన డ్రస్సు వకటి యిచ్చారు. మామూలు ఖయిదీలు దుస్తులుకూడా చాలా అసహ్యంగానే ఉంటున్నాయి. వారికి సరిగా యివ్వవలసినదుస్తులు ఇచ్చుటలేదు.

ఇక ఖయిదీలచదువు విషయాల్లోకూడా పాత పద్ధతిగానే యున్నది. ప్రతి ఖయిదీచేత రోజుకు 7 గంటలు పనిచేయించి రోజుకు ఒక గంట మాత్రమే చదువుకు అవకాశం యిస్తున్నారు. కాని ఆగంటలోను అరగంట (ఫైలు, రైజ్, డిన్) శిక్షణక్రిందనే సరిపోతోంది. అందులోను కొన్ని జెయిళ్లలో కొన్ని మాతృభాషలకు ఉపాధ్యాయులే కొద్దిగా చదువుకొన్న ఆభాషా ఖైదీలచేతనే చెప్పించుచున్నారు. యీ విధానం మారాలి. మదరాసు జైలులో ఆంధ్రులు ఖైదీదగ్గరనే చదువుకోవలసిన స్థితిలో ఉన్నారు. ముఖ్యంగా, కొంతమందిని ఖైదీలు కూడా హిందీ చదువుకోవాలనే కుతూహలాన్నికూడా కనబర్చారు. కాబట్టి ప్రభుత్వంవారు, వెంటనే చదువుకోవడానికి యెక్కువ అవకాశాలు, కల్పించి, హిందీ ఉపాధ్యాయుని కూడా నియమించితే బాగుంటుంది.

ఇక ఖైదీల్ని చూడడానికిగాను వారివారి బంధువులు చాలా డబ్బు ఖర్చుచేసుకొని దూరదేశాలనుంచి వస్తూంటే వారికి న్యాయమైన అవకాశం యివ్వటంలేదు. పులిబోనులాగా వారికి 2 అడుగులదూరంగా బోనులో నిలబెట్టి 10 నిమిషములు అవగానే గెంటివేస్తున్నాడు. అలాకాకుండా ఒక అరగంటసేపు అయినాయిస్తూ ఒక గదిలో సుఖముగా కూర్చొని మాట్లాడడానికి అవకాశంకల్పిస్తే బాగుంటుంది.

పేపరుసదుపాయాలు

జైళ్లలో ప్రస్తుతం A. B. క్లాసులవాళ్లకే పేపర్లు యిస్తున్నారు. కాని ఆ పేపర్లనైనా సరిగా యిచ్చుటలేదు. ఇంగ్లీషుపేపర్లుమాత్రం కొద్ది కత్తిరింపులతో యిస్తున్నట్లు తెలియుచున్నది. తెలుగుపత్రికలను ½ భాగం కత్తిరించి నడువడానికి వీల్లేకుండా చేస్తున్నారనియును (A. B.) క్లాసు ఖైదీలు గోలపెడుతున్నారు. ఈ అన్యాయాన్ని ఖండించి (సి) క్లాసు ఖైదీలకుగూడా వార్తాపత్రికలనైనా చదువుకోడానికి అవకాశంకల్పిస్తే బాగుంటుంది.

భోజనసదుపాయాలు

జైళ్లలో ప్రస్తుత (సి) తరగతి ఖైదీలకు మూడుతరగతులుగా భోజనం పెడుతున్నారు. అనగా రాగి, జొన్న, బియ్యము, కొని, రాగి, జొన్న భోజనం యివ్వబడ్డ ఖైదీలపాట్లు చెప్పుట కష్టం. ప్రభుత్వంవారు దీన్నిగమనించి, రాగి, జొన్న, రద్దుచేసి అందరికి బియ్యంఅన్నముసే ఏర్పాటుచేస్తే చాలా బాగుంటుంది. ఏర్పాటు చేస్తూ వారివారి, భోజనము జైలురూలుప్రకారం సరిగా చేరుతున్నది లేనిది ప్రభుత్వం తగుమైనచర్య తీసుకొంటుండాలి.

ఒకప్పుడు కాంగ్రెసువారంతా జైళ్లు ప్రజలను పశువులుగామార్చే, బందిఖానాలనియు, మన ప్రభుత్వంవస్తే తక్షణం మార్చవలసి వుంటుందని జెప్పారు. కాని యీరోజు జైళ్ళపద్ధతి చూస్తే కొంచె మించుమించుగా పాతపద్ధతిగానే ఉన్నాయి. అలాకాకుండా తక్షణమే జైళ్లలోని ఖైదీలకు సరియైన విజ్ఞానానికి, పారిశ్రామిక శిక్షణానికి, అవకాశాలిస్తూ విషయాలనుగురించి ప్రభుత్వంవారు శ్రద్ధతీసుకోవాలని కోరుతున్నాను

చూశైమిల్లు తగాదా

మదరాసు, ఫిబ్రవరి 13 —

మదరాసు కార్మికసంఘ కార్యదర్శులు యిట్లు వ్రాయుచున్నారు:-

గత సంవత్సరముపైగా చూశైమిల్లులో కొందరు పనివారు ఖాయమగు ఉద్యోగమున లేక పనిజేయుచున్నారు. వారికి ఖాయమగు కార్మికులకు జేతనము విషయమున లేడాయున్నది. కాని పనిగంటలు చేయవలసిన కార్యభారము మున్నగు విషయములు ఎల్లరకు సమానములే. నిర్వహింపవలసినపనిలోను, పనిగంటలలోను భేదములేనపుడు జీతమున యితరసౌకర్యములందు లేడాయుండకూడదని వారు మిల్లు అధికారులను కోరిరి. కాని మిల్లుకు తగినంత ఆదాయములేదను కారణమున అధికారులు కార్మికుల కోర్కెలను తృప్తిపరుచకుండిరి. ప్రభుత్వమునకు యీ విషయములు తెలిసి మధ్యవర్తిత్వము జరిగెను. కాని దానివలన కూడా ప్రయోజనము లేకపోయెను. తుదకు మిల్లుపనివారు 9 వ తేదీని మిల్లులోనే కూర్చుండి పనిజేయకసమ్మెసాగించిరి. సాయంకాలము గా॥ గిరివచ్చి పనివారలయింటికి వెళ్లి రెండవరోజుకు పనికిరమ్మని నచ్చచెప్పిరి. వారు మిల్లుఅధికారులతో మాట్లాడి తగాదాపరిష్కారమునకు పూనుకొనిరి. రెండవరోజు పనివారు మిల్లుకువెళ్లగా వారిని పనిలోచేర్చుకోలేదు. ఈ విషయము యూనియనుఅధికారులు గిరిగారికి దెలుపుకొనిరి. 10 రోజులలోగా అనగా ఫిబ్రవరి 21 లోగా తాను మిల్లుఅధికారులతో తగాదా పరిష్కరించుటకు యూనుకొనునట్లును, అప్పటికి తగాదాపరిష్కారము కానియెడల పనివారలు తమయిష్టమువచ్చినట్లుచేయువచ్చునని గా॥ గిరిగారు తెలుపుటచే పనివారు మిల్లులో 21 వ తేదీవరకు పనిజేయుటకు సమ్మతించినట్లు దెలుపబడుచున్నది. వారికి న్యాయముకలుగజేయబడునని పనివారుఆశించుచున్నారు. అట్లులేనియెడల 21 వ తేదీ తరువాత సమ్మెజేయుటకు నిశ్చయింతురు.

ఉద్యోగులనియామకములు

చెన్నపురి, ఫిబ్రవరి 13:—

సైదాపేట టీచర్శుశిక్షణశాల సెకండరీ శిక్షణ హెడ్‌మాష్టరు యస్. ముత్తుకృష్ణయ్యరు 1939 ఫిబ్రవరి 13 తేది నుంచి రాజమండ్రి ట్రేయినింగు కాలేజియందు లెక్చెరరుగ నియమింపబడిరి.

డా. లక్ష్మీపతిగారి సంచారము

మదరాసు, ఫిబ్రవరి 13.-

శ్రీ తపసిబాబా డా. యస్. యస్. పరంజిపైగారు కలకత్తా మెయిలులో నేడుదయమున మదరాసుకు వచ్చిరి.

వారు డా. ఏ. లక్ష్మీపతిగారు లేపు బొంబాయి ఎక్స్‌ప్రెసులో ఆదోనికి వెళ్లెదరు. వారు దత్తమండలములలో యీ క్రింది కార్యక్రమము ననుసరించి సంచార మొనర్తురు. కర్నూలు ఫిబ్రవరి 15. బళ్లారి. 16. నంద్యాల (మహానంది)17. సత్తిపామిడి, అనంతపూరు 18, కడప 19 మదనపల్లి తిరుపతి కాళహస్తి 20. తిరువళ్లూరు మదరాసు, 21 తేదీలు.

'GOLDEN STAR'
BRAND
Condensed Sweetened full cream milk

"బంగారు నక్షత్రం"

మార్కు

మీ గడ గడ్డ పాలు

మీరు మీగడ గడ్డపాలు కొనునప్పుడు "బంగారు నక్షత్రం" మార్కు పాలనే కొనుడు. ఏలననగా? ఆ "బంగారు నక్షత్రం" మార్కు పాలు డెన్మార్కు దేశములో ఆరోగ్యమైన, బలిష్ఠమయిన ఆవులనుండి తయారుచేయబడినది. యీ పాలు చాలా శ్రేష్ఠమయినవనీ, యీ "బంగారు నక్షత్రం" మార్కు పాలలో 9½% కంటె, ఎక్కువ, పుష్టినొసంగు పదార్థమున్నదని యీ "బంగారు నక్షత్రం" మార్కు పాలనే వాడమని ప్రఖ్యాతి పొందిన శిశుపోషణ వేత్తలు (Famous Child Specialists) శిఫార్సుచేసి యున్నారు గనుక.

అన్నిదుకాణములలో దొరుకును. వెల ఛు 0-6-9 వేయేల? వెల స్వల్పము. ఫలమధికము

Distributors:—

శ్రీపాద నరసింహం బ్రదర్సు.

వేగముకలది

నిరపాయకరమైనది

రాలీ సైకిల్ కొంటే కష్టము లేకయే నిరపాయకరముగ పైళ్లే తరబడి ప్రయాణము చేయవచ్చును. ప్రఖ్యాతిచెందిన ఈ సైకిల్‌నందు నమ్మకమైన గట్టి ఫ్రేములు, మంచి స్ప్రింగ్ గలిగిన సీటు, క్రోమియం ప్లేటెడ్ స్పోక్స్, యింకను నాణ్యమైన సామానులు యేర్పాటు చేయబడినవి. అందునందు, పనితనమునందు రాలీ సైకిల్ అత్యుత్తమమైనది. అయి నప్పటికి దాని ఖరీదు అందరికి అందుబాటులో నున్నది.

అన్ని పెద్ద సైకిల్ షాపులలోను దొరుకును.

రాలీ శ్రేష్ఠతనమునకు ముఖ్యమైన పాయింట్లు

1-వ పాయింటు

బ్రేకులు. ప్రతి రాలీ సైకిల్‌నందు సులభముగ పనిచేయు రిమ్ బ్రేకులు అమర్చబడినవి. చాలకాలము పనిచేయు బ్రేక్ బ్లాకులు.

RALEIGH

లండన్ ఉక్కుతో చేయబడిన సైకిల్

ఆర్థిక, వ్యాపారవిషయములు

లండను మార్కెట్టు

(రూ. ప్రెస్. కేబిల్)

లండను, ఫిబ్రవరి 13:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారము తక్కువగా నుండినందున ధరలు పడిపోయెను. గిల్టు ఎడ్జి సెక్యూరిటీలు మాత్రము నిలుకడతో నుండెను. మోటార్ల వాటాల వెల పెరిగెను. నారమరలవెల తగ్గియుండెను. సెలవురోజగుటచే వాల్ స్ట్రీటు మూయబడెను.

బంగారు వెండి ధరలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, ఫిబ్రవరి 13:—

వెండి 100 తులములకు తయారు	52 11.0
మొదటి వాయిదా (డ్యూటీతో)	52 9.0
రెండవ వాయిదా ,,	52 6.0
టంకాల బంగారు తయారు తు 1-కి	37 0 6
మొదటి వాయిదా (డ్యూటీతో)	37-1-3
రెండవ వాయిదా	37-1 6
పవరను ఒకటికి	28-11-6

(రూటరు) లండను, ఫిబ్రవరి 13:—

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	20-3/8	20-7/16
వాయిదా	19 13/16	19-3/4
కొన్నుబార్ బంగారు పా.	7 8 5	7 8 4½

వేరుసెనగలు

చెన్నపురి, ఫిబ్రవరి 14:—

కోరమాండల్ మెషిన్ పప్పు ఫ్రెంచి	25-0-0
,, క్రొత్తది మెషిన్	
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి) ఎక్సుపెల్లర్	
ప్రొద్దుటూరు రకి	44-0-0
ఎస్సుబార్ రకి రూ.	44-0-0
జెంజిలీ ఆయిల్ (కరంగల్) టిన్	5 0 0
పెంకాయనూనె కొండి కొచ్చిరకము 500 పౌనులు గలది వెల	
కొలంబో	55-8-0 56-0-0
కుప్పులనూనె (39½ పౌనుల రూపాలు గల డబ్బా) కరంగల్ రకము ప్లాటులేదు	
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు ఫర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు	
కలది	65-0-0 65-8-0

(రూటరు) లండను, ఫిబ్రవరి 13:—

కోకమాండల్ తీరపు వేరుసెనగ టన్ను 1-కి	కడపటిధర	నేటిధర
	10-8-3 మార్చి	10-8-9
	విక్రేతలు	విక్రేతలు
	10-10-0 ఏప్రిల్	10-10-0
	విక్రేతలు	విక్రేతలు

చక్కెర ధరలు

చెన్నపురి, ఫిబ్రవరి 14 —

చక్కెర (3 హండ్రెడ్ వైట్ బస్తా 1-కి)	
స్వదేశీ కృష్ణలో పంచదార	29-14-9
జావా రెడి	
ప్యారిస్ "యస్" షుగర్ బస్తా	29-14-9
సంబారాం ఇండియన్ షుగర్	స్టాకులేదు
రీఫైండు బ్రిటిషుచక్కెర	31 0.0

విదేశధరలు

(రూటర్ ప్రత్యేక సర్వీసు)

లండను స్టాక్ మారకము

లండను, ఫిబ్రవరి 13:—

	కడపటిధర	నేటిధర
యూపాయిపత్రములు 3½% పా	71½	71½
కన్సోల్స్ 2½% పా	70-1/4	70⅛
కన్వర్షనులోను 3½% 1961	98⅛	98⅛
యుద్ధపత్రములు 3½ 1952 పా	97½	97½
ఫుండింగులోన్ 4% 1960/90	108	108⅛
నిక్టరీ బాండ్లు 4% పా	107¾	107¾
చార్టర్డు బ్యాంకి ఐ. ఎ. ఆండ్ సి.	9¾	9¾
తూర్పరకి బ్యాంకు పా	6/-	6/-
హాంగ్ కాంగ్ షాంగేబ్యాంకు పా	81½	82½
నేషనల్ బ్యాంకుఆఫ్ఇండియా పా	32½	32/-

లండను మారకము

లండను, ఫిబ్రవరి 13:—

తంతెమీద	కడపటిధర	నేటిధర
లండను - న్యూయార్కు	4.68.59	4.68.59
లండను - పారిసుకు	176.94	176.94
,, బెర్లినుకు	11.68-1/2	11.68¼
,, మాడ్రిడ్	100.00	100.00
,, మాంట్రియల్	4.70-13/16	4.70-13/16
,, అమ్స్టర్డమ్	8.71⅛	8.71-1/8
,, బ్రుస్సెల్సుకు	27.74¾	27.77
,, మిలాన్	89.05	89.07
,, జురిచుకు	20.67¼	20.67¼
,, బొంబాయికి	1/5-15/16	1/5-15/16
,, హాంగాయి (కొ)	0/8-1/16	0/8
,, హాంగాయి (అ)	0/8-5/16	0/8-5/16

లివర్‌పూల్ దూది

లివర్‌పూల్, ఫిబ్రవరి 13:—

		నిన్నటిధర	నేటిధర
ఫిబ్రవరి	1939	4 71	4.69
మార్చి	,,	4.71	4.69
ఏప్రిల్	,,	4.69	4 67
మే	,,	4.67	4 65
జూన్	,,	4.62	4.60
జూలై	,,	4.58	4.55
ఆగష్టు	,,	4.55	4.52
సెప్టెంబరు	,,	4 52	4 48
అక్టోబరు	,,	4 49	4.45
నవంబరు	,,	4.50	4.45
డిసెంబరు	,,	4.51	4.47
జనవరి	1940	4.52	4.47
ఫిబ్రవరి	,,	4 53	4 48
మార్చి	,,	4 55	4.50
మే	,,	4.57	4.51
జూలై	,,	4.58	4.53
యథార్థకము హాజరు		5 07	5.01

ముగింపుసమయమున ధరలు నిలుకడగా నుండెను.

ఈజిప్టు దూది

లివర్‌పూల్, ఫిబ్రవరి 13

సాకెల్లారిడిస్	నిన్నటిధర	నేటిధర
ఎఫ్. జి. ఎఫ్. హాజరు	6.99	6 93
(అప్పర్)		
మార్చి 1939	5 79	5 75
మే ,,	5 85	5 81
జూలై ,,	5.90	5.86
సెప్టెంబరు ,,	5.90	5.86
అక్టోబరు ,,	5.81	5.77
నవంబరు ,,	5.81	5.77
జనవరి 1940	5.83	5.79
ఎఫ్. జి. ఎఫ్. ఫ్యాట్	5.96	5 87
(గీజ నెం 1)		
మార్చి ,,	6.66	6.54
మే ,,	6.71	6.61
(గీజ నెం 2)		
మార్చి ,,	6.77	6 77
మే ,,	6.86	6 86
జూలై ,,	6.93	6.92
సెప్టెంబరు ,,	6.93	6.92
అక్టోబరు ,,	6.98	6.96
నవంబరు ,,	6.98	6.96
జనవరి 1940	6.96	6 95
ఎఫ్. జి. ఎఫ్.	7.04	6.98

మార్కెటు నిలుకడగా నుండెను.

అవిసెనూనె

లండన్, ఫిబ్రవరి 13 —

	కడపటిధర	నేటిధర
పోట్టుతీసినది లండన్-హండ్రెడ్ వైటు		
,,	24/- ఫిబ్రవరి	24/-
	విక్రేతలు	విక్రేతలు
,,	28 9 మే-ఆగష్టు	28 9
	విక్రేతలు	విక్రేతలు

మార్కెటు నిలుకడగ నున్నది.

లండను ధాన్యాదులు

(రూటరు) లండను, ఫిబ్రవరి 13 —

టన్ను, టోరియా	కడపటి	నేటిధర
లేక సీడుట	11-15-0 ఫిబ్ర-మార్చి	11-15-0
	విక్రేతలు	విక్రేతలు
ఆముదపుగింజలు బొంబాయి టన్ను		
	10-12 6 ఫిబ్ర.-మార్చి	10-12 6
	విక్రేతలు	విక్రేతలు
ప్రత్తిగింజలు		
ఈజిప్టునల్లనివి	6 7 6 ఫిబ్రవరి	6-7-6
	విక్రేతలు	విక్రేతలు

సాంపినునూలు మారకము

బొంబాయి, ఫిబ్రవరి 13:—

సాంపినునూలు మారకము నేడు మూయబడును.

లివర్పూలుదూది ప్రారంభధర

మార్చి 4 67 మే 4.63

చెన్నపురి ధరలు

మదరాసు, ఫిబ్రవరి 14:—

మారకము

బి. సి. రేటు తంతి	పె 17-27/32
బి. సి. రేటు దర్శనము	17-27/32
బ్యాంకు అమ్మకము తంతి	17-29/32
బ్యాంకుఅమ్మకము దర్శనము	17-29/32
బ్యాంకు (కొనుగోలు) దర్శనము లండనుమీద	17-31/32
కొనుగోలు రేటు 3 మాసముల దర్శన వాయిదా లండనుమీద	18-1/16
కొనుగోలు రేటు 6 మాసముల దర్శన వాయిదా లండనుమీద	18-1/8

మార్కెటు నిలుకడ

ఫ్రాన్సు బ్యాంకుల (అమ్మకము) దర్శనము 1300 ఫ్రాంకులు రు 100 కు	
జర్మనీ బ్యాంకుల (అమ్మకము) దర్శనము 84 మార్కులు రు 10 0కు	
అమెరికాడాలర్సుబ్యాంకులు(అమ్మకము దర్శనం రు 287½ లు 100 డాలరులకు	
అమెరికాడాలర్సుబ్యాంకు(కొనుగోలు)దర్శనము రు 282 లును 100 డాలరులు	
సింగపూరు డాలర్సు బ్యాంకులు (అమ్మకము) దర్శనము రు 157-1/4 లు 100 డాలరులకు	
సింగపూరు డాలర్సు బ్యాంకులు (కొనుగోలు) దర్శనము రు 152 లు 100 డాలరులు	
హాంకాంగ్ (అమ్మకము)	85¾
షాంగాయ్ ,,	60
జపాను బ్యాంకులు (అమ్మకము) దర్శనము లేక తంతి రు 100 యన్	79
జావా బ్యాంకు(అమ్మకము) దర్శనము లేక తంతి 65 రు 100 లకు	
జావా బ్యాంకు (కొనుగోలు) తంతి నామకము	
ప్యారిస్ లండన్ ఫ్రాన్ 1,77.94 ఫ్రాంకులు పౌను స్టర్లింగులకు	
లండన్ - న్యూయార్కుకు లండన్ 4.68.59 పౌను స్టర్లింగుల	

వడ్డీరేటు

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీరేటు	3%
బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు	2%
బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్ రేటు	4% (14-2-1939) నుండి

గవర్నమెంటు పత్రములు

2½% 1948/52 పత్రములు	98-14-0 నుండి
3% 1963/65 గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఋణము	97-9-0
3% మదరాసు ఋణము 1941	101-14-0
3% ఇండియా గవర్నమెంటు 1951-54 పత్రములు	రు 100-14-0 నుండి
3½% ఇండియా గవర్నమెంటు రూపాయి కాగితము	రు 96-8-0 నుండి
3½% ఇండియా గవర్నమెంటు 1947-50 ఋణములు	రు 104-10-0 నుండి
4% ఋణము 1943	107-10-0 నుండి
4% ఇండియా గవర్నమెంటు 1960-70 ఋణములు	రు 110-8-0 నుండి
3½% ఇండియా గవర్నమెంటు 1955-60 ఋణ పత్రములు	రు 117-12-0 నుండి
5% ఇండియా గవర్నమెంటు 1939-44 ఋణములు	రు 101-1-0 నుండి
5% ఇండియా గవర్నమెంటు 1940-43 ఋణములు	రు 104-10-0 నుండి
5% ఇండియా గవర్నమెంటు 1945-55 ఋణములు	రు 114-12-0 నుండి
5% ఇండియా గవర్నమెంటు బాండ్లు	రు నుండి
3% గవర్నమెంటు ఆఫ్ మైసూరు 1956-61	100-14-0 నుండి
3½% మైసూరు స్టేటు ఋణములు 1951-58	రు. 105-8-0 నుండి
4% మైసూరు స్టేటు 1958-63 ఋణములు	రు 111-14-0 నుండి
5% మైసూరు సంస్థానపు 1955 ఋణపత్రములు	రు 124-14-0 నుండి
5½% మైసూరు ప్రభుత్వ 1938 ఋణము	రు నుండి
6½% మైసూరు ప్రభుత్వ 1940 ఋణము	రు 107-4-0, నుండి
6½% మైసూరు ప్రభుత్వ 1941-51 ఋణపత్రము	111-8-0 నుండి
5% కొచ్చిను గవర్నమెంటు 1948-53 ఋణము	107-12-0 నుండి
3½% తిరువాంకూరు ఋణము 1956-61	నుండి 102-15-0
3½% కొచ్చిను గవర్నమెంటు 1956	103-4-0 నుండి
3% మద్రాసు గవర్నమెంటు 1952 ఋణము	99-10-0
3% మద్రాసు ఋణము 1953	99-11 నుండి

మద్రాసు లోహపు మార్కెటు

(స్వకీయవిలేఖరి)

మద్రాసు, ఫిబ్రవరి 14:—

ముల్లతేగెలు:—80/85 పౌనులచుట్ట రూ 9-4-0

జింకుమలాముకేకులు:—డోరియాకేకులు 6, 7, 8, 9, 10, × 24 హండ్రెడు వెయిటు రూ 11-12-0

సాదాకేకులు:—26 గేజి హండ్రెడ్ వెయిటు రూ 14-4-0

మెటల్‌షీట్సు గుండ్రనివి చదరమైనవి

(హండ్రెడ్ వెయిట్)

యం. యస్. గుండ్రనివి	3/16	9-8-0
డిటో	1/4	8-12-0
డిటో	5/16	7-12-0
డిటో	3/8	7-4-0
డిటో	½	6-12-0
డిటో	¾	6-12-0
డిటో	5/8	6-2-0
డిటో	7/8 నుండి 2	6-4-0

యం. యస్. చదరమైనవి:—

(హండ్రెడు వెయిట్)

డిటో	3/16	10-4-0
డిటో	¼	9-0-0
డిటో	5/16	8-0-0
డిటో	3/8	7-8-0
డిటో	½, 5/8 నుండి 2	6-4-0

కడ్డీలు (హండ్రెడువెయిట్)

పలకకడ్డీలు	¾ × ¼ 8-8 0
డిటో	1 × 3/16 8-12-0
డిటో	1 × ¼ నుండి 2 × ¼ 6-4-0
డిటో	1 × 3/8 నుండి 2 × ⅜ 6-4-0
స్వీడిష్‌కడ్డీలు	1 × ¼ నుండి 4 × ½ 17-8-0
ఆక్సిల్ కడ్డీలు	1¼ నుండి 2 6-4-0
స్వీడిష్ ఆక్సిల్‌కడ్డీలు	1¼ నుండి 2 17-8-0
స్ప్రింగు ఉక్కు	1 × 1/4 నుండి 2 × ½ 11-0-0
సగముగుండ్రనికడ్డీలు	½ × 3/8 నుండి ¾ × 3/8 10-12-0
డిటో	1¼ × మరి 1½ × ½ 10-12-0

(ఉక్కు రేకులు హండ్రెడు వెయిటు)

కట్ట 1 కి 2 రేకులు	45-0-0
డిటో 3 రేకులు	52-0-0
డిటో 4 రేకులు	52-0-0
డిటో 5 రేకులు	50-0-0
డిటో 6,7 రేకులు	53-0-0
డిటో 8,9 రేకులు	56-0-0
డిటో 10, 11 రేకులు	56-0-0
డిటో 12 రేకులు	58-0 0
డిటో 13 రేకులు	60-0-0

మేకులు (హండ్రెడు వెయిటు)

లాడము మేకులు ఒకసున్న	47-8-0
డిటో రెండుసున్నలు	47-8-0
డిటో నెం. 1	47-8-0

తీగెమేకులు ఒక హండ్రెడ్ వెయిట్ కేసు ఒకటికి రూ 13-0-0.

బొంబయి షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, జనవరి 13:—

మారకము

తంతిద్వారా (తయారు)	పి 1-5-29/32
	పి 1-5-29/32
డిమాండు బ్యాంకిబిల్లు	పి 1/6-1/32
న్యూయార్కు టి. టి.	286

ఎప్పటికప్పుడు హాజరు వడ్డీ 2½%

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, ఫిబ్రవరి 13:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో బ్రోచ్ (ఏప్రిల్-మే-1939) ప్రత్తిధర రు 152-4-0 లతోను ప్రారంభ మైనది.

ధర నిలకడగా ఉండెను. ముగింపుధర లీ క్రిందివిధముగా ఉన్నవి:—

	రు. అ. పై
బ్రోచ్ ఏప్రియల్ మే (1939)	150-12 0
,, జూలై-ఆగష్టు	152 0 0
ఉంగ్రా మార్చి	138-12-0
,, మే	139-0.0
బెంగాల్ మార్చి	114-12-0
,, మే	115-4-0
బ్రోచ్ (ఏప్రిల్-మే) అత్యధికధర	151-14-0
,, అత్యల్ప ధర	152-8-0

బెంగుళూరు మార్కెటు

బెంగుళూరు, ఫిబ్రవరి 13:—

ఇండియా గవర్నమెంటు సెక్యూరిటీలు పన్ను చెల్లింపవలసినవి

నూటికి	సంవత్సరము	రేటు
2¾%	1948-52	98 15-0
3%	1941	101 14 0
3%	1951/54	100 15 0
3½%		96 12-0
4½%	1947-50	104 11 0
4%	1943	107 11.0
3%	1960/70	110-10 0
4½%	1955/60	117-14-0
5%	1940/43	104-11 0
5%	1939/44	101 2 0
5% (మినహాయింపు)	1945/55	114 14-0
3% ఋణము	1952	99 11 0
3%	1953	99-11-0

మైసూరు గవర్నమెంటు సెక్యూరిటీలు పన్నునుంచి మినహాయింపవలసినవి

సరాసరి రుసుము

6½%	1941/51	2-8-0	1 1 4.0
6¼%	1943	2-2-10	107-2-0
5%	1955	3-1-0	124 15 0
4%	1953/63	3-0-0	111 14 0
3½%	1951/58	2-15-0	105 8 0
3%	1956/61	2-15-6	100-14-0
5%	షిమోగా రైల్వే ( ) 1945		104 12.0
5%	కొచ్చిన్	43/53	107-12 0
3½%	,,	56/61	102-12-0
4%	మైసూరు ఎల్. ఎమ్. 1960		112-8-0
4½%	1960		108 10.0
4%	1965		104-12-0
3½%	బెంగుళూరు సిటి మునిసిపల్		100-8-0
3½%	మైసూరు డిస్ట్రిక్టుబోర్డు		100 4-0

వాటాలప్రకటనము

(చెల్లించినవి పెట్టుబడి)

బ్యాంకులు		నేటి ధరలు
ఇంపీరియల్ యస్. పి. రు	500	1534 0 0
ఇంపీరియల్ కొండి	125	369 0 0
రిజర్వు బ్యాంకు	100	111 8 0
ఇండియా	50	145 0
ఇండియన్	50	117-10-0
,,	10	24-8-0
మైసూరు	100	280 0-0
ఇండస్ట్రియల్	25	6-4-0
దేవాంగ	10	7 6-0
సెంట్రల్	25	33-4 0
పాలై సెంట్రల్	15	17-10 0

ఇన్సూరెన్సు

యేషియాటిక్	5	రు 5 8-0
ఓరియంటల్స్	200	4210-0 0
న్యూ ఇండియా	15	35 0-0
వాల్కన్	10	7 10-0

మిల్లులు

బెంగ్లూరు ఆర్డినరి	100	168-0-0
,, ప్రిఫర్డు	100	113 0 0
బకింగహాం ఆర్డినరి	100	196-0-0
,, ప్రిఫర్డు	100	163 0 0
గోగాక్	100	139-0 0
మినర్వా	100	59 0-0
మహారాజా	50	83 0-0
కృష్ణరాజేంద్ర	25	3-4-0
సీతారామ్	100	36-10-0
కొంబోడియ అ	10	8 8 0
వసంత్	100	102 6-0
,,	100	110 6.0
రాజలక్ష్మి అ	500	52-8-0
,, పి	50	53-10-0
కోయంబత్తూరు దూది	100	84 0-0
కాళీశ్వరరుమిల్సు	100	274-0 0

డిబెంచర్లు

7 1/1 6/1 తరుచిశ్రీరంగం(1940)	100	106-0-0
5½ మినర్వా మిల్సు 35-40	500	504-0-0

ఇతరములు

లిటల్ ఓరియంటల్ బాష్	10	1-14-0
బీవరప్ ఆర్డినరి	75	53-0 0
డిటో ప్రిఫర్డు	100	102 0-0
తాతా హైడ్రో ఆర్డినరి	100	145-0 0
డిటో ప్రిఫర్డు	100	146-0-0
తాతా యినుము ఆర్డినరి	75	253-0 0
,, డెఫర్డు	30	1114 0-0
,, మొదటి ప్రిఫర్డు	150	208-0-0
,, రెండవది	100	156 0-0
బి. సి. రైల్వే	25	19 0-0
బెంగుళూరు ప్రెస్	100	78-0-0
బార్టన్‌సన్స్ ఆర్డినరి	10	1 12-0
డిటో ప్రిఫర్డు	10	2-4-0
స్పెన్సర్స్ ఆర్డినరి	10	3-0-0
డిటో ఏ ప్రిఫర్డు	10	8-10-0
డిటో బి ప్రిఫర్డు	10	6 14-0

మదరాసు బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఫిబ్రవరి 15

పవరను 1-కి (టోకుధర)	23-12-9
పవరను 1-కి (చిల్లరధర)	23-13 0
మింటుబార్ గోల్డు తులము 1-కి (వా)	37-0-9
,, ,, (రెడి)	36-14-9
గోల్డుమూసా తులము 1-కి	36 7-9
వెండి ,, (రెడి)	53-10-0
సీమవెండి తులము 100-కి (వాయి)	52-8-0
వెండి తులము 1-కి	0-8-9

శ్రీ కృష్ణరాజేంద్రమిల్లు నూలు ధరలు

మదరాసు, ఫిబ్రవరి 15 —

నెం 12½ రు 10 రతులు పె 1 కి రు.		3-6-0
20	10 రతులు ,,	4-0-0
30	10 రతులు ,,	5-2-0
40	10 రతులు ,,	6-0-0

విదేశమారకములు

లండను, ఫిబ్రవరి 13:—

నేడుదయమున ధరలు

న్యూయార్కు	4.68 56
ప్యారిస్	176.94
బర్లిన్	11.67¾
మాడ్రిడ్	100.00
ఆమ్స్టర్డాము	8.71⅝
వెండి	20-7/16 19-8/4
బంగారు	7-8-4½

న్యూయార్కు తూదిమార్కెటు మూయబడెను.

లివర్పూలుదూది మగింపుధర మార్చి 4.69 (రూటరు)

మద్రాసుస్టీమరువార్తలు

మద్రాసు హార్బరులోని స్టీమర్లు

పేరు	వెళ్లుస్థలము	బయలుదేరుతేదీ
		ఫిబ్రవరి
ఎరిమ్పురా	(రంగూను)	17
డొమాలా	(మార్సెయిల్సు, లండన్)	

మదరాసుకు రానున్న స్టీమర్లు

		ఫిబ్రవరి
లక్ష్మి	(ఆఫ్రికా)	15
డుమానా	(కలకత్తా)	15
నగారా	(కలకత్తా, రంగూను)	16
ఎంప్సు	(మార్సెయిల్సు)	16

మైసూరు ఇండస్ట్రీస్

పేపరు	10	10-4-0
లాంపు పనులు	10	7 6-0
స్పనుసిల్కు	10	8 4-0
గాజుసామాను మట్టిపాత్రలు	⅞	6-0-0
టుబాకో	10	8-4-0

ఎలెక్ట్రిక్

అజ్మీరు	10	17-6-0
వేలూర్	10	10-4 0
,, 6%	7	7-0-0
,,	10	10-0 0
తిరుచునాపల్లి	100	180-0-0
తిరుచినాపల్లి శ్రీరంగం	10	18 0-0
విశాఖపట్నం	50	65-0-0
,, ప్రిఫర్డు	100	115-0-0
కుంభకోణము	10	11-4 0
కొచ్చిన్	⅞	7 12 0
రంగూన్ టెలిఫోన్	10	12 8-0

గనులు

చాంపియన్	పి 10	2 5 10
మైసూర్	,, 10	1 8-3
సండ్రిడ్రగ్	,, 10	2-0 4
ఉంగ్రిమ్ ఆర్డినరి	,, 10	0-8-2
,, ప్రిఫర్డు	10	0-15 6

షుగర్

జయపూర్	10	5 4-0
	ప్రిఫర్డు 100	70-0-0
మైసూర్ షుగర్	10	28-10-0
న్యూ ఇండియా ఆర్డినరి	10	7-4 0
	ప్రిఫర్డు 100	92-6-0
డక్కన్, ఆర్డినరి	100	161-0-0
	25	28-8-0
,, 7%	100	145-0-0
కాన్పూరు	10	17-10-0

కలకత్తా షేర్ మార్కెట్

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, ఫిబ్రవరి 13.—

నాలమరలనెల కొంత తక్కువగా నుండెను. బొగ్గులలో విశేషమేమి లేదు. తేయాకులు మందముగా నుండెను. మిశ్రమములందు స్థైర్యలేమివు ఇష్యూల నెల తక్కువగా నుండినను నిలుకడతో నుండెను. ముగింపునర లిది.

గవర్నమెంటు సెక్యూరిటీలు

	రూ. అ. పై.
3½% సి. పి.	96-3-0
3½% ఋణము 1937-50	104-12-0
4% ఋణము 1960-70	110-8-0
5% ఋణము 1940-43	104-7-0
5% ఋణము 1945-1955	114-7-0

బ్యాంకులు

అలహాబాద్ బ్యాంకి	148-0-0
ఇంపీరియల్ పూర్తిగా చెల్లింపబడ్డది	1512-0-0
డిటో కాంటి	371-0-0
రిజర్వు	112-8-0

వైల్వేలు

ఆగ్నేయ రాష్ట్రాలు ఆబ్	99-0-0
ఇమెన్సింగ్ బైరులు బజారు	100-0-0

దూదివాటాలు

బెనారెస్ దూదినీల్కు	1-3-0
ఎల్జిన్	118-0-0
కేసోరామ్	121-0-0
న్యూ విక్టోరియా	0-15-0

బొగ్గుగనులవాటాలు

బెంగాల్ గెంకి	2-11-0
బార్జోరా	4-8-0
బొకారో రామ్‌ఘర్	15-8-0
ఝరియా డేమో	3-6-0
హజారీబాగ్	14-6-0
న్యూ లెటూర్యా	1-0-0
రాణీగంజ్	31-0-0
యూనియను	27-12-0

నారమరలు

ఆడెంజ	12-13-0
అలెగ్జాండ్ర	112-0-0
ఆంగ్లో ఇండియా	316-0-0
బ్యాలి	201-0-0
బార్నగూరు	161-8-0
బిర్లా	17-1-0
బియట్	188-0-0
క్లయివు	28-8-0
ఫోర్టునైట్లర్	505-0-0
ఫోర్టు విలియం	248-0-0
గౌరీపూర్	595-0-0
హుకారా	57-9-0
హుకుంచంద్	7-3-0
డిటో (ప్రిఫరెన్సు)	89-0-0
కమ్మరపట్టి	535-0-0
కంకినాడ	409-8-0
ఖిద్దా (ప్రి)	129-0-0
లాన్సు కెను	172-0-0
డిటో (ప్రిఫరెన్సు)	120-0-0
నేమనలు	23-8-0
నార్త్‌బ్రూకు	37-10-0
డిటో (ప్రి)	130-8-0
నడ్డీగు	48-0-0
ఓరియంట్	190-0-0
ప్రెసిడెన్సీ	4-8-0

మిశ్రమములు

బ్రిటిష్ కాంట్రాక్టు	6-0-0
బ్రిటిష్ పిక్టర్ టిన	6-5-0
కేశవ్ కాపర్	2-1-0
కరన్పురా డెవలప్‌మెంటు	1-8-0
కొడైకెనాల్ కాపర్	1-6-0
డాల్మియా సిమెంటు (డి)	3-0-0
డిటో (ప్రి)	95-0-0
బెంగాల్ టెలిఫోన్ (అ)	17.12-0
కటక్ ఎలెక్ట్రిక్	8-8-0
జబ్బల్పూరు ఎలెక్ట్రిక్	12-11-0
మహాజాన్సూర్ ఎలెక్ట్రిక్	6-10-0
ప్రెయిర్ ఆయిల్ అండ్ కో	7-4-0
ఆర్థర్ బట్లరు అండ్ కో	7-12-0
బరసీ అండ్ కో (ప్రి)	272-0-0
డిటో 6% ప్రిఫరెన్సు	125-0-0
హుకుంచంద్ స్టీల్	2-8-0
ఇండియన్ ఐరన్	29-0-0
ఇండియన్ స్టాండర్డు వాగన్	47-0-0
సేమసల్ ఐరన్ అండ్ స్టీల్	4-8-0
స్టీల్ కార్పొరేషను ఆర్డినరి	11-5-0
డిటో ప్రిఫరెన్సు	94-0-0
అసాంసోలు రెడ్ టైలులు	1-12-0
బరాకోర్	17-4-0
బ్రిటిష్ బిలాసు కార్పొరేషను	6-12-0
కలకత్తా నీళ్లు డిపాజిటు	9-4-0
కలకత్తా నీళ్లు-మాన్యుఫాక్చరింగ్ (ప్రి)	101-8-0
స్లిప్ రబ్బరు 2-వ ప్రిఫరెన్సు	106-0-0
ఇండియన్ ఉడ్ ప్రొడక్ట్సు	24-8-0
న్యూఇండియా ఇన్వెస్ట్‌మెంటు	28-8-0
బ్రిటిష్ బర్మా పెట్రోలు	3-11-0
బెంగాల్ పేపరు (ప్రి)	90-0-0
ఇండియా పేపర్ పల్పు	102-8-0
హుమాయూన్ ఆస్తి (ప్రి)	1-6-0
డిటో (ప్రి)	9-7-0
మిన్నెపూరు జమీందారి	76-2-0

పంచదారవాటాలు

క్యూహా అనుకో	11-0-0
రాజా	11-10-0
రాణా	14-8-0

తేయాకులు

తేజ్‌పూరు	6-0-0

డిబెంచరులు

3% 1962-68 కలకత్తా పోర్టుట్రస్టు	97-4-0
7% 1903-30-65 ఆల్బిన్	101-0-0
5½% 1928-50 కోహినూర్ ఇండస్ట్రీస్	102-4-0

కొలంబో రబ్బరు

కొలంబో, ఫిబ్రవరి 13:—

నేటి మధ్యాహ్నము 2-15 గంటలకు రబ్బరు వెల యీనిధముగా నుండెను.

చాప 39 క్రేపు 45 సెంట్లు

శుక్రవారమునాటి ముగింపునర.

చాప 39¼ క్రేపు 44¾ సెంట్లు

సింహళముపంటలు

కొబ్బెర బారువ 1-3 రూ. 28 75. కొబ్బెర నూనె రు. 181/25. (నామకార్థము)

(అ. ప్రె.)

బొంబాయి పంటలు

బొంబాయి, ఫిబ్రవరి 13:—

గోధుమలు	(మే)	రూ 3.10 3
అవిసెగింజలు	(మే)	5.5 0

(అ. ప్రె.)

కొలంబో పేర్ మార్కెటు

కొలంబో, ఫిబ్రవరి 13:—

షేర్ లాన్ ఎస్టేట్సు	రూ 14
మారిగోల్డుటీ	రూ 9
అప్పర్ మాస్కెలియా ఎస్టేట్సు	రూ 19
కిరిల్లా	రూ 8
సాప్రాగవరబ్బరు టీ	రూ 95
న్యూకొలంబో ఐ. పి. 7% ప్రిఫరెన్సు	రూ 13

లండనులో పాలస్తీనా సభ

అరబ్బుల కోర్కెలు, యూదుల కోర్కెలు పరస్పరము ఎరుకబరచుట

రౌండుటేబిలుసభ జరుగుటకు ప్రతిబంధకములు

లండను, ఫిబ్రవరి 12:—

యూదుల కోరికలను డా॥ వీజ్‌మానుగారు నివేదించిరి. అనేక శతాబ్దములనుండియు యూదులు పాలస్తీనాలో పుట్టి పెరిగిన ఆదిమ నివాసులైయుండిరి. బాల్ఫరునిర్ణయం ప్రకారం పాలస్తీనాలో యూదులు నివాసులు కావలెను. పాలస్తీనాలో యూదులకు సర్వాధికారం కావలెనని యూదులు కోరుట లేదు. అరబ్బులే పాలించ వచ్చునని యు, యూదులు కేవల మొక అల్ప సంఖ్యాక సంఘంగా ఉండవలెననియు వాదించుట కూడదు.

యూదులు నివేదించిన విషయములను మాక్డొనాల్డుగారు నేటి మధ్యాహ్నం అరబ్బుల కెరిగించిరి. అరబ్బుల కోర్కెలను గూర్చి నేటి మధ్యాహ్నం తిగ్గి ఆలోచనల నారంభించిరి. అరబ్బులలోని ప్రతికక్షులు సమాధానమునకు వచ్చిరి. కాని, నఫ్షిలీ పార్టీ తరఫున నఫ్షిలు నఫ్షిలిచగారు యింకను అస్వస్థతగా ఉన్నారు. సభకు హాజరు అగుట లేదు. కనుక ఉభయ పక్షమును చేర్చి రౌండుటేబిలుసభ జరుపుట కష్టసాధ్యంగా ఉన్నది.

పాలస్తీనాలో సమ్మె

యెరూషలేము, ఫిబ్రవరి 12:—

సమ్మెచేయుటకై దుకాణదారులు ఎన్నిదినములు సాధులను మూసెదరో సమ్మె ముగిసిన తర్వాత ఆరుకాణములనేఅన్నిదినములవరకు తెగ్గి తెరువకుండా నిరోధించుదమనునని పైకోర్టుకారి యెరూషలేములో ప్రకటించెను.

హైఫా, ఫిబ్రవరి 11:—

హైఫాలో 4-1-39 తేదిని ఒక పోరాటం జరిగెను. ఆ పోరాటంలో అరెస్టుచేయబడినవారు 7 మంది అరబ్బులకు నేడు శిక్షలు విధింపబడెను సదరు 7 నుండికి మరణదండన విధింపబడెను. 8 వ వారికి యావజ్జీవఖైదు. లండనులో సభజరుగు చున్నందున శిక్షలను తగ్గింపవలెనని ముద్దాయిలతరఫున వాదింపబడెను.

అరబ్బులదుర్నయములు

యెరూషలేము, ఫిబ్రవరి 12:—

గత 24 గంటలలోను అరబ్బుల దుర్నయము వల్ల ముగ్గురుయూదులు మరణించిరి 4 గురుగాయపడిరి.

అరబ్బులు ఒక ముత్రాగావచ్చి ఒకయూదీయ కనిస్టేబిలును సాధువద్ద చంపిరి.

గోర్టుప్రభువు 3 రోజులు పాలస్తీనాలో ఉండి ఇచటి బ్రిటిష్‌పటాలములను తనిఖీచేసి విమానంమీద యీశీఘ్రముగ వెళ్లెను.

(రూటరు)

లీగు కాంగ్రెసు ఒడంబడిక

ఆగాఖాను, గాంధి సంప్రతింపుల ఫలితము

మూడుమరతు లంగీకరింపబడె ననుట

కలకత్తా, ఫిబ్రవరి 13:—

మూడు ముఖ్యమరతులమీద నికముందు భారతజాతీయ కాంగ్రెసుకును ముస్లింలీగుకును జరుగు రాయబారము లాధారపడవలెనని గతవారము బొంబాయిలో గాంధిమహాత్ముడును, ఆగాఖానుగారును సంభాషణలు జరిగినప్పు డంగీకరింపబడెనని అమృతబజారుపత్రిక బొంబాయి విలేఖరి వ్రాయుచున్నాడు.

ఈ మూడుమరతులను తెలుపుచు ఘనతవహించిన ఆగాఖానుగారు, సర్ సుల్తాన్ అహమ్మదు, ఫజలీనవాబు, సర్ ఫిరోజఖాన్ నూన్, జఫరుల్లాఖాను, సర్ మహమ్మద్ యూసుఫు మున్నగువారికి లేఖలువ్రాసెననిగూడ తెలియుచున్నది.

ఈ మరతు లేవనగా:—

1. ప్రభుత్వ మునిసిపల్ ఉద్యోగములలో జనాభాననుసరించి లేక మహమ్మదీయులు మైనారటీలో నున్న రాష్ట్రములలో మహమ్మదీయులకు మంజూరు చేయబడిన అభిమానమును ననుసరించి ఉద్యోగము లమర్పంబడవలెను. ఇట్టి అభిమానమును మహమ్మదీయులు అధికముగా నున్న రాష్ట్రములలో చూపవలెను.

2. భారతదేశ మంతటికిని ఉపయోగపడు భాష హిందూస్థానీ యని పిలువబడవలెను. ఈ భాషకు శబ్దకోశమును, వ్యాకరణమును వ్రాయవలెను. ఈ శబ్దకోశమును, వ్యాకరణమును వ్రాయుటలో శబ్ద శాస్త్రవేత్తలను మహమ్మదీయపండితుల అభిప్రాయము (మహమ్మదీయేతర పండితుల అభిప్రాయముపరలేసై కొనబడవలెను.

3. (3) ఇండియా సరిహద్దున నున్న స్వతంత్ర జాతులవారు నీపాలు రాష్ట్రమునకు గల స్వతంత్ర ప్రతిపత్తి కలిగియుండవలెను. ఈ జాతులతో వ్యవహరించు బాధ్యత సరిహద్దురాష్ట్ర సివిల్ పరిపాలకులక్రింద నుండవలెను.

ఈ పద్ధతులమీద లీగువారు కాంగ్రెసుతో రాజీపడ నిశ్చయించుటకు తాను యిష్టపడుచున్నట్లు ఆగాఖాను గారు సూచించినట్లు విలేఖరి తెలుపుచున్నాడు. (అ. ప్రె.)

ఓంమండలి అధ్యక్షునిపై కేసు

రాష్ట్రమంత్రియు మండలిపై నిషేధపుటుత్తరువు వొసంగవలెనని ఆందోళన

కరాచి, ఫిబ్రవరి 1:—

పైనరుపిల్లలను ఓం మండలిలోనికి ఎత్తుకొపోయి వారిని దాయుచున్నాడని ఓం మండలి అధ్యక్షుడగు దాదా లేఖ్‌రాజుపై అడిషనల్ డిస్ట్రిక్టుకోర్టులో హాజరుకావలెనని ఉత్తరువు లొసంగబడెను అడిషనల్ జుడిషల్ కమిషనర్ గారి ఎదుట కేసు ఇట్లుమధ్యాహ్నము హియరింగు వచ్చెను. వెనుక 12 మంది పిల్లలను ఈ మండలి నుండి తప్పించి ప్రభుత్వము తల్లితండ్రుల కప్పజెప్పిరి. ఫైనలు ఆర్డర్లు రిజర్వుచేయబడెను. లాస్ట్ హోలు ఉద్యమమువలె దీనిపైనూడా నిషేధము ప్రభుత్వము ఒనరింపవలెననియు, రాష్ట్రమంత్రియు ఆందోళన జరుపబడుచున్నది. అనేక హిందూ సంఘము లీతీరున తీర్మానములనొసంగి ప్రభుత్వమున కంపెను. ఇంతవరకు 12 గురు బాలికలను కోర్టువారు తల్లితండ్రులకు అప్పజెప్పిరి.

(అ. ప్రె.)

రుమేనియా మంత్రిని చంపయత్నించుట

బుఖారెస్టు, ఫిబ్రవరి 12:—

రుమేనియామంత్రి కాలినిస్కూను చంపుటకు ఫాసిస్టులు కొందరు యత్నించిరి. అందువల్ల 26 మంది అరెస్టు చేయబడిరి. (రూటరు)

రూజువెల్టు ఆరోగ్యము చెందుట

వాషింగటను, ఫిబ్రవరి 12:—

ప్రెసిడెంటు రూజువెల్టు ఆరోగ్యము చెందుచున్నాడు. సోమవారంనాడు లేచి తిరుగగలడు.

(రూటరు)

మాక్డొనాల్డుకు మద్రాసు మహమ్మదీయుల తంతివార్త

మద్రాసు, ఫిబ్రవరి 11:—

మద్రాసు ముస్లింలీగు ప్రెసిడెంటగు జమాలు మహమ్మదుగారు లండనులోని కాలనీలమంత్రి మాక్డొనాల్డుగారికి యీక్రిందిరీతిగా తంతినంపెను.

అరబ్బులకు గతసంగ్రాము కాలంలో చేయబడిన వాగ్దానమును బ్రిటిషువారు నెరవేర్చి అరబ్బులకు సర్వస్వాతంత్ర్యాధికారములను పాలస్తీనాలో ఒసంగవలెను. మహమ్మదీయులందరకును సంబంధించిన పవిత్రక్షేత్రములకు పాలస్తీనాలో కలవు. అవి రక్షింపబడవలెనని మేము కోరుచున్నాము. యూదులను పాలస్తీనాలోనికి రానీయకూడదు. లేనిచో భారతదేశంలోని మహమ్మదీయులుకూడ యీ విషయమై కోపావేశపూరితులు కాగలరు. (అ. ప్రె.)

నిజామాబాదు మేడకు డీకొనుట

ఇంటిలో జొరబడి తగులబడెను

లండను, ఫిబ్రవరి 12:—

బ్రయిటనువద్ద కొకవిమానము దట్టమైన పొగమంచులో అతివేగంగా ఎగురుచుండగా 4 అంతస్తులమేడకు డీకొని ఆమేడలోని గదులలోనికి దూరెను. వెంటనే విమానం ధ్వంసమై తునకలబడెను. ఆమేడకూడ జ్వాలలతో మండిపోవుచుండెను. ఆమేడగదిలో బొమ్మలతో ఆడుకొనుచున్నతల్లియు, ఇద్దరుపిల్లలును మరణించిరి. పసులటుతోసహా విమానంలోనివారు 4 గురు మరణించిరి. (రూటరు)

పోలండులో జర్మనుల అరెస్టు

వార్సా, ఫిబ్రవరి 12:—

పోలండులో జర్మనులసంఘం కలదు. ఇద్దరు జర్మనుస్త్రీలు అరెస్టు చేయబడిరి. ఇంకను సోదాచేయబడెను కనుక 7 మంది అరెస్టుచేయబడిరి. (రూటరు)

కెన్యాలో తెల్లవాండ్లకు నివాసములు

2½ లక్షపౌనులు అప్పుచేయబడెను

కైరో, ఫిబ్రవరి 12:—

కెన్యాలో యూరోపియనులకు ఆవాసములను వృద్ధిచేయుటకు కమిటీ చాల వోట్లిచ్చెను. అందువల్ల 2½ లక్షలు ఆపద్ధిరకై అప్పుచేయబడును. (రూటరు)

పాపువాద్వీపంలో విమానాశ్రయములు

ఆస్ట్రేలియను ఇంజనీర్ల ప్రయత్నములు

కాన్బెర్రా, ఫిబ్రవరి 12:—

ఆస్ట్రేలియా రాజధానిగల పాపువా ద్వీపంలో యుద్ధవిమానాశ్రయమును ఏర్పాటు చేయుటకు ఆస్ట్రేలియాదేశపు ఇంజనీర్లు పాపువాకు వచ్చిరి. (రూటరు)

సోహావాలుసంస్థానం

భూమిశిస్తు ముజరా - బాధ్యతాయుత ప్రభుత్వము నేర్పరుపదలచుట

దివాను ప్రకటన

ఢిల్లీ, ఫిబ్రవరి 13:—

"సోహావాలు సంస్థానంలో అన్నిప్రాంతాలలోను రైతులకు రూపాయికి మూడణాలవంతున శిస్తుముజరా యిచ్చారు. ఎక్కువనష్టం కలిగిన ప్రాంతాలలో రూపాయికి నాలుగణాల వంతునకూడా ముజరా యిచ్చారు. కొన్నిపన్నులను శిస్తులను రద్దుచేశారు. కాని వీటివల్ల రైతులకు తృప్తి కలుగలేదు. వారు శిస్తుల నిరాకరణమును నెమకటికంటె ధైర్యవంతముగా కొనసాగిస్తున్నారు. నేనున్నూ రివిన్యూ ఆఫీసరున్నూ ప్రజలనాయకులతో చాలాసార్లు సంభాషించాము. "భూమిశిస్తులో రాయితీయికి మరి వకఅణావంతునుకూడా త్యజించాలి. మేము కోరిన పద్ధతిప్రకారం బాధ్యతాయుత పరిపాలనమును యేర్పరచాలి" అని వారు చెప్పారు. తిరునాళ్ల పెద్దరైతులతో చాలసార్లు స్వయంగా రెండు గంటలసేపు వాదించాడను. రూపాయికి మరికఅణావంతునకూడా శిస్తుముజరా యిస్తాము. సోహావాలు సంస్థానానికి చేరువనున్న భాగములు రెండు సంస్థానాలలో యేలాటిబాధ్యతాయుత పరిపాలనమును దేర్పరుస్తారో ఆనాటిపరిపాలనమునే మా సంస్థానంలోకూడా యేర్పరుస్తాము" అని రాజుగారు చెప్పారు. అందులకు రైతులందరూ అప్పటికిప్పుడంగీకరించారుగాని బయటినుంచి వచ్చినవారు కాంగ్రెసు, కాంగ్రెసుపేరుతో ప్రచారం చేస్తూవుండడంవల్ల భావిస్థితి యేలాగుండునో చెప్పడానికి వీల్లేదు." అని దివాను ప్రకటించారు. (అ. ప్రె.)

ఆర్డర్సు వద్దకు బ్రిటిష్ ఫ్రెంచి యుద్ధనౌకలు

బోనా (ఆల్జీర్సు) ఫిబ్రవరి 12:—

బ్రిటిషు-ఫ్రెంచి యుద్ధనౌకలు ఆల్జీర్సు-బోనా వద్దకు చేరెను. (రూటరు)

కోవూరుతాలూకా ద్వితీయమహాసభ

నెల్లూరుజిల్లా కోవూరుతాలూకా వైదికసంఘ వర్ధనులారా 10 తేదీన సమావేశమై కోవూరు తాలూకా ద్వితీయమహాసభను ఇందుపూరులో ఏర్పరిచినారు. జనపుటుకరు, బెజవాడ గోపాలరెడ్డిగారిని అధ్యక్షులుగా నాహ్వానించుటకును నిశ్చయించిరి. (జ. వి.)

వ్యాయామక్రీడలు

దక్షిణ పంజాబుజట్టు 7 వికెట్లతో గెలుచుట

రంజీట్రోఫీ సెమిఫైనలు

పాటియాలా, ఫిబ్రవరి 12:—

రంజీట్రోఫీ క్రికెటు సెమిఫైనలులో దక్షిణపంజాబుజట్టు సింధుజట్టును 7 వికెట్లతో ఓడించెను.

సింధుజట్టు 339 మరియు 23 నిమ్నగా 17 పరుగులకు 6 గురిని (అమరనాథ్ 2 పరుగులకు 4 గురిని అవుటుచేసిరి. దక్షిణపంజాబుజట్టు 197 మరియు ముగ్గురికి 168 (అమరనాథ్ అవుటుగాక 95).

జట్రోఫీలుగిన్నె ఫుట్‌బాల్ పందెములు

మదరాసు, ఫిబ్రవరి 14:—

దక్షిణఇండియా వ్యాయామ సంఘము ఆధ్వర్యమున ప్రతిపత్సరము జరుగు జట్రోఫీ గిన్నె ఫుట్‌బాల్ పందెములు యీ నాడు (ఫిబ్రవరి 16) వ తేదీని ప్రారంభమగును.

పట్టాడినవాబుపెండ్లి

భోపాల్, ఫిబ్రవరి 13 —

ప్రసిద్ధ క్రికెటు యోధుడగు పటాడినవాబు పెండ్లి ఏప్రిలు 21 వ తేదీని జరుగునట్లు నిశ్చయింపబడెను. వివాహమహోత్సవపు వివరాలు యింకా నిర్ణయము కాలేదు. (అ. ప్రె)

కృ. జిల్లా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ

కృష్ణాజిల్లా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ మొదటి వార్షికమహాసభ 25, 26 తేదీలలో నందిగామతాలూకా జమీందారిపల్లెలో సమావేశమగునని, సదరు పార్టీ కార్యనిర్వాహకవర్గము 25 తేదీ పురుషుడు 8 గంటల కనుబడనే సమావేశమగునని ప్రధానకార్యదర్శి బెజవాడనుండి వ్రాయుచున్నాడు.

గుణిపాడ తాలూకా గ్రామకరణము పంచమ వార్షికమహాసభ

ఈసంఘముయొక్క 5 వ వార్షికమహాసభ 16 తేదీ సమవారం మధ్యాహ్నం 2 గం. నుండి గుణిపాడలోని ఉపధ్రష్టవారిసత్రమందు శ్రీయుత బి. వి. నిర్మాణ్ణ పంతులు అధ్యక్షతన క్రింద సమావేశమగును.

వసువుర్తి సత్యనారాయణ, అధ్యక్షుడు.

పాలఛాకొలెట్‌తో పిల్లలు ఎదుగుదురు

వారికి కాడ్‌బరీస్ నొసగుము,

మీరు కొనువాటిలో ఉత్తమమైనది



అనారోగ్యకరమగు ఆహారము చిన్నపిల్లలకు జబ్బులు కలిగించును. చిన్నపిల్లలకు అంగపుష్టవేర్పడుటకు పాలు, లవణము నొసగు ఆహారములు అవసరము. కాడ్‌బరీస్ పాలఛాకొలెట్ నొసగు పాలమీగడ, నాణ్యమైన కోకో కలసి - యెముకల బలిమికు అవసరమగు డి విటమినులు దానిలో కలవు. చిన్నపిల్లలకు కాడ్‌బరీస్ రుచికూడ చాలా యిష్టము! తిరుగుచేయునప్పుడు చేతిలో తాళబడదు.

CADBURY'S

పాలఛాకొలెట్

భారతదేశపు చిన్నపిల్లలను పోషించును

మీ చిన్నపిల్లలను

కాడ్‌బరీ ఛాకో సమితిలో చేరనియుడు

CADBURY CHOCO-LEAGUE STRENGTH

మీ పిల్లలు తైను గాని, వారు తమ్ముళ్లు గాని కాడ్‌బరీస్ సమితిలో చేర్చుటకు గాను ఈ క్రింది మూడవలెను నాకు పేరు వ్రాసి పంపుడి లీఫ్, కాడ్‌బరీస్ ఛాకో లీగ్, పి. బాక్సు 440, కలకత్తా, మొమ్మటి కాడ్‌బరీస్ పాలఛాకొలెట్ అట్టా. కవరులపై మన్న కవర్లు బోర్డుహో పంపినచో చిన్నత్వపు చిహ్నాలు, సమితి వీరులు ఫోటోలు మీకు పంపబడును.

NAME.....
ADDRESS.....
.....
SCHOOL..... AGE.....
Send this to The Chief, Cadbury Choco-League, P.O. Box 440, Calcutta.

Book Your Advertisements
FOR THE
1939 Andhra Patrika Annual Number

ఆంధ్రపత్రిక

1939 సం॥ ఫిబ్రవరి 14 తేదీ మంగళవారము

ప్రమాదిసంవత్సర
ఆంధ్రపత్రిక ఉగాది సంచికలో
మీ ప్రకటనలను ప్రచురింపుడు

స్టేటు కౌన్సిలు

విదేశాలలో భారతీయులగూర్చి ప్రశ్నలు

ఢిల్లీ, ఫిబ్రవరి 13:—

స్టేటు కౌన్సిలు నేడుదయం అతిత్వరగా ముగిసినది. రైల్వేల శాఖ కమిషనరు, రైల్వే బడ్జెటు ప్రవేశపెట్టిరి.

అంతకుముందు రాబడిపన్ను, భారతీయవర్తక, ఆదాయపన్నుపన్ను సవరణ బిల్లులు అసెంబ్లీలో ఆమోదింపబడినవి. వీటిలో బాధలు చేయబడెను.

ప్రశ్నోత్తరములు సమయమున సర్ జగదీశ ప్రసాదుగారు, బ్రిటిషు వలసరాజ్యములందు గాని, ఆధిపత్య రాజ్యములందుగాని నివాసముండు భారతీయులపై సాంఘిక బహిష్కారములు స్వాతంత్ర్యములు లేవనియు, అట్టి అన్యాయములు జరుగక అందరితోబాటు సరిసమానపు హక్కులు దాటుపడుటకై ఇండియా ప్రభుత్వము తగు ప్రయత్నం చేయుచున్నారని తెలిపిరి.

కలోనీలనుండి మరలివచ్చు భారతీయ కూలీలకు యీనుట పనులు యిచ్చుటకు ప్రత్యేకంగా ఏర్పాటులు ఏమి లేవనియు, ప్రభుత్వ సహాయం బడసి విదేశములకు పోయినవారికైనను అటు తిరిగి రాబడిగాని సహాయం చేయువారు గాని లేనందుకు మరలివచ్చుటే మంచిదని ప్రభుత్వమువారు తలంచుచున్నారనియు సర్ ప్రసాదుగారు తెలిపిరి.

సభ ముగిసెను. తిరిగి 15 వ తేదీ జరుగును. (అ. ప్రె.)

ఫెడరల్ కోర్టు న్యాయమూర్తి

న్యా॥ వరదాచారిగారు నియమింపబడుట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:—

మద్రాసు హైకోర్టు న్యాయమూర్తియగు న్యా॥ శ్రీనివాసవరదాచారియారు గాగిని న్యాయమూర్తి జయకరుగారిస్థానే ఫెడరల్ కోర్టు న్యాయమూర్తిగా నియమించిరి. ఈ నియామకము సార్వభౌముని యంగీకారము పొందినట్లు ఒక ప్రకటన తెలుపుచున్నది. న్యా॥ జయకరుగారు ప్రివికౌన్సిలునందలి జుడిషల్ కమిటీ న్యాయమూర్తిగా నియమింపబడిరని పాఠకులకు తెలియయేయున్నది. (అ. ప్రె.)

ఇండియా- ఇంగ్లాండు ఒడంబడిక

మార్చివరకు అసెంబ్లీలో దాఖలు చేయబడదు

ఢిల్లీ, ఫిబ్రవరి 13:—

ఇండియా — ఇంగ్లాండు వర్తక ఒడంబడిక గూర్చి, ఇండియా ప్రభుత్వంవారి సూచనలకు ఇంగ్లాండునుండి ప్రత్యుత్తరం యింకను రానందున, యిదివరకనుకున్న ప్రకారం ఫిబ్రవరి 24 వ తేదీన అసెంబ్లీలో దాని చిత్తుప్రతి ప్రవేశపెట్టబడదని తెలియుచున్నది.

కాని మార్చి మధ్యలో బడ్జెటు డిమాండులు ఓటింగు ముగిసిన పిమ్మట క్రొత్త ఒడంబడిక ప్రవేశపెట్టబడునని తెలియుచున్నది. (యు. ప్రె.)

ఒరిస్సాలో నిర్బంధ ప్రాథమికవిద్య

పురపాలక సంఘములందు ఏప్రిల్ 1 వ తేదీనుండి అమలుజరుపబడును

కటకం, ఫిబ్రవరి 12:—

ఒరిస్సా ప్రభుత్వమువారు రాష్ట్రములోని పురపాలక సంఘములన్నిటియందును (అంగలతోసహా) 1939 ఏప్రిల్ 1 వ తేదీనుండి నిర్బంధ ప్రాథమికవిద్య ప్రవేశపెట్టుటకు నిశ్చయించిరి. ఈ విధానములు జరుపుటకు పురపాలక సంఘములకు తగినధనమును కూర్చుటకు ప్రభుత్వముప్రయత్నములు సలుపుచున్నారు. (అ. ప్రె.)

పంజాబుప్రధానికి విందు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:—

పంజాబుప్రధాని సర్ సికిందర్ హయాతు ఖానుగారికి సర్ హాజీసముద్దీనుఖాన్, కెప్టెన్ షేర్ మహమ్మద్ ఖానుగారలు ఉపహారములు సంగి సత్కరించిరి. విందుకు చాలమంది ప్రముఖులు వచ్చిరి. సర్ సికిందరుగారు ఫ్రాంటియరు మెయిలులో లాహోరువెళ్లెను. పంజాబు ఎసెంబ్లీ ప్రారంభ మగులోపల సెకండర్ గారు పంజాబు నందలి ముఖ్యజిల్లాలలో పర్యటనము చేయునని తెలియుచున్నది. (అ. ప్రె.)

బర్డ్వాన్ జిల్లాలో సత్యాగ్రహమా?

షుఆ గ్రామస్థుల నిశ్చయము

కెనాల్ పన్ను వసూలునిర్బంధము

బర్డ్వాన్, ఫిబ్రవరి 11:—

బర్డ్వాన్ జిల్లాలో కెనాల్ పన్ను బకాయిలు వసూలుచేయుచుండుటనుగమనించి ప్రభుత్వము సర్టిఫికేట్ పద్ధతి అవలంబించిన సత్యాగ్రహ మొనరింపవలసునని షుఆ గ్రామస్థులు తెల్పిరి.

పోలీసుదళముల ఆధిక్యము ఎక్కువగా పంపుచున్నారు. మెమరిపోలీసుస్టేషను 8 మైళ్ళదూరమునఉన్న కర్రాలో కెనాల్ పన్ను వసూలు చేయుటకు 8 మంది ఆఫీసరుజప్తుచేయ మొదలివగా సమీపమును అడ్డుతగిలిరి. షుఆదగ్గర బందిలిదొడ్డిలో పశువులనుంచి బర్డ్వాన్‌కు ఆఫీసరు తరిగివచ్చెను.

గ్రామస్థులు సమావేశమై, చిరాస్తిని పశువులను జప్తుచేసినచో సత్యాగ్రహ మొనరింపుమని తీర్మానించిరి.

చాలమంది స్త్రీలు, పురుషులు స్వచ్ఛందసేవకులుగా చేరిరి. షుఆమొద్ద రాత్రిపగలు బందిలిదొడ్డిని దగ్గరులుగా కాపుచున్నారు.

పన్నుల నిరాకరణము

క్రిమినల్ లా ఆక్టు జిల్లాలో అమలుపరచుట

బర్డ్వాన్, ఫిబ్రవరి 12:—

పరిస్థితులు అటులనే యున్నవి. జిల్లాలోని గ్రామములందు పన్నుల నివ్వవద్దని స్వచ్ఛందసేవకులు ప్రచారమొనరించుచున్నారు. ఆస్తుల జప్తుచేయకుండ ప్రయత్నమొనరించుచున్నారు.

క్రిమినల్ ఆక్టు 7 వ సెక్షను

అశాంతిని ఎదుర్కొనుటకై బర్డ్వాన్ జిల్లా యందంతటను (అసన్‌సాల్‌సబ్‌డివిజన్‌మినహా) క్రిమినల్ లా అమెండుమెంటు ఆక్టు 7 వ సెక్షను అమలులో నుండునటుల ప్రభుత్వము ప్రకటించిరి. (అ. ప్రె.)

మలయాకు భారతదేశ కూలీలు

పంపక పోవుటవలన కలుగు నష్టము

మలయా రాయబారుల విజ్ఞాపన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:—

మలయా రాయబారవర్గమువారు నేడు మధ్యాహ్నము భారతశాసనసభ్యులవారి ఇమిగ్రేషను స్థాయిసంఘమును కలిసికొని మలయాకు భారతదేశమునుండి కూలీలను పంపకపోయినచో కలుగు నష్టములను వివరించిరని తెలియుచున్నది. ఇప్పుడు భారతదేశమునకు మలయానుండి 61 లక్షల రూపాయలు ప్రతి సంవత్సరము పంపబడుచున్నవనియు, భారతదేశమునుండి కూలీలను పంపనిచో యితర దేశముల కూలీలు మలయాకు వచ్చుటవలన భారతదేశమునకుపంపు 61 లక్షలు అన్యదేశములకు వెళ్లునని యు వారు చెప్పిరి.

ప్రభుత్వమువారు నిర్దేశించిన కనీసపు సుంకాలు, ఇతర కనీసమరకములు ముఖ్యముగా ఆచారింపదగిన వని ఇమిగ్రేషను స్థాయిసంఘమువారు చెప్పినట్లు కనబడుచున్నది. ఇంకను మలయాయున్న భారతప్రభుత్వమువారు అవలంబించిన వైఖరి కమిటీవారు సంతృప్తిగా వామోదించిరి. (అ. ప్రె)

శాంతిసంకేతన గాన, నృత్యోత్సవము

శ్రీమతి ప్రతిమ టాగోరుగారి ఉపన్యాసము

కలకత్తా, ఫిబ్రవరి 11:—

నిన్నటిదినము శాంతినికేతన గాన నృత్యోత్సవం ప్రాత్రిఅపదంచర్యమున రవీంద్రనాథటాగోర్ గారికోడలు శ్రీమతి ప్రతిమటాగోర్ గారు భారత నాట్యముయొక్క ఉత్కృష్టతనుగూర్చి ఉపన్యసించిరి.

పశ్చిమంగు సర్ ఎన్.ఎన్.సర్కార్, ఇంథాల్, గంగూలీ, రవీంద్రనాథటాగోరు ఇంకా చాలమంది బెంగాలీ గీతములు గలిగి.

మదరాసున్యాయవాదులు నూతనముగా మదరాసుహైకోర్టు జడ్జిగ నియమింపబడిన గౌ॥ న్యా॥ బి. సోమయ్యగారికి మైలాపూరులో విందొసగినపుడు తీయబడిన ఛాయాపటము.

బోసు - నెహ్రూ సమావేశం

సంభాషణలు రహస్యములు

అలహాబాదు, ఫిబ్రవరి 13:—

కాంగ్రెసు అధ్యక్షులగు సుభాష్ చంద్రబోసుగారు కలకత్తా నుండి విమానంపై వచ్చిరి. బౌమురాలి వినూనాశ్రమమువద్ద, పండిత నెహ్రూగారి కార్యదర్శి ఉపాధ్యాయగారును, కొందరు కాంగ్రెసు సంఘోద్యోగులును వారిని సన్మానించిరి.

ఆనందభవను చేరిన వెంటనే బోసుగారు పండిత నెహ్రూగారితో రహస్య సంభాషణ ప్రారంభించిరి.

ఆచార్య నరేంద్రదేవు, జయప్రకాశ నారాయణగార్లు నేడుదయంవచ్చి, బోసు నెహ్రూల సంభాషణలయందు పాల్గొనవలసి యుండెనుకాని వారు రాలేదు. సంభాషణలు ఏమి జరిగెనో రహస్యముగ నుంచబడెను.

వార్ధాకు పోవుట

బోసుగారు దినమంతయు నెహ్రూగారితో మాట్లాడిన పిమ్మట సాయంకాల రైలులో వార్ధాకు బోయిరి. మధ్యాహ్నం సంభాషణలయందు జయప్రకాశనారాయణగారు కూడ పాల్గొనిరి.

పండిత నెహ్రూగారు ఢిల్లికి పోయిరి.

గాంధిని చూడనిది ఎట్టి ప్రకటనయు గావింపనని బోసుగారనిరి. రాజీనామాలగలవాయని అడుగ తాను ఎన్నడు ఆ శబ్దదని విడువలేదెలిపిరి. (అ. ప్రె.)

బోసు-నెహ్రూ జయప్రకాశ నారాయణగార్ల సంభాషణలు 3½ గంటలు జరిగెను. జయప్రకాశగారు వారంరోజులు అలహాబాదులో నుందురు.

ఆచార్య కృపాలానిగారు కేవు బొంబాయి పోయి 22 తేదీ వర్కింగు కమిటీ సమావేశం వరకు నుందురు. వర్కింగు కమిటీ ఎచట జరుగునో రెండు మూడు రోజులలో ప్రకటింపబడును. (యు. ప్రె)

విడుదల! పండుగనాడు కనుల పండుగ!! విడుదల!!!

శ్రీరామగోపాల పిక్చర్సువారి ఉగాది కానుక!

ఉగాదినాడు ఉత్సాహభరితులుగజేసే ఉజ్వల చరిత్రం.

K. S. Tarapurwala presents

పాతివ్రతమహాత్మ్యము

ఏర్చి కూర్చిన ఉజ్వల తారలు.

నాట్యకళా విశారద శ్రీ నిడుముక్కల
సుబ్బారావు.
పి. సూరిబాబు.
కె. రఘురామయ్య.
పి. చంద్రమౌళీశ్వరా
డి. లక్ష్మయ్య చౌదరి
టి. రామారావు.
జగ్గరాజు వేంకటేశ్వరా
– హాస్య నటశేఖరులు –
కె. పూర్ణచంద్రరావు.
యస్. రాధాకృష్ణ.
సుశావ్య గాయని,
కె. శకుంతలాదేవి.
శ్రీమతి జె. అన్నపూర్ణ.
కె. చిట్టిరాజు.
కె. అలివేణి–మిస్. రం
రాజవదన యం. ఎ.
యమ్. సీతాదేవి.
ఇంకనూ వేలకొలది
తదితర అభినేతలు

For All India distribution Rights & Bookings,
Apply: Distribution Dpt:
SRI RAMA GOPAL PICTURES
Lalitanagar
Waltair, R S

ప్రతిస్త్రీకి కావలసినది!

ఈనాటిస్త్రీ అందమైన గడియారమును కోరుచున్నది. ఆమెకు ఫేవర్‌లూబా గడియారములు వెంటనే నచ్చుచున్నవి. ప్రఖ్యాతిగాంచిన జాన్ బారెల్, లాండోమాడెల్సు నిరాడంబరమైనవి, అందమైనవి. మీస్త్రీల గడియారముల కొరకు తృప్తికరముగ పనిచేయు గడియారములను సస్లయి చేయు ఫేవర్‌లూబావారికి ఆర్డరుయిచ్చి గడియారము నమ్మకముగా పనిచేయు నమ వైర్యమును కలిగియుండుము.



శాండో

340. సైజు ¾" రోల్డుగోల్డు 30 మైక్రోమలు. పూర్తి సైజు ముఖమెంటు. రు. 29.

341. 9 క్యారట్ గట్టి బంగారు కేసు రు. 36.

342. 18 క్యారట్ గట్టి బంగారు కేసు రు. 49.

జాన్ బారెల్.

ఎక్కువకాలము నమ్మకముగా పనిచేయు గడియారము.

633. 15 జాయల్సు. ఫేవర్ 8¾" టాన్నే ఫెస్టూన్ రోల్డుగోల్డు 10 సం॥ వాగ్దానము రు 22.

634. 18 క్యారటు గోల్డు రు 40.

పోస్టుద్వారా ఆర్డర్లు వి. పి. పి. ద్వారా తెప్పించుకొన్నవారికి గడియారములు నచ్చనిచో పోస్టేజి, మణిఆర్డరు కమిషన్ పోను మిగతా సొమ్ము వాపసుచేయబడును.

ఫేవర్ లూబావారి కిచ్చిన గడియారముల మరమ్మతు స్విస్ నిపుణుల పరిశీలన క్రింద జరుగును.

FAVRE - LEUBA AND COMPANY LTD

హారనీమోడ్, బొంబాయి, వార్టన్ బిల్డింగ్సు, డలహౌసీ స్క్వేర్, కలకత్తా, 128, గూలెపగోడా రోడ్, రంగూన్.

Printed & Published by [illegible] at the Andhra Patrika Press, 6, 7 & Thambu Chetty Street, [illegible] Madras. Editor:— S. SAMBHUPRASAD